PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ◆

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 335 | విజయవాడ, గురువారం 6 జులై 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 6 July 2023 | Rs

డిగ్రీ ప్రవేశాల గడువు మరోసారి పొడిగింపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డిగ్రీ ఫీజులను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేయకపోవడంతో ప్రవేశాల గడువును మరోసారి ఉన్నత విద్యామండలి పొడిగించింది. బుధవారంతో ముగిసిన గడువును ఈ నెల 12 వరకు పొడిగిస్తూ ఉన్నత విద్యామండలి కార్యదర్శి వై నజీర్ అహ్మద్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 15 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లు ఉంటాయని పేర్కొన్నారు. జులై 24న సీట్ల కేటాయింపు ఉంటుందని, అదేరోజు నుంచి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

పసుపు రైతుకు ఏదీ 'బీమా' ?

- అందని సాయం
- లబోదిబోమంటున్న రైతులు

లోపలి పేజీలో..

పోలవరం పునరావాస
ప్యాకేజీ ఇవ్వండి

- రాష్ట్రానికి 77 వేల టన్నుల బియ్యం ఇవ్వాలి
- ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి జగన్ వినతి
- కేంద్ర హోం, ఆర్థిక మంత్రులనూ కలిసిన సిఎం

ప్రధానికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న జగన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పోలవరం నిర్వాసితులకు సహాయ పునరావాస ప్యాకేజీ కేంద్రం ఇవ్వాలని, పోలవరం అంచనా వ్యయం రూ. 55,548.87 కోట్లకు ఆమోదం తెలపాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి 'పోలవరం తొలిదశలో భాగంగా మరో 36 గ్రామాల్లోని నిర్వాసితులకు సహాయ, పునరావాస ప్యాకేజీ ఇవ్వాల్సి ఉంది. ఇది ఇస్తేనే తొలిదశ పూర్తి అవుతుంది. కనుక మొత్తం పోలవరం తొలిదశ నిర్మాణానికి రూ.17,144 కోట్లు ఇవ్వాలి' అని ప్రధానిని కోరారు. ప్రధానితో దాదాపు ఒక గంట 20 నిమిషాల పాటు ముఖ్యమంత్రి భేటీ సాగింది. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ప్రధానితో సమావేశానికి ముందు కేంద్రం హోంమంత్రి అమిత్ షాతో దాదాపు 45 నిమిషాలు పాటు వైఎస్ జగన్ భేటీ అయ్యారు. ప్రధానితో సమావేశం తరువాత కేంద్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఆయన కలిశారు. అయితే ఈ భేటీల అనంతరం పాత డిమాండ్లతో కూడిన ప్రకటననే ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసింది.

రూ.55,548.87 కోట్లకు ఆమోదం తెలపాలి

పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.55,548.87 కోట్లకు ఆమోదం తెలపాలని, సుదీర్ఘకాలంగా ఇది పెండింగ్‌లో ఉందని ప్రధానమంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేందుకు తొలిదశ నిర్మాణానికి రూ.17,144 కోట్లు అవసరం అవుతుందని, ఇది కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ పరిశీలనలో ఉందని తెలిపారు. పోలవరం తొలిదశ నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ ఇప్పటికే రూ.12,911.15 కోట్ల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అన్నారు. అయితే తొలిదశలో మరో 36 గ్రామాల్లోని నిర్వాసితులకు సహాయ పునరావాసం ప్యాకేజీ ఇవ్వాల్సి ఉందని, ఇది ఇస్తేనే తొలిదశ పూర్తైనట్టని ప్రధాని మోడీకి జగన్ వివరించారు. ఈమేరకు జలశక్తి శాఖకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అలాగే ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుచేసిన రూ.1,310.15 కోట్లను వెంటనే రీయింబర్స్ చేయాలని కోరారు.

రాష్ట్రానికి బియ్యం ఇవ్వాలి

జాతీయ ఆహార భద్రతా చట్టం అమల్లో హేతుబద్ధత లోపించిన విషయాన్ని మరోసారి ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో 56 లక్షల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం రేషన్ దక్కకుండా పోతోందని, దీనివల్ల రాష్ట్ర ఖజానాపై ఏటా రూ.5,527 కోట్ల భారం పడుతోందని, సత్వరమే జోక్యంచేసుకోవాలని కోరారు. ప్రతినెలా వినియోగించకుండా దాదాపు లక్ష టన్నుల బియ్యం కేంద్రం వద్ద ఉంటోందని, ఇందులో 77 వేల మిగతా 7లో

రిమ్స్‌లో చికిత్స పొందుతున్న కార్మికులు

సీఫుడ్స్ ఫ్యాక్టరీలో అమ్మోనియం లీక్?

- 16 మంది మహిళా కార్మికులకు అస్వస్థత

ప్రజాశక్తి- జరుగుమల్లి (ప్రకాశం జిల్లా)

ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం వావిలేటిపాడులోని మున్నంగి సీఫుడ్స్ ఫ్యాక్టరీలో పని చేస్తుండగా 16 మంది మహిళా కార్మికులు గురువారం వేకువజామున తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరంతా ఇతర రాష్ట్రాలకు చెందిన వారు. వీరిని యాజమాన్యం చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించింది. ఫ్యాక్టరీలో అమ్మోనియం లీక్ అవ్వటం వల్లే కార్మికులు అస్వస్థతకు గురయ్యారని తోటి కార్మికులు అంటున్నారు. ప్రమాదం అనంతరం ఈ ఫ్యాక్టరీని వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు, తహశీల్దార్ ఉషారాణి, శింగరాయకొండ సిఐ రంగనాథ్, జరుగుమల్లి ఎస్ఐ వెంకటేశ్వరరావు, మత్స్య శాఖ జెడి చంద్రశేఖరరెడ్డి, మత్స్యశాఖ ఎడి వర్షిని, కాలుష్య నియంత్రణ మండలి అధికారి రాఘవరెడ్డి సందర్శించారు. కార్మికులు అస్వస్థతకు గురైంది రసాయనాల వల్లగానీ, అమ్మోనియం గ్యాస్ లీక్ వల్లగానీ కాదని అధికారులు చెప్పారు. అస్వస్థతకు గురైన వారిలో ఎవరికీ ప్రాణాపాయం లేదని, వీరందరిలో వైరల్ ఇన్‌ఫెక్షన్ లక్షణాలున్నాయని జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. 15 మందిని త్వరలోనే వైద్యులు డిశ్చార్జి చేస్తారని, మరొకరిని జ్వరం ఎక్కువగా ఉండడంతో అబ్జర్వేషన్‌లో ఉంచారని చెప్పారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని సిఐటియు ప్రకాశం జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మోజెస్ పరిశీలించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అస్వస్థతకు గురి కావడానికి కారణాలు తేల్చాలని అధికారులను డిమాండ్ చేశారు.

నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి
ప్రత్యేక సమావేశం

మంత్రి అంబటి రాంబాబు హామీ

సిపిఎం ప్రతినిధి బృందంతో మంత్రి, అధికారుల చర్చ

పోలవరం వరద ముంపు ప్రాంతాలకు ఆర్అండ్ఆర్ ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోలవరం నిర్వాసితులకు పునరావాసం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీకి సంబంధించిన సమస్యలను ప్రభుత్వం తప్పక పరిష్కరిస్తుందని, వచ్చేవారం రాజమండ్రిలో నిర్వాసితుల సమస్యలను పూర్తిస్థాయిలో చర్చించేందుకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు హామీ ఇచ్చారు. బుధవారం విజయవాడలోని జలవనరులశాఖ మంత్రి క్యాంప్ కార్యాలయంలో పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని నెల్లిపాక నుండి విజయవాడ వరకు 'పోలవరం పోరుకేక' పేరుతో మహా పాదయాత్ర చేపట్టిన సిపిఎం ప్రతినిధి బృందంతో మంత్రి అంబటి రాంబాబు, అధికారులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆర్అండ్ఆర్ కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్, పోలవరం స్పెషల్ కలెక్టర్ సరళా వందనంతో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, వి వెంకటేశ్వర్లు, రంపచోడవరం, ఏలూరు జిల్లాల సిపిఎం నాయకులు బి కిరణ్, ఎ రవి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పాదయాత్రలో గుర్తించిన సమస్యలను మంత్రి అంబటి రాంబాబుకు వి శ్రీనివాసరావు వివరించారు. పోలవరం ప్రాజెక్టు పరిధిలో పునరావాస సమస్యలు 2007 నుండి అలాగే కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న కాంటూరు లెవల్స్ 41.15 మీటర్లు, 45.72 మీటర్లకు మించి 2022 వరదల్లో ముంపునకు గురైందన్నారు. చాలా గ్రామాలతోపాటు నిర్వాసితుల కోసం నిర్మించిన పునరావాస కాలనీలూ ముంపునకు గురయ్యాయంటే అధికారులు చెబుతున్న కాంటూరు లెక్కలపై అనుమానాలు కలుగుతున్నాయని వివరించారు. వరద ముంపు గ్రామాలన్నిటికీ కచ్చితంగా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. లైడార్ సర్వే చేపట్టాక ముంపుపై కచ్చితత్వం రావడం లేదని అధికారులు క్షేత్రస్థాయిలో మరోసారి సమగ్రంగా ముంపుపై సర్వే చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. అసైన్డ్, అటవీ, పోడు భూములకు సంబంధించిన సమస్యలను సానుకూలంగా పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలని శ్రీనివాసరావు కోరారు.

జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ఉన్నతాధికారులతో సమావేశమైన సిపిఎం ప్రతినిధి బృందం వి శ్రీనివాసరావు, కెఎస్ లక్ష్మణరావు, మంతెన సీతారాం, బి కిరణ్, ఎ రవి తదితరులు

ఇందుకు రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్‌మెంట్ (ఆర్అండ్ఆర్) కమిషనర్ చెరుకూరి శ్రీధర్ జోక్యం చేసుకుంటూ వరదలతో మునిగిన ప్రాంతాలన్నిటికీ ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని చట్టంలో లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు అంగీకరించడం లేదన్నారు. దీనిపై వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాకే కొత్తగా ముంపు ఏర్పడినందున ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు. 1986లో వచ్చిన వరదలు 2022 కంటే పెద్ద వరదలు అని, అయినా అప్పుడు ఇంతటి నష్టం వాటిల్లలేదని తెలిపారు. వరద సమస్య, ప్రాజెక్టు ముంపు సమస్య వేర్వేరు కాదని, ఒకటేనని అధికారులకు శ్రీనివాసరావు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న రూ.10 లక్షల నష్టపరిహారాన్ని అతితక్కువ మందికే అమలు చేశారనీ, అందరికీ వర్తింపజేయాలనీ కోరారు. ముంపు ప్రాంతంలో భూములకు వ్యవసాయ ఉత్పత్తి, మైదాన ప్రాంతంలో భూములకు ఇచ్చిన రేటు ఇవ్వాలని మంతెన సీతారాం కోరారు. పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాలు లేవని, తాగునీరు లేదని, శ్మశానాలకు స్థలాలను కేటాయించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రెండు జిల్లాలకు చెందిన నాయకులు తెలిపారు. చట్టం ప్రకారం 18 ఏళ్లు నిండిన వారందరికీ మిగతా 7లో

సర్కారు బడికి విలీనం దెబ్బ

- తగ్గుతున్న అడ్మిషన్లు
- వేధిస్తున్న టీచర్ల కొరత
- ప్రైవేటు బాట పడుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు ద్వారా మౌలిక వసతులను ప్రభుత్వం కల్పిస్తోంది. జగనన్న విద్యాకానుక (జెవికె) ద్వారా బూట్లు, బట్టలు, పుస్తకాలు అందిస్తోంది. స్మార్ట్ టివిలు, ఐఎఫ్‌పి ప్యానెల్స్‌ను అమర్చడంతోపాటు విద్యార్థులకు ట్యాబులు కూడా ప్రభుత్వమే ఇస్తోంది. అయినా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మాత్రం పెరగడం లేదు. ప్రభుత్వ బడి కాదని వేలకు వేలు ఫీజులు కడుతూ పుస్తకాలు కొంటూ పలువురు ప్రైవేటు బడి బాట పడుతున్నారు. సంస్కరణల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విలీన ప్రక్రియ సర్కారు బడికి శాపంగా మారింది. ప్రాథమిక పాఠశాలల్లోని 3, 4, 5 తరగతులను మూడు కిలోమీటర్ల పరిధిలోని ఉన్నత పాఠశాలల్లో కలిపారు. దీంతో విలీన పాఠశాలల్లో 1, 2 తరగతుల విద్యార్థుల సంఖ్య 20లోపే ఉంది. ఇక్కడ విద్యాహక్కు చట్టం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పాఠశాలలకు ఒక్క టీచర్‌నే మిగిల్చింది. సుమారు 14 వేల పాఠశాలలు సింగిల్ టీచర్‌గా మారాయి.

మూడేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య

విద్యాసంవత్సరం	విద్యార్థుల సంఖ్య
2021-22	45,60,041,
2022-23	39,96,064
2023-24 (ఇప్పటికి)	34,55,288

దీంతో టీచర్ ఒక్కరే తల్లిదండ్రులకు కనపడటంతో ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నారు. విలీనం ప్రభావం వల్ల గతేడాదే విద్యార్థుల సంఖ్య భారీగా తగ్గింది. 2021-22 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 45,60,041 మంది చదివారు. ఈ సంఖ్య 2022-23 నాటికి 39,96,064కు పడిపోయింది. ప్రస్తుత విద్యాసంవత్సరం ఈ సంఖ్య 36 లక్షలకు పడిపోయింది. ప్రతి ఏటా సుమారు 4 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి దూరమవుతున్నారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ఆగస్టు 30తో ముగుస్తుంది. విలీనం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరడం లేదని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నాయి. ప్రభుత్వం మాత్రం పిల్లలు పుట్టే శాతం తగ్గుతోందని, అందుకే చేరే వారి శాతం తగ్గుతోందని అంటోంది.

టీచర్ల కొరత, ఉన్నవారిపై భారం

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయల కొరత వేధిస్తోంది. విలీన ప్రక్రియ వల్ల సుమారు 14 వేల పాఠశాలల్లో ఒక్కొక్క టీచరు చొప్పున ఉన్నారు. ఈ ఒక్క టీచరే అన్ని తరగతులకు బోధించడంతోపాటు మధ్యాహ్న భోజనం పథకం నమోదు, జెవికె కిట్ల నమోదు వంటి బోధనేతర పనులను కూడా చూసుకోవాలి. జిఓ 117 వల్ల విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తిని ప్రభుత్వం మార్చింది. 20 మంది ఉంటే ఒక టీచర్, 60 మంది ఉంటే ఇద్దరు టీచర్లను ఇస్తుంది. 1 నుంచి 5 తరగతులకు చెందిన ఐదు సబ్జెక్టులను ఒక్కరు, ఇద్దరు టీచర్లు ఎలా బోధిస్తారనే ఆలోచన ప్రభుత్వం చేయడం లేదు. గతంలో విద్యార్థుల సంఖ్యను బట్టి ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులను కేటాయించిన విద్యాశాఖ ఈ సారి సెక్షన్లు బట్టి కేటాయించింది.

గతంలో 140 మంది విద్యార్థులున్న ఉన్నత పాఠశాలల్లో ఏడుగురు సబ్జెక్టు టీచర్లతో పాటు ఒక ప్రధానోపాధ్యాయ పోస్టుతోపాటు, పిఇటి పోస్టు కలిపి 9 మంది టీచర్లు ఉండేవారు. ఇప్పుడు పిఇటి, హెచ్‌ఎం పోస్టులను ప్రభుత్వం రద్దు చేసింది. విద్యార్థుల సంఖ్య 98లోపు ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలకు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను రద్దు చేసింది. దీంతో ఉన్న టీచర్లపై పనిభారం పెరుగుతోంది.

బ్యాంక్ ఉద్యోగాలకీ సిబిల్ స్కోర్

- కనీసం 650 ఉండాల్సిందే
- విద్యా రుణాలు చెల్లించకపోతే అనర్హులు
- ఐబిపిఎస్ కొత్త నిబంధనలు
- బ్యాంకింగ్ సంఘాల మండిపాటు

లోపలి పేజీలో..

సెప్టెంబర్ 5 లోగా
సమాధానమివ్వండి

అక్రమాస్తుల కేసులో విజయసాయి రెడ్డి, జగతి పబ్లికేషన్స్, భారతి సిమెంట్స్‌కు సుప్రీం నోటీసులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసులో వైసిపి పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయి రెడ్డి, జగతి పబ్లికేషన్స్, భారతి సిమెంట్స్‌కు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో సెప్టెంబర్ 5 లోగా సమాధానం చెప్పాలని ఆదేశించింది. వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసులో సిబిఐ నమోదు చేసిన కేసుల విచారణ ముగిసే వరకు ఇడి కేసుల విచారణ ఆపాలంటూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సుప్రీం కోర్టును ఆశ్రయించింది. బుధవారం ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ సంజయ్ కరోల్‌తో కూడిన ధర్మాసనం సెప్టెంబర్ 5వ తేదీలోపు సమాధానం చెప్పాలని ప్రతివాదులుగా ఉన్న విజయసాయిరెడ్డి, భారతి సిమెంట్స్, జగతి పబ్లికేషన్స్‌లకు నోటీసులు జారీ చేసింది. అలాగే ఈ కేసు పూర్తి స్థాయి విచారణను ద్విసభ్య ధర్మాసనం చేపట్టాలా.. లేక త్రిసభ్య ధర్మాసనం చేపట్టాలా అన్నది ఆరోజు నిర్ణయిస్తామని ధర్మాసనం పేర్కొంది. సెప్టెంబర్ 5కి తదుపరి విచారణ వాయిదా వేసింది.

అలాగే జగన్ అక్రమాస్తుల కేసులో భాగంగా జప్తు చేసిన భారతి ఆస్తుల విడుదలకు తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడా ఇడి సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌ను విడిగా ఈనెల 14న జరుపుతామని సుప్రీం కోర్టు తెలిపింది. సిబిఐ నమోదు చేసిన కేసులు, ఈడి నమోదు చేసిన కేసులు సమాంతరంగా విచారణ కొనసాగించవచ్చునని సిబిఐ ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు కొట్టివేసింది. ఈ మేరకు 2021లో తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ముందుగా సిబిఐ కేసులు విచారించాలని, అప్పటి వరకు ఇడి నమోదు చేసిన కేసుల విచారణ ఆపాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. ఒకవేళ సిబిఐ, ఈడి నమోదు చేసిన కేసుల విచారణ సమాంతరంగా జరిపితే, ముందుగా సిబిఐ కేసులపై తీర్పు ఇచ్చిన తర్వాతే, ఇడి కేసులపై తీర్పు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. ఈ తీర్పును సుప్రీంకోర్టులో ఇడి సవాల్ చేసింది.

డేటా రక్షణ బిల్లుకు ఓకే

కేంద్ర క్యాబినెట్ నిర్ణయం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డిపిడిపి) బిల్లు 2023 ముసాయిదాకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం నాడిక్కడ జరిగిన కేంద్ర మంత్రి వర్గ సమావేశం ఆమోదం తెలిపింది. ఈ బిల్లును ఈ నెల 20 నుండి జరిగే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశముంది. చట్ట నిబంధనలను ఉల్లంఘించిన సంస్థలపై రూ. 250 కోట్ల వరకు జరిమానా విధించడం వంటి ప్రతిపాదనలు ఈ బిల్లులో ఉన్నాయి. సంప్రదింపుల కోసం ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ జారీ చేసిన చివరి ముసాయిదాలోని దాదాపు అన్ని నిబంధనలను ఈ బిల్లులో పొందుపరిచారు.

'వివాదాలను పరిష్కరించే అధికారం డేటా ప్రొటెక్షన్ బోర్డుకు అప్పగించారు. పౌరులు సివిల్ కోర్టును ఆశ్రయించడంతో నష్ట పరిహారాన్ని క్లెయిమ్ చేసే హక్కును కలిగి ఉంటారు' అని చెప్పారు. చట్టం అమలు చేయబడిన తరువాత వ్యక్తులు వారి డేటా సేకరణ, నిల్వ, ప్రాసెసింగ్ గురించి వివరాలను కోరుకునే హక్కును కలిగి ఉంటారు.

కేంద్ర మంత్రి వర్గ విస్తరణ జరగనున్నట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో బుధవారం కేంద్రమంత్రి వర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రివర్గ విస్తరణపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సమావేశానికి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగా నియమితులైన జి. కిషన్ రెడ్డి హాజరు కాలేదు. దీంతో మంత్రివర్గ విస్తరణ చర్చలు మరింత ఊపందుకున్నాయి. నిర్మలా సీతారామన్, అర్జున్ రామ్ మేఘ్వాల్, భూపేందర్ యాదవ్, కిరెన్ రిజిజుతో సహా పలువురు కేంద్ర మంత్రులు మంగళవారం రాత్రి బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాతో సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పార్టీ ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌ను, మరో మంత్రి ఎస్‌పిఎస్ బాఘెల్ నడ్డాను కలిశారు. అయితే సమావేశాలలో ఏమి జరిగిందనే దానిపై అధికారిక సమాచారం లేదు. గత రెండు రోజులుగా అనేక మంది బిజెపి నాయకులు కేంద్ర నాయకులతో సమావేశమవుతున్నారు.

అదనపు బస్సులు వేయాలి

- ఎమ్మెల్యే ఇల్లు ముట్టడించిన కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్ (ప్రకాశం జిల్లా)

కేంద్రీయ విద్యాలయానికి వెళ్లేందుకు అదనపు బస్సులు నడపాలని, ఉచిత బస్ పాసులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రకాశం జిల్లా మార్కాపురం ఎమ్మెల్యే కెపి.నాగార్జునరెడ్డి ఇంటిని విద్యార్థులు బుధవారం ముట్టడించారు. రోడ్డుపై బైఠాయించి పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. విద్యార్థుల ఆందోళనకు డివైఎఫ్ఐ నాయకులు ఏనుగుల సురేష్‌కుమార్, ఎపి రైతు సంఘం పశ్చిమ ప్రకాశం జిల్లా కార్యదర్శి గాలి వెంకటరామిరెడ్డి పాల్గొని మద్దతు తెలిపారు. నిరసన తెలుపుతున్న వారిపై ఎస్ఐ ఎ.శశికుమార్ దురుసుగా ప్రవర్తించారు. డివైఎఫ్ఐ నాయకులు సురేష్ కుమార్‌ను అరెస్టు చేసి బలవంతంగా పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. అరెస్టయిన వారిని సొంతపూచీకత్తుపై సాయంత్రం విడుదల చేశారు. అంతకు ముందు డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం వద్ద విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. పాఠశాలకు వెళ్లేందుకు సరిపడా ఆర్‌టిసి బస్సులు లేక, పాఠశాలకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. తమ సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు మార్కాపురం ఆర్‌టిసి బస్టాండ్, డిపో, మార్కాపురం ఉప కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాలు, నిరసన ప్రదర్శనలు చేసి, అధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేకపోయిందన్నారు. దీంతో, తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనకు దిగాల్సి వచ్చిందని తెలిపారు. వెంటనే బస్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సబ్ కలెక్టరేట్ వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతూన్న విద్యార్థులు

విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఒక్క మిట్టమీదపల్లె మోడల్ స్కూల్‌కు మార్కాపురం పట్టణ, పరిసర ప్రాంతాల నుండి 420 మంది విద్యార్థులు పాఠశాలకు వెళుతున్నారని తెలిపారు. వారి కోసం ఆర్‌టిసి కేవలం రెండు బస్సులే నడుపుతోందన్నారు. ఒక్కో బస్సులో 200 మందికిపైగా విద్యార్థులు పాఠశాలకు వెళ్లాల్సి వస్తోందని వాపోయారు. కేవలం 48 మంది మాత్రమే బస్సులో ప్రయాణించాల్సి ఉండగా 200 మంది విద్యార్థులను ఎక్కించి వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు, పాలకులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

లాలాజలంతోనే జన్యుపర వ్యాధుల గుర్తింపు

- భారత్‌లో లార్స్ మార్క్ జీనోమ్ టెస్టింగ్

లోపలి పేజీలో..

అడుగంటిన జలాశయాలు

- శ్రీశైలం, తుంగభద్రలో డెడ్ స్టోరేజీ
- వరద నీటి పైనే ఆశలు

లోపలి పేజీలో..

కొల్లేరు నోటిఫైడ్ ప్రాంతంలో ఆక్రమణలు

- చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఇఎఎస్ శర్మ డిమాండ్
- పర్యావరణ మంత్రిత్వ శాఖ కార్యదర్శికి లేఖ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందిన, ప్రత్యేకమైన చిత్తడి నేల వ్యవస్థను కలిగి ఉన్న కొల్లేరు ప్రాంతంలోని నోటిఫైడ్ ప్రాంతంలో అనేక చోట్ల ఆక్రమణలు జరిగాయని, వీటిపై చర్యలు చేపట్టాలని భారత ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఇఎఎస్ శర్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ కార్యదర్శి లీనా నందన్‌కు లేఖ రాశారు. ఆ వివరాలను మీడియాకు బుధవారం వెల్లడించారు. సరస్సు ప్రాంతంలో విశాలమైన, శాశ్వత వంతెనకు స్థలం ఇవ్వడం చట్టవిరుద్ధమని తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ నిపుణుల నుంచి శాస్త్రీయమైన సూచనలు తీసుకోకుండానే ఉప నదుల మీదుగా నాలుగు భారీ బ్యారేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం తగదన్నారు. ఈ నిర్మాణాల వల్ల వలస పక్షి జాతులపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. చిత్తడి నేల దెబ్బతింటుందని అన్నారు. కొల్లేరులో ఆక్రమణలు, నిర్మాణాలు పెరిగితే సరస్సు ప్రజల జ్ఞాపకంగానే మిగులుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ బృందం కొల్లేరు ప్రాంతాన్ని సందర్శించి, ఇప్పటి వరకూ జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి సలీం అలీ సెంటర్ ఫర్ ఆర్నిథాలజీ అండ్ నేచురల్ హిస్టరీ (ఎస్ఎసిఒఎన్) వంటి ప్రఖ్యాత సంస్థల నిపుణులతో కూడిన బృందాన్ని నియమించాలని కోరారు.

గృహ నిర్మాణాల్లో రాష్ట్రం అగ్రస్థానం

- మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గృహ నిర్మాణాల్లో మన రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందని గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ తెలిపారు. విజయవాడలోని ఎ-1 కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ 45వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 28.30 లక్షల మంది పేదలకు సొంతింటి కలను నెరవేరుస్తున్నామన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. గత ఆరు నెలల వ్యవధిలో సంస్థలో పనిచేస్తున్న 27 మంది అసిస్టెంట్ ఇంజినీర్లను డిఇలుగా, 19 మంది డిఇలను ఇఇలుగా, 17 మంది వర్క్ ఇన్‌స్పెక్టర్లను అసిస్టెంట్ ఇంజినీర్లుగా, నలుగురు అటెండర్లను రికార్డు అసిస్టెంట్లుగా ప్రమోషన్లు కల్పించామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్ డి దొరబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, సంస్థ ఎమ్‌డి లక్ష్మీశా, టిడ్కో రాష్ట్ర ఛైర్మన్ జె ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

అల్లూరు ప్రజాశక్తి విలేకరి రాజశేఖర్ మృతి

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు జిల్లా అల్లూరు మండల ప్రజాశక్తి విలేకరి రాజశేఖర్ (42) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు.. గుండెలో మంటగా ఉందని కుటుంబసభ్యులకు రాజశేఖర్ తెలపడంతో వారు ఆయనను ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స ప్రారంభించిన కొద్దిసేపటికే గుండెపోటుతో మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గురువారం మధ్యాహ్నం ఆయన స్వగ్రామం అల్లూరు నుంచి అంతిమయాత్ర కొనసాగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రజాశక్తిలో రెండున్నరేళ్ల నుంచి రాజశేఖర్ రిపోర్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన మృతి ప్రజాశక్తికి తీరనిలోటని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, ప్రజాశక్తి బాధ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిబ్బంది అన్నారు. కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రజాశక్తి సిజిఎం అచ్యుతరావు, ఎడిటర్ తులసీదాస్ సంతాపం తెలిపారు.

శుక్రవారం 'మహిళా ఆత్మగౌరవ దినం'

- అసభ్యకర పోస్టులపై కఠిన చర్యలు
- సోషల్ మీడియా-మహిళా వేధింపులు అంశంపై సెమినార్‌లో వాసిరెడ్డి పద్మ

సెమినార్‌లో మాట్లాడుతున్న వాసిరెడ్డి పద్మ, మేయర్ , వేదికపై రాయన భాగ్యలక్ష్మి, కీర్తి, రమాదేవి తదితరులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రతి శుక్రవారమూ మహిళా ఆత్మగౌరవ దినంగా పాటిస్తూ అవగాహన సదస్సులు నిర్వహించనున్నామని ఎపి మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ పేర్కొన్నారు. సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు. విజయవాడలోని ఐలాపురం హోటల్‌లో 'సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు' అనే అంశంపై మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అధ్యక్షతన బుధవారం సెమినార్ నిర్వహించారు. కొందరు మహిళలే మహిళలపై అసభ్యకర పోస్టులు పెడుతున్నారని, రాజకీయ కారణాలతో వారిని మరికొందరు ప్రోత్సహించడం దారుణమన్నారు. మార్ఫింగ్ ఫొటోలు పెట్టి మహిళలను కించపరుస్తున్న వారి భరతం పట్టాలని, ఇలాంటి చర్యలను ప్రతిఒక్కరూ ఖండించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మహిళలపై అసభ్యకరంగా పోస్టులు పెడితే చర్యలు తప్పవన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా, అసభ్యకరంగా ప్రవర్తించినా దిశ, సైబర్ మిత్ర యాప్‌ల ద్వారా పోలీస్ సహాయం పొందాలని ఆమె సూచించారు.

డేటా బ్యాంకును నిర్వహించాలి : డి రమాదేవి

సోషల్ మీడియాలో వస్తున్న అసభ్యకర సంభాషణలు, లైంగిక వేధింపుల మీద ఒక డేటా బ్యాంకును నిర్వహించాలని, రీసెర్చ్‌తోపాటు అధ్యయన టీమ్‌ను వేసి ప్రభుత్వానికి నిర్దిష్ట చర్యలు కోరుతూ నివేదికలు ఇవ్వాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి కోరారు. ఫిర్యాదులకు సంబంధించి మూడు నెలలకోసారి పోలీసులు శ్వేతపత్రం ప్రకటించాలన్నారు. విశాఖ జ్ఞానానంద ఆశ్రమంలో పిల్లలు ఏమయ్యారో తెలపాలన్నారు. కమిషన్ సూచన ప్రకారం ఆత్మగౌరవ ప్రచారం అవసరమైతే మన లక్ష్యాలను సాధించడమే ఆత్మగౌరవమని, జిఎస్‌టి కాన్సెప్ట్‌ను తిరస్కరించాలని ఐద్వా ఒక క్యాంపెయిన్ ప్రారంభించినట్లు చెప్పారు. పాస్టర్ పరంజ్యోతి రాజా ఫేస్‌బుక్ అకౌంటుపై ఫిర్యాదు చేశామని, అది ఏమైందని ప్రశ్నించారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్‌పై ట్రోల్ చేసినప్పుడు కూడా ఫిర్యాదు చేశామని, ఇంతవరకు సమాధానం లేదని, సినీ దర్శకుడు వర్మపై ఫిర్యాదు ఇచ్చామని, ఇంప్లిమెంట్ ఏజెన్సీస్ చట్టం ప్రకారం వ్యవహరించాలని రమాదేవి సూచించారు. అన్నిచోట్లా అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఉండేటట్లు చూడాలన్నారు.

ఎపి ఎన్‌జిఒ సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సమాజంలో చాలా సమస్యలుండగా, సోషల్ మీడియాలో అనేక పిచ్చిపిచ్చి పోస్టింగులు పెట్టడాన్ని ప్రతిఒక్కరూ ఖండించాలన్నారు. ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మహిళా ఉద్యోగులకు సంబంధించిన అంశాల పట్ల అంతర్గత కమిటీలు ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు శైలజారెడ్డి, బెల్లం దుర్గ, చైల్డ్ రైట్స్ ఛైర్మన్ అప్పారావు, రేషిమున్నీషా భేగం, విజయవాడ డిసిపి అజిత, రిటైర్డు ఐఎఎస్ ఉషాకుమారి, నాగార్జున యూనివర్సిటీ రిజిస్ట్రార్ కరుణ, కీర్తి రాజ్యలక్ష్మి, డాక్టర్ శారద, కార్పొరేటర్ పుణ్యశీల తదితరులు పాల్గొన్నారు.

టిడిపి, జనసేన మహిళలను అడ్డుకున్న పోలీసులు
వాగ్వాదం, ఉద్రిక్తత

సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు అనే అంశంపై ఐలాపురంలో మహిళా కమిషన్ ఏర్పాటుచేసిన సెమినార్‌లో వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చిన టిడిపి తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షులు వంగలపూడి అనిత, జనసేన వీర మహిళా నాయకులు సౌజన్యను పోలీసులు హోటల్ బయట అడ్డుకున్నారు. సమావేశం హాలు నిండిపోయిందని చెప్పడమేంటని వారు పోలీసులతో వాదనకు దిగారు. దీంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మహిళా నేతలు ఆందోళనకు దిగడంతో ఏడుగురు సభ్యులను మాత్రమే లోపలికి అనుమతిస్తామని పోలీసులు చెప్పారు. హోటల్‌లోకి వెళ్లిన నేతలను సమావేశం హాలులోకి వెళ్లకుండా పోలీసులు నివారించారు. దీంతో తమను లోపలికైనా పంపండి లేదా మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌ను కిందకైనా వచ్చి వినతిపత్రాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులకు, మహిళా నేతలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కొంతసేపటికి వినతిపత్రం ఇచ్చేందుకు పోలీసులు అనుమతివ్వడంతో మహిళా కమిషన్‌కు వినతిపత్రాలు సమర్పించి అక్కడ నుంచి వెళ్లిపోయారు. అనంతరం హోటల్ బయట మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎస్‌బి కానిస్టేబుల్‌ను మహిళలు చెప్పులు చూపిస్తూ వెంటపడటంతో పోలీసులు ఆయన్ను అక్కడ నుంచి పంపేశారు. సమావేశం సందర్భంగా హోటల్ ప్రాంగణమంతా పోలీసు వలయంగా మార్చారు.

అన్నదాతలపై కేసులు సిగ్గుచేటు

- టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నష్టపోయిన పంటకు పరిహారం అడిగిన అన్నదాతలపై అనంతపురం జిల్లాలో కేసులు పెట్టడం జగన్ ప్రభుత్వ అహంకారానికి, రైతు వ్యతిరేక పోకడలకు నిదర్శనమని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. బీమా కోసం రోడ్డెక్కారని ఉరవకొండలో రైతులపై కేసులు పెట్టడం సిగ్గుచేటని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగన్ పాలనలో నాలుగేళ్లుగా సాగు సబ్సిడీలు, గిట్టుబాటు ధరలు లేవని, ఇక ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు గురించి వేరే చెప్పనక్కర్లేదని పేర్కొన్నారు. రైతుకు కష్టం వచ్చిన ప్రతిసారీ టిడిపి ప్రభుత్వం బాసటగా నిలిచిందని అన్నారు. విపత్తులు, కరువు సమయాల్లో రైతును ఆదుకునేందుకు ఇన్సూరెన్సు, ఇన్‌పుట్ సబ్సిడీ వంటి పాలసీలు తెచ్చి అండగా నిలబడ్డామని తెలిపారు. ముగిసిన వ్యవసాయ సంవత్సరంలో పంటలకు ఎంత బీమా కట్టారో, ఎంత నష్టం జరిగిందో, ఎంత మంది రైతులకు ఎంత పరిహారం చెల్లించారో, వివరాలు చెప్పగలరా అని ప్రశ్నించారు. పంటలకు ఇన్సూరెన్స్‌పై సాక్షాత్తూ అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు చెప్పారని విమర్శించారు. రైతులను వంచించి దొరికిపోయి నేడు రైతులపై కేసులు పెట్టి అరాచకానికి అడ్రస్‌గా మారారని పేర్కొన్నారు. కేసులు పెట్టినందుకు అన్నదాతలకు క్షమాపణ చెప్పి బీమా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

సిఎం జగన్ ఎంత సున్నితంగా మాట్లాడడానికి ప్రయత్నించినా, కరుణామయుడిలా నటించినా తన లోపల ఉన్న క్రూరమైన వ్యక్తిత్వం బయటపడుతూనే ఉంటుందని మరో ప్రకటనలో విమర్శించారు. ఆ వ్యక్తిత్వమే జగన్ అనుచరులకు మార్గదర్శకత్వం అవుతుందని, అదే రాష్ట్రాన్ని రావణ కాష్టంలా మారుస్తుందని అన్నారు. మంగళగిరికి చెందిన ఉమామహేశ్వర యాదవ్, పల్నాడులో చంద్రయ్య, జల్లయ్య, ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్య, కర్నూలులో మంజుల సుబ్బారావు హత్యలను నాలుగేళ్ల నరకం పేరుతో ట్విట్టర్‌లో పొందుపరిచారు.

జ్యుడీషియల్ ప్రివ్యూకు 'విండోస్ టెండర్లు'

- ఎపిఇడబ్ల్యుఐడిసి ఎమ్‌డి దీవన్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మనబడి నాడు-నేడు ఫేజ్-2లో ప్రభుత్వ పాఠశాలల్లో వినియోగించే 'పౌడర్ కోటెడ్ గాల్వనైజ్డ్ స్టీల్ డోర్స్', 'డబల్ స్కిన్ పౌడర్ కోటెడ్ జిఐ ఓపెనబుల్/ కేసెమెంట్ సింగిల్ రిబేట్ విండోస్‌లకు జాతీయ ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్లను పిలవనున్నామని ఎపి ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ (ఎపిఇడబ్ల్యుఐడిసి) మేనేజింగ్ డైరెక్టరు సియెన్ దీవన్ రెడ్డి తెలిపారు. ఈ టెండర్ల డాక్యుమెంట్లను న్యాయ పరిశీలన కోసం జ్యుడీషియల్ ప్రివ్యూకు సమర్పించామని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పారదర్శకత కోసం సామాన్య ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించేందుకు టెండర్ డాక్యుమెంట్లను న్యాయ సమీక్ష అధికారిక వెబ్‌సైట్ www.judicial.preview.ap.gov.inలో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. అభ్యంతరాలు, సూచనలు, సలహాలు ఇవ్వాలనుకునేవారు (05-07-2023 నుంచి 13-07-2023 వరకు) ఏడు పని దినాల్లోపు వెబ్‌సైట్‌లో పొందుపరచాలని కోరారు.

ఆ నివేదికలు ఏమయ్యాయి?

- హెటిరో, లారస్, సీడ్స్ ప్రమాదాల్లో బహిర్గతం కాని వైనం
- భద్రతపై కార్మికుల్లో సన్నగిల్లుతున్న విశ్వాసం
- సీడ్స్ నుంచి పరిహారం ఇప్పించలేకపోయిన మంత్రి అమర్‌నాథ్

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి

అనకాపల్లి జిల్లాలో ఫార్మా, ఇతర పరిశ్రమల్లో జరిగిన ప్రమాదాలపై విచారణ చేయడం తప్ప, నివేదికలను ప్రభుత్వం బహిర్గతం చేయడం లేదు. ప్రమాదాల్లో మృతి చెందిన కార్మిక కుటుంబాలకు ఎంతోకొంత పరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం తప్ప, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం లేదు. విచారణలు యాజమాన్యాలను రక్షించడానికి ఉపయోగపడుతున్నట్లు ఉన్నాయి తప్ప, కార్మికుల ప్రాణాలను కాపాడడానికి దోహదపడేలా లేవు. దాదాపు ఏడాది కాలంలో జరిగిన ప్రమాదాలపై వేసిన కమిటీలు, వాటి నివేదికలను బహిర్గతం చేయని వైనం చూస్తుంటే... నలుగురి బలిగొన్న సాహితీ ఫార్మా ప్రమాదానికి కారణమైన యాజమాన్యంపై చర్య తీసుకునేలా కనబడడం లేదు.

చర్యలేవీ?

ప్రతి ప్రమాదంలోనూ యాజమాన్య తప్పిదాలు,

అనకాపల్లిలోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న మహిళలు (ఫైల్ ఫొటో)

వైఫల్యాలు, నిర్లక్ష్యం వెలుగులోకి వస్తున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలను ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై ప్రభుత్వం కనీస చర్య తీసుకోవడం లేదు. నివేదికలను బహిరంగ పర్చి, పొరపాట్లను సరిదిద్ది కార్మికుల్లో విశ్వాసం పెంచే పని చేయడం లేదు. పరిశ్రమల్లో జరిగిన ప్రమాదాలు, విచారణలు, ఆ తరువాత పాటించిన రహస్యాన్ని చూస్తుంటే, కార్మికుల ప్రాణాల కంటే యాజమాన్యాలను వెనుకేసుకురావడమే ప్రభుత్వ పారిశ్రామిక విధానంగా కనబడుతోంది. 2022 జూన్ 3, ఆగస్టు 2న రెండు నెలల వ్యవధిలో విష వాయువుల లీక్‌తో బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీలోని సీడ్స్ వస్త్ర పరిశ్రమలో 539 మంది మహిళా కార్మికులు అస్వస్థతకు గురై ఆస్పత్రులపాలయ్యారు. ఒక్కొక్కరికీ లక్ష రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలని, పర్యావరణ పరిరక్షణ నిమిత్తం రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఖాతాలో రూ.10 కోట్లు జమ చేయాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) ఇచ్చిన తీర్పును యాజమాన్యం ఇప్పటికీ అమలు చేయలేదు. అయినా, ప్రభుత్వం సదరు కంపెనీపై ఏ చర్యా తీసుకోలేదు. జూన్ 3న విషవాయువుల లీకేజీపై అప్పటి జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసిటి) నేతృత్వంలో జరిగిన విచారణ, తదనంతర నివేదిక బయటకు రాలేదు. రెండోసారి జరిగిన ప్రమాదంపై నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) బృందం, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) నివేదికదీ ఇదే పరిస్థితి. గతేడాది డిసెంబర్ 26న ఐదుగురి కార్మికుల ప్రాణాలు బలిగొన్న పరవాడ ఫార్మాలోని లారస్ ల్యాబ్‌లో జరిగిన ప్రమాదంపై కర్మాగారాల తనిఖీ అధికారులు నిర్వహించిన విచారణ నివేదికను నేటికీ బయటపెట్టలేదు. 2022 ఫిబ్రవరి 23న హెటిరోలో జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడు మృతి చెందాడు. ఈ ప్రమాదంపై నిర్వహించిన విచారణ నివేదిక అతీగతి తెలియరాలేదు. కంపెనీల్లో జరిగిన ప్రమాదాలపై చేపట్టిన విచారణ ఓ తంతులా మారుతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో కార్మికులకు ఇంత అన్యాయం జరుగుతున్నా సదరు మంత్రివర్యులు నోరుమెదపడం లేదు. సీడ్స్‌లో విషవాయువుల లీకేజీ విషయంలో ఎన్‌జిటి తీర్పును అమలు చేయించలేని బలహీనతలో ప్రభుత్వం ఉందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

30న సదస్సును జయప్రదం చేయాలి

- రైతు సంఘాల సమన్వయ సమితి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైతులకు ఇచ్చిన హామీలు అమలు పర్చకుండా మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ఈ నెల 30న రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించనున్నామని రైతు సంఘాల సమన్వయ సమితి తెలిపింది. దీనికి పెద్దఎత్తున రైతులు హాజరై జయప్రదం చేయాలని నాయకులు కోరారు. బుధవారం ఉదయం విజయవాడలో రైతు సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమితి కన్వీనరు వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. రైతు ఉద్యమం సందర్భంగా కేంద్రం ఇచ్చిన లిఖితపూర్వక హామీలు అమలు జరగడం లేదని అన్నారు. సి2ప్లస్ 50 కలిపి మద్దతు ధరలు ప్రకటించి చట్టబద్ధత కల్పించాలని కోరారు. కేరళ తరహాలో రుణ ఉపశమన చట్టం తెచ్చి రైతులను ఆదుకోవాలని, ఆత్మహత్యలను నివారించాలని కోరారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే విధానానికి స్వస్తి పలకాలని కోరారు. ఉద్యమం సందర్భంగా రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. కేంద్రం అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాల వల్ల రైతులకు రక్షణ లేకుండా పోయిందని, వ్యవసాయం నిలవాలంటే రైతులను కాపాడాలని డిమాండ్ చేశారు. విజయవాడలో జరిగే కిసాన్‌సభ జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్‌కుమార్ అంజన్, ఎఐకెఎస్ జాతీయ నాయకులు హన్నన్‌మొల్లా, నాయకులు రాజారామ్‌సింగ్, రమీందర్‌సింగ్ పాట్యాలా, మేధాపాట్కర్, రాయల భాస్కరరావు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘాల నాయకులు వై కేశవరావు, ప్రభాకరరెడ్డి, నరేంద్ర, హరినాథ్, వెంకటరెడ్డి, జె గురునాథరావు, జి ప్రసాదు, రాజు, వి నరసింహారావు, గౌస్, హరీష్, హరిబాబు, జె శివశంకర్, కె అజయ్‌కుమార్, రమేష్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఆ 23 గ్రామాలు షెడ్యూల్ ప్రాంతాలే

- తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణలోని ములుగు జిల్లా మండపేట మండలంలోని 23 గ్రామాలు షెడ్యూల్ ప్రాంతాలేనని, అవి రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ కిందకు వస్తాయని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ వ్యాజ్యానికి సంబంధించి గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ సిజె జస్టిస్ ఉజ్జల్ భూయాన్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం తీర్పునిచ్చింది. ఆ 23 గ్రామాలు షెడ్యూల్ ప్రాంతాల పరిధిలోకి రావన్న ఆదివాసీయేతరుల అప్పీల్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. ఈ కేసులో ఆదివాసీలు సుదీర్ఘ న్యాయపోరాటం చేశారని, ఇప్పటికి స్పష్టమైన తీర్పు వచ్చిందని వారి తరుపున వాదనలు వినిపించిన న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ తెలిపారు.

పాఠశాల బస్సు బోల్తా

- 15 మంది విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పాఠశాల బస్సు బోల్తాపడి 15 మంది విద్యార్థులు గాయపడ్డారు. ఈ ఘటన పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం పమిడిమర్రులో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు..నరసరావుపేటలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలకు చెందిన బస్సు... మండలంలోని కోటప్పకొండ, కొండకావూరు, పమిడిపర్రుకు చెందిన 55 మంది విద్యార్థులను ఎక్కించుకుని గురవయాపాళెంలోని ఐదుగురి విద్యార్థులకు కోసం వెళ్తుండగా పమిడిమర్రు సమీపంలో అదుపుతప్పి పంట కాలువలో బోల్తా పడింది. గమనించిన సమీప రైతులు ఘటనాస్థలికి చేరుకుని బస్సులో నుంచి విద్యార్థులను బయటకు తీశారు. 15 మందికి గాయలవ్వగా నరసరావుపేటలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల బస్సు ప్రమాదానికి గురైందని విద్యార్థులు చెబుతున్నారు. రోడ్డుపై బైక్

పంట కాలువలో బోల్తా పడిన బస్సు

ఉండడంతో రోడ్డు చివరికి వెళ్లడంతో బస్సు అదుపు తప్పిందని డ్రైవర్ అంటున్నారు. పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ ఆస్పత్రికి చేరుకుని విద్యార్థులను పరామర్శించారు. నిబంధనల ప్రకారం బస్సులో 40-45 మందికి మించి ఉండకూడదని, దీనిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. వర్షాల కారణంగా రోడ్డు మార్జిన్ కుంగిపోవడంతో ప్రమాదం జరిగినట్లు తమ విచారణలో తేలిందని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకుంటామని పాఠశాల డైరెక్టర్ రాజారెడ్డి తెలిపారు.

రాజకీయ పార్టీల విరాళాల నివేదికల దాఖలుకు
ఆన్‌లైన్ వెబ్ పోర్టల్

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజకీయ పార్టీల విరాళాల నివేదిక, ఆడిట్ చేసిన వార్షిక నివేదిక, ఎన్నికల వ్యయపట్టికలు ఆన్‌లైన్‌లో దాఖలు చేయడం సులభతరం చేసేందుకు కొత్తగా http//iems.eci.gov.in అనే వెబ్‌పోర్టల్‌ను ప్రారంభించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్‌మీనా తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వెబ్‌పోర్టల్ ద్వారా రాజకీయ పార్టీలు తమ ఆర్థిక ఖాతాలను ఎన్నికల సంఘానికి ప్రస్తుతం ఆన్‌లైన్‌లో దాఖలు చేయొచ్చని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల నివేదికలను భౌతికంగా దాఖలు చేయడంలో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని డేటా ఆన్‌లైన్‌లో దాఖలు చేసే అవకాశాన్ని భారత ఎన్నికల సంఘం కల్పించిందని అన్నారు. ఆర్థిక నివేదికలను ఆన్‌లైన్ విధానంలో దాఖలు చేయకూడదని భావించిన రాజకీయ పార్టీలు అందుకు కారణాలను రాతపూర్వకంగా తెలిపాలని, నిర్ణీత ఫార్మాట్లలో సిడి, పెన్‌డ్రైవ్‌లతో పాటు హార్డ్ కాపీల్లో వాటి నివేదికలు దాఖలు చేయొచ్చన్నారు.

ప్రసాదరావు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న వి.శ్రీనివాసరావు, మాల్యాద్రి తదితరులు

ప్రముఖ వ్యాపారవేత్త పిఎల్ఆర్ ప్రసాద్ ఇకలేరు

ప్రజాశక్తి- ఒంగోలు

పిఎల్ఆర్ బ్రదర్స్ వ్యాపార సంస్థల అధినేత పంగులూరి ప్రసాదరావు (63) అనారోగ్యంతో ఒంగోలులోని తన స్వగృహంలో బుధవారం తదిశ్వాస విడిచారు. ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ప్రసాదరావు భార్య సునీత రెండేళ్ల క్రితం మృతి చెందారు. చీమకుర్తి మండలం కెవి పాలేనికి ప్రసాదరావు గ్రానైట్, కంకర, క్వారీయింగు వ్యాపారాల్లో గత మూడు దశాబ్దాలుగా మంచి పేరున్న వ్యాపారవేత్తగా ఎదిగారు. పిఎల్ఆర్ ప్రసాద్‌గా అందరికీ సుపరిచితులు. ప్రసాదరావు భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, మాజీ ఎంపి పి.మధు సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. సిపిఎం సీనియర్ నాయకులు వై.సిద్దయ్య, జాలా అంజయ్య, జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, ఎస్‌కెమాబు, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, సిపిఎం నాయకులు జయరాం, పమిడి వెంకట్రావు, నగర కార్యదర్శి జి.రమేష్, పలువురు గ్రానైట్ రంగ ప్రముఖులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ప్రసాదరావు సోదరుడు పి.ప్రభాకర్, కుమారుడు అన్వేష్, పి.శ్రీకాంత్‌లను నేతలు పరామర్శించారు. ప్రసాదరావు సోదరుడు పి.ప్రభాకర్ గతంలో ప్రజాశక్తి సిజిఎంగా పనిచేశారు. ప్రస్తుతం నవతెలంగాణ పత్రిక సిజిఎంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం తొమ్మిది గంటలకు ఒంగోలులో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

ప్రజా ఉద్యమంగా 'ఉక్కు' పోరాటం

- 7న సిపిఎం ఉత్తరాంధ్ర జిల్లాల కార్యదర్శుల దీక్ష

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చే క్రమంలో భాగంగా ఈ నెల 7న విశాఖలో సిపిఎం ఉత్తరాంధ్ర జిల్లాల కార్యదర్శులు 24 గంటల నిరాహార దీక్ష చేపడుతున్నట్లు ఆ పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు తెలిపారు. ఈ మేరకు బుధవారం పిఠాపురం కాలనీలోని పార్టీ కార్యాలయంలో ఒక రోజు దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణతోపాటు సొంత గనులు, వర్కింగ్ క్యాపిటల్, ముడి సరుకు, రైల్వే రేక్స్ సాధన కోసం జరిగే ఈ దీక్షలో సిపిఎం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల కార్యదర్శులు పాల్గొంటారని తెలిపారు. దీక్షను పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రారంభిస్తారని చెప్పారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఈ నెల 7న ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ దీక్ష 8న ఉదయం 10 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. రాహుల్ గాంధీ స్టీల్‌ప్లాంట్ పర్యటనకు వస్తారన్న వార్తలు వినిపిస్తున్నాయని, ఇక్కడకు వచ్చి ఉక్కు కార్మికులకు మద్దతుగా నిలిస్తే తాము స్వాగతిస్తున్నామని జగ్గునాయుడు తెలిపారు.

కోవూరు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం : నారా లోకేష్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి కోవూరు ప్రజల సాగు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర కొవూరు నియోజకవర్గం సాలుచింతల విడిది కేంద్రం నుంచి ప్రారంభమై స్టౌవ్ బీడీ కాలనీ, పడుగుపాడు, మండబైలు, గుమ్మలదిబ్బ, పాతూరు, దామరమడుగు, కాగులపాడు, రేబాల మీదగా చెల్లాయపాళెం వరకు సాగింది. సాలుచింతల విడిది కేంద్రం వద్ద వ్యాపారులతో ముఖాముఖి నిర్వహించారు. కొవ్వూరులో రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు, వనరులపై రూ.68,294 కోట్లు ఖర్చు చేస్తే, జగన్మోహన్‌రెడ్డి వచ్చాక అందులో నాలుగోవంతు కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. మందబయలులో మీ-సేవ సిబ్బందితో మాట్లాడుతూ.. సచివాలయ వ్యవస్థ రాకతో మీ-సేవలు కూడా నిలిచిపోయాయన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మీ-సేవ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని హామీ ఇచ్చారు. స్టౌవ్ బీడీ కాలనీలో చేపల వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పాదయాత్రలో నెల్లూరు టిడిపి నేతలు పాల్గొన్నారు.

సమగ్ర చట్టం కోరుతూ.. 10 నుంచి దశలవారీ పోరాటాలు

- హమాలీ కార్మికుల రాష్ట్ర ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని హమాలీలు, జట్టు, ముఠా, కలాసీ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీ పోరాటం చేపట్టనున్నట్లు హమాలీ కార్మికుల రాష్ట్ర ఫెడరేషన్ కన్వీనరు కె ఉమామహేశ్వరరావు తెలిపారు. వడ్డేశ్వరంలోని కొరటాల బాపనయ్య భవన్‌లో హమాలీ కార్మికుల రాష్ట్ర ఫెడరేషన్ విస్తృతస్థాయి సమావేశం బుధవారం జరిగింది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లోని గోడౌన్‌లు, బజారు కొట్లు, మిల్లులు, మార్కెట్ యార్డుల్లో లక్షలాది మంది హమాలీ కార్మికులు కనీస వేతనాలకు నోచుకోకుండా, ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు లేకుండా పనిచేస్తున్నారని తెలిపారు. హమాలీలు 55 కేజీలకు మించి బరువును మోయరాదని అంతర్జాతీయంగా నిబంధన వున్నా, చాలాచోట్ల అమలు కావడం లేదని అన్నారు. హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 10 నుంచి 20 వరకు జిల్లా, పట్టణ స్థాయిల్లో సదస్సులు నిర్వహించాలని కోరారు. జులై 21 నుంచి 30 వరకు మంత్రులు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు వినతిపత్రాలు అందించాలని అన్నారు. ఆగస్టు 2న విజయవాడలో రాష్ట్ర సదస్సు నిర్వహించాక ఆగస్టు 17న చలో కలెక్టరేట్ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఎం సుబ్బారావు, బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, మధన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పసుపు రైతుకు ఏదీ 'బీమా'?

- అందని సాయం
- లబోదిబోమంటున్న రైతులు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

పసుపు రైతులు మసకబారుతున్నారు. ఏడాదిపాటు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదు. ప్రభుత్వం పంటల బీమా కల్పించడం లేదు. కేంద్ర ప్రభుత్వం విదేశాల నుంచి పసుపును దిగుమతి చేసుకుంటుండడంతో రాష్ట్రంలో పండిండించిన పంటకు ధర కరువైంది. రాష్ట్ర వ్యాప్తంగా నెల్లూరు జిల్లా ఉదయగిరి, కడప జిల్లా పోరుమామిళ్ల, మైదుకూరు, బాకరాపేట, కృష్ణా, గంటూరు, పశ్చిమ గోదావరి ప్రాంతాలతోపాటు ఉమ్మడి ఎపిలో నిజామాబాద్, కరీంనగర్‌లో పసుపు పంట అధికంగా పండుతుంది. ఎకరాకు రూ.1.30 లక్షలు ఖర్చు పెట్టి తొమ్మిది నెలల పాటు పంటను సాగు చేస్తారు. గతంలో ఎకరాకు 40 క్వింటాళ్లు దిగుబడి వస్తుండగా, ప్రస్తుతం 20 క్వింటాళ్లకు పడిపోయింది. గుంపుకుళ్లు అనే వైరస్ కారణంగా పంట దెబ్బతింటుందని రైతులు చెబుతున్నారు.

ప్రభుత్వం రైతుల నుంచి కేవలం రూ.6850లకు ఒక క్వింటాలును కొనుగోలు చేస్తోంది. పెరిగిన ఖర్చుల నేపథ్యంలో కనీస మద్దతు ధర క్వింటాను రూ. 8,000కు కొనుగోలు చేస్తే గిట్టుబాటు అవుతుందని, రూ.8000 తక్కువ కాకుండా కొనుగోలు చేయాలని రైతులు చెబుతున్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న సమయంలో క్వింటా రూ.15,000 నుంచి రూ.17,000 ధర పలికిందని, ప్రస్తుతం సగానికి సగం పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్దతు ధర విషయంలో అన్యాయానికి గురవుతోన్న రైతుకు కనీసం పంట బీమా అయినా ఇవ్వాలి. రైతుల పంట బీమా కింద టిడిపి ప్రభుత్వం ఒకసారి, వైసిపి రెండు సార్లు చెల్లించింది. 2020లో ఎకరానికి రూ. 33 వేలు, 2021లో రూ.20 వేలు అందజేశాయి. ఈ ఏడాదికి సంబంధించి ఎకరాకు రూ.52వేలు నుంచి రూ.55 వేలు బీమా చెల్లించాల్సి ఉంది. ఇదిగో, అదిగో అంటూ ప్రభుత్వం కాలం గడుపుతోంది. అధికారుల చుట్టూ తిరుగుతున్నా... ప్రభుత్వం నుంచి నిధులు రావాలంటూ రైతులను వెనక్కి పంపుతున్నారు. ఏడాది కష్టపడ్డా కనీసం పెట్టుబడి కూడా రావడం లేదని, మద్దతు ధర లభించకపోతే పసుపు పంటను సాగు చేయలేమని రైతులు తెగేసి చెబుతున్నారు.

ఇలాగైతే సాగుచేయలేం



మా ప్రాంతంలో ఎప్పటి నుంచో పసుపు సాగుచేస్తున్నాం. గతంలో పంటల బీమా కింద ప్రభుత్వం నగదు ఇచ్చింది. ఈ ఏడాది ఇంతవరకూ ఇవ్వలేదు. ఎకరానికి రూ.52 వేల నుంచి రూ.55 వేల వరకు రావాల్సి ఉంది. అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని బీమా ఇప్పించాలి.

-దేవసాని చెంచురామిరెడ్డి,కృష్ణారెడ్డిపల్లి

ధర భారీగా తగ్గిపోయింది..!

గతం కంటే ధర భారీగా తగ్గిపోయింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్నప్పుడు క్వింటాలుకు రూ.15 వేలు నుంచి రూ.17 వేలు ధర వచ్చింది. ఇప్పుడు క్వింటాల్ రూ. 6,850 ఇస్తున్నారు. ఇది ఏమాత్రమూ సరిపోదు. ఏడాదికేడాది ఖర్చులు అధికమవుతున్నాయి.

- కొండా రమణారెడ్డి రైతు

అడుగంటిన జలాశయాలు

- శ్రీశైలం, తుంగభద్రలో డెడ్ స్టోరేజీ
- వరద నీటి పైనే ఆశలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

శ్రీశైలం, తుంగభద్ర జలాశయాల్లో నీటి మట్టాలు అడుగంటిపోయాయి. విద్యుదుత్పత్తి పేరుతో అటు తెలంగాణ, ఇటు ఎపి ప్రభుత్వాలు ఇష్టానుసారంగా శ్రీశైలం నీటిని తోడేశాయి. కీలకమైన సమయంలో సాగునీరందక ఇరురాష్ట్రాల రైతులూ ఆందోళన చెందుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు. ప్రస్తుతం 808.50 అడుగులు మాత్రమే ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.807 టిఎంసిలు కాగా ప్రస్తుతం 33.4364 టిఎంసిలు ఉన్నాయి. ఏటా ఈ ప్రాజెక్టులో 854 అడుగుల నీటిమట్టం, 53 టిఎంసిల నిల్వ సామర్థ్యం మెయింటెన్ చేయాలని బచావత్ ట్రిబ్యునల్ ఆదేశించింది. కానీ, రాష్ట్ర విభజన సమయం నాటి నుంచి నేటి వరకూ ఏ సీజన్‌లో 854 అడుగుల నీటిమట్టం నిల్వ చేయలేదు. ఏటా 600 టిఎంసిల నుంచి రెండు వేల టిఎంసిల వరకూ వరద నీరు వృథాగా సముద్రం పాలవుతుంది. రాయలసీమ ప్రాంత పరిధిలో కృష్ణా నది వెంట ఎక్కడా రిజర్వాయర్లు లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. శ్రీశైలం జలాశయంపై ఆధారపడి రాయలసీమలోని గాలేరు నగరి, తెలుగుగంగ, హంద్రీనీవా, కెసి కెనాల్, ఎస్ఆర్‌బిసి కింద లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలను రైతులు సాగు చేస్తున్నారు. ఈ ఏడాది కెసి కెనాల్ కింద పంటలు దెబ్బతిన్న రైతులు.. రెండో పంట ద్వారా అయినా గట్టెక్కవచ్చని భావించారు. ఏప్రిల్ పదో తేదీ నుంచి సాగు నీరు విడుదల నిలిపివేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ముచ్చుమర్రి నుంచి నీటిని నిలిపివేశారు. సాగుకు 1.20 టిఎంసిలు, కర్నూలు ప్రజల దాహార్తి తీర్చేందుకు ఒక టిఎంసి నీటిని సుంకేసులలో నిల్వ చేశారు.

మరోవైపు కర్ణాటక రాష్ట్రంలో ఇప్పటివరకు భారీ వర్షాలు కురవకపోవడంతో తుంగభద్ర డ్యాం వెలవెలబోతోంది.

ఈ ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 105.788 టిఎంసిలు కాగా ప్రస్తుతం 3.056 టిఎంసిలు మాత్రమే నిల్వ ఉన్నాయి. జలాశయ గరిష్ట నీటి మట్టం 1633 అడుగులు కాగా ప్రస్తుతం 1576.65 అడుగులకు చేరుకుంది. దీంతో, ఈ ఏడాది ఎల్ఎల్‌సి కింద వరి సాగు ప్రశ్నార్థకంగా మారింది. గతేడాది జూన్ 15 నాటికి 50 టిఎంసిల నీరు నిల్వ ఉండేది. జీరో ఇన్‌ఫ్లో కొనసాగడం ఇదే మొట్టమొదటిసారి అని, మరో 15 రోజులు వర్షాలు కురవకపోతే ఉన్న నీరు కూడా ఆవిరైపోయే ప్రమాదం ఉందని బోర్డు అధికారులు చెబుతున్నారు.

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - పెద్దపంజాణి (తిరుపతి)

సాగుకోసం చేసిన అప్పు తీర్చలేక కౌలురైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన తిరుపతి జిల్లా పెద్దపంజాణి మండలం అప్పినపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అప్పినపల్లి గ్రామానికి చెందిన నరసింహులు నాయుడుకు (59) ఎకరా పొలం ఉంది. పక్కనున్న ఇద్దరు రైతుల భూములను మూడున్నర ఎకరా కౌలుకు తీసుకుని రెండేళ్లుగా వ్యవసాయం చేస్తున్నారు. పంట పెట్టుబడులకు ప్రయివేట్ అప్పులు చేసి సాగుచేశారు. టమోటా, వేరుశనగ పంటలు వేసినా నష్టాలే మిగిలాయి. దీనికి తోడు పాడె ఆవు దూడ చనిపోవడంతో అప్పుచేసి కొన్న ఆవు పాలివ్వడం లేదు. ఈ నేపథ్యంలో ఆరేడు లక్షల వరకూ పెరిగిన అప్పు తిరిగి చెల్లించలేని పరిస్థితి నెలకొంది.దీంతో మనోవేదనకు గురై బుధవారం తెల్లవారుజామున గ్రామానికి సమీపంలోని వ్యవసాయ భూమి వద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నరసింహులు నాయుడుకు భార్య సత్యవతి, కుమారుడు మోహన్‌బాబు, కుమార్తె భవ్య ఉన్నారు.

మద్యం గోడౌన్ల హమాలీల కూలి రేట్లు పెంపు

- పోరాటాల ఫలితమే : సిఐటియు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని మద్యం గోడౌన్లలో లోడింగ్, అన్‌లోడింగ్ పనులు చేసే హమాలీలు ఎట్టకేలకు తమ కూలి రేట్లను పోరాడి సాధించుకున్నారు. రాష్ట్రంలోని ఎపిబిసిఎల్, ఐఎంఎఫ్ఎల్ గోడౌన్లలో పనిచేస్తున్న హమాలీలకు ఈ ఏడాది మార్చి 31తో కూలి రేట్ల ఒప్పందం ముగిసింది. హమాలీలు సిఐటియు అనుబంధ సంఘం అయిన ఎపిబిసిఎల్, ఐఎంఎఫ్ఎల్ డిపోస్ హమాలీ యూనియన్ ఆధ్వర్యాన కొత్తగా కూలి వేతన ఒప్పందం చేసుకోవాలని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు.

రాష్ట్ర వ్యాప్తంగా గోడౌన్లతోపాటు ఎపిబిసిఎల్ ఎమ్‌డి కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సమ్మెలోకి పోతామని హెచ్చరించడంతో ఎట్టకేలకు ఎమ్‌డి లిక్కర్ సప్లయర్స్ అసోసియేషన్‌తో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయించి కూలి రేట్లను పెంచేలా చర్యలు తీసుకున్నారు. ఒక్కో బాక్స్‌కు రూ.0.60 పైసలు పెంచేందుకు లిక్కర్ సప్లయర్స్ అసోసియేషన్ నిర్ణయించడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనేక రూపాల్లో ఒత్తిళ్లు వచ్చినా ఏమాత్రం వెరవక సిఐటియు ఆధ్వర్యాన 12 రోజుల పోరాట ఫలితమే ఈ పెంపుదల అని ఎపిబిసిఎల్, ఐఎంఎఫ్ఎల్ డిపోస్ హమాలీ యూనియన్ గౌరవాధ్యక్షులు కె ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎం మధన్‌మోహన్ హర్షం వ్యక్తం చేశారు.

మా సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

ఎన్నికల హామీలు, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులు ఆందోళన బాట పట్టారు. బుధవారం ఉదయం సిఐటియు ఆధ్వర్యంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరా మిరెడ్డి ఇంటి వద్ద ధర్నా చేశారు. అంతకుముందు టవర్‌క్లాక్ ఫ్లైఓవర్ నుంచి ఎమ్మెల్యే ఇంటి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటి వద్ద బైఠాయించారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేసే అవుట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని, కార్మికులకు ఇళ్లపట్టాలు ఇవ్వాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని గుర్తుచేశారు. నాలుగున్నర సంవత్సరాలు కావస్తున్నా ఆ దిశగా ఎలాంటి చర్యలూ చేపట్టలేద న్నారు. ఎన్నికల హామీ మేరకు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ నెల ఎనిమిదిన ముఖ్యమంత్రి అనంతపురం జిల్లా పర్యటనకు వస్తున్నారని, మీ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీతో కార్మికులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు, నగర అధ్యక్షులు బండారి స్వామి, కార్యదర్శి సాకే తిరుమలేష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి ఇంటి వద్ద మున్సిపల్ కార్మికుల ధర్నా

ఎమ్మెల్యే ఇంటి వద్ద నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

రెగ్యులరైజ్ చేయాలి

- ముఖ్యమంత్రికి కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లోని కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం, సమాన సౌకర్యాలు అమలు ఇతర సమస్యలను పరిష్కరించాలని ఎపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్, టీచర్స్, వర్కర్స్ జెఎసి డిమాండ్ చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జెఎసి ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు, సెక్రటరీ జనరల్ ఎం బాలకాశి, కో-ఛైర్మన్ ఇ విజయ్‌కుమార్‌రాజు, వైస్ ఛైర్మన్ ఎస్ నూర్ మహ్మద్ బుధవారం వినతిపత్రం పంపారు. ఇపిఎఫ్, ఇఎస్ఐ పథకాలకు కాంట్రాక్టు, పార్ట్ టైమ్, గెస్ట్, అన్ని స్కీములను అందరికీ అమలు చేయాలని, పెన్షన్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, సాధారణ, అనారోగ్య సెలవులు ఇవ్వాలని లేఖలో కోరారు. డిసెంబరు 31, 2022 నాటికి పనిచేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, పార్ట్ టైమ్, గెస్ట్ వ్యవస్థను ఫుల్‌టైమ్‌గా మార్చాలని పేర్కొన్నారు.

ఆర్‌టిసిలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంచాలి

- ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్‌ఆర్‌టిసిలోని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జిఒ నెంబరు 7 ప్రకారం వేతనాలు పెంచాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎపిఎస్‌ఆర్‌టిసి అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యాన ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావును లక్ష్మణరావు బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆర్‌టిసి అవుట్‌సోర్సింగ్‌లో 15 ఏళ్లుగా పనిచేస్తున్నా ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని తెలిపారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఆర్‌టిసి చెల్లిస్తున్న వేతనాన్ని కూడా పూర్తిగా ఇవ్వకుండా కాంట్రాక్టు ఏజెన్సీలు రూ.వెయ్యి నుంచి రూ.3 వేల వరకు కోత విధించి ఇస్తున్నారని ఎమ్మెల్సీ లక్ష్మణరావు పేర్కొన్నారు. కాంట్రాక్టర్లు సెక్యూరిటీ డిపాజిట్ పేరుతో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల నుంచి రూ.50 వేల నుండి రూ.3 లక్షల వరకు అక్రమంగా వసూలు చేస్తున్నారని వివరించారు. అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఇష్టారీతిన తొలగిస్తూ అక్రమాలకు పాల్పడు తున్నారని తెలిపారు. తక్షణం ఆర్‌టిసిలో జిఒ 7 ప్రకారం వేతనాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్‌డిని కలిసిన వారిలో ఎపిఎస్‌ఆర్‌టిసి అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు ఎస్ నూర్‌మహ్మద్, నాయకులు బి మాధవ, ఎజి రాయుడు, ఎస్ చైతన్య తదితరులు ఉన్నారు.

పోలవరంపై విచారణ చేయాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోలవరం ఇప్పుడే పూర్తికాదనే స్థితికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన నేపథ్యంలో కేంద్రమే బాధ్యత తీసుకుని పోలవరాన్ని పూర్తి చేయాలని, నాసిరకం పనులపై సమగ్ర విచారణ జరపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. విజయవాడ దాసరి భవన్‌లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో రామకృష్ణ మాట్లాడారు. నాసిరకం పనులపై కేంద్ర జలశక్తిశాఖ మంత్రి షెకావత్ ప్రకటనతో పూర్తి వాస్తవాలు వెలుగులోకి వచ్చాయన్నారు. పోలవరం నిర్మాణంలో నాణ్యత ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఇది రాజకీయ నాయకులు చెపుతున్న మాటలు కాదన్నా పోలవరం ప్రాజెక్టులో పనిచేసే అధికారులు, ఇంజినీర్లు చెపుతున్న విషయం అన్నారు. పోలవరం పనులపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. అదానీ, అమూల్‌కు ఏజెంట్‌గా సిఎం పనిచేస్తూ ఆస్తులను దోచిపెడుతున్నారని విమర్శించారు. ఢిల్లీ వెళ్లిన సిఎం ఆంధ్రప్రదేశ్‌కు మేలు జరిగేలా కేంద్రాన్ని కోరాలన్నారు. తన మేలు కోసం, కేసుల కోసం, అవినాష్‌రెడ్డిని కాపాడటం కోసమే వెళుతున్నట్లు ప్రచారం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి ఓబులేసు, అక్కినేని వనజ, కెవివి ప్రసాద్ పాల్గొన్నారు.

మారుతి సుజుకి నుంచి ఇన్విక్టో

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి కొత్తగా తన మల్టీ పర్పస్ వెహికల్ (ఎంపివి)లో ఇన్విక్టోను ఆవిష్కరించింది. 7 సీటర్ సామర్థ్యం కలిగిన ఈ కారు ధరను ప్రారంభ ధరను రూ.24.79 లక్షలుగా నిర్ణయించింది. 2.0 లీటర్ ఇంజిన్ సామర్థ్యంతో దీన్ని విడుదల చేసింది. జూన్ నుంచి ఇప్పటి వరకు ఇన్విక్టోకు 6,200 బుకింగ్స్ వచ్చాయని ఆ సంస్థ తెలిపింది.

బ్యాంక్ ఉద్యోగాలకీ సిబిల్ స్కోర్

- కనీసం 650 ఉండాల్సిందే
- విద్యా రుణాలు చెల్లించకపోతే అనర్హులు
- ఐబిపిఎస్ కొత్త నిబంధనలు
- బ్యాంకింగ్ సంఘాల మండిపాటు



హైదరాబాద్ : ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల్లో ఉద్యోగం పొందాలంటే ఇంతక్రితం పోటీ పరీక్ష రాసి.. మెరిట్ సాధిస్తే సరిపోయేది. కానీ దీనికి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్స్ (ఐబిపిఎస్) కొత్త చిక్కుముడి పెట్టింది. బ్యాంక్ ఉద్యోగాలను భర్తీ చేసే ఈ సంస్థ అభ్యర్థుల సిబిల్ స్కోర్‌ను కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్లు తెలిపింది. జులై 1న ఐబిపిఎస్ జారీ చేసిన క్లర్క్‌ల రిక్రూట్‌మెంట్ కోసం కామన్ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్‌లో పలు నిబంధనను విధించింది. సిబిల్ స్కోర్ కనీసం 650 ఉండాలని షరతు విధించింది. అదే విధంగా విద్యా రుణం పొంది.. తిరిగి చెల్లించలేని వారిని అనర్హులుగా నిర్ణయిస్తోంది. బ్యాంకింగ్ ఉద్యోగాలకు సన్నద్ధమయ్యే సమయంలో సిబిల్ స్కోర్‌ను కూడా పరిశీలించుకోవాలని సూచించింది.

ఉద్యోగానికి ఎంపికై చేరే ముందు సిబిల్ స్టేటస్‌ను సమర్పించాల్సిందే. అప్పటికే రుణాలు పొంది ఉంటే ఎలాంటి రుణ బకాయిలు లేవని సంబంధిత బ్యాంకర్ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్‌ను సమర్పించాలని ఐబిపిఎస్ తన నోటిఫికేషన్‌లో పొందుపర్చింది. సిబిల్, విఫలమయితే అర్హత ప్రమాణాల ప్రకారం ఉద్యోగ చేరిక ఆఫర్ లెటర్‌ను ఉపసంహరించుకోవచ్చు లేదా రద్దు చేసే అవకాశం ఉందని హెచ్చరించింది. సిబిల్ నివేదిక అనేది వ్యక్తుల రుణ చరిత్ర, ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల విశ్లేషణ ఆధారంగా వారి సామర్థ్యాన్ని సూచించే పరపతి. సిబిల్ స్కోర్ అనేది 300 మరియు 900 మధ్య ఉండే మూడు అంకెల సంఖ్య. క్రెడిట్ ప్రొఫైల్‌లో గృహ రుణాలు, క్రెడిట్ కార్డ్‌లు, వ్యక్తిగత, వాహన, ఓవర్‌డ్రాఫ్ట్ రుణాలు తదితర వాటి చెల్లింపు చరిత్ర ఆధారంగా సిబిల్ స్కోర్ నిర్ణయించబడుతుంది. విద్యార్థులు తమ చదువుల నిమిత్తం విద్యా రుణాలు పొంది.. ఆ తర్వాత అనివార్య కారణాల వల్ల చెల్లింపుల్లో విఫలమైతే ఐబిపిఎస్ నిబంధనల వల్ల బ్యాంక్ ఉద్యోగం పొందడం వీలు కాదు. అభ్యర్థుల మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు ఇవ్వాలని బ్యాంకింగ్ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

కొత్త షరతును ఎత్తివేయాలి : బెఫీ

ఐబిపిఎస్ ప్రవేశపెట్టిన కొత్త షరతును ఎత్తివేయాలని బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బెఫీ) జనరల్ సెక్రటరీ దేబాషిష్ బసు చౌదరి డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆయన ఐబిపిఎస్ ఛైర్మన్‌కు లేఖ రాశారు. సిబిల్ స్కోర్ 650 ఎగువన ఉండాలనే నిబంధనలో ఎలాంటి లాజిక్ లేదన్నారు. విద్యా రుణాలు పొందే సమయంలోనే తల్లిదండ్రుల బాధ్యతతోనే భవిష్యత్తు చెల్లింపుల పూచీతో రుణాలు ఇవ్వబడుతాయని ఆయన గుర్తు చేశారు. నియామకాల్లో విద్యా రుణాలను, సిబిల్ స్కోర్‌తో ముడిపెట్టడం సరికాదని స్పష్టం చేశారు. తక్షణమే ఈ షరతును ఉపసంహరించుకోవాలని కోరారు.

హామీలకు 'గండి'

- రూ.3.25 లక్షల అదనపు పరిహారమేదీ?
- రూ.454 కోట్ల చెల్లింపులకు నిరీక్షణ
- గండికోట నిర్వాసితుల పట్ల నిర్లక్ష్యం

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

'తాను అధికారంలోకి వచ్చిన వెంటనే గండికోట నిర్వాసితులకు రూ.3.25 లక్షల అదనపు పరిహారం చెల్లిస్తామని' గత ఎన్నికల సమయంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదు. వైసిపి సర్కారు అధికారంలోకి వచ్చి ఐదేళ్లు గడుస్తున్నా పునరావాసం, అదనపు పరిహారం విషయంలో గండికోట నిర్వాసితులకు నిరీక్షణ తప్పడంలేదు. గత ఎన్నికల సమయంలో ప్రాజెక్టులు, నిర్వాసిత ప్రాంతాల మీదుగా జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సాగించిన సంగతి తెలిసిందే. గత టిడిపి ప్రభుత్వం రూ.6.75 లక్షలతో సెటిల్మెంట్ చేస్తున్న సమయంలో గండికోట నిర్వాసితులకు పరిహారం తక్కువగా ఇస్తున్నారని, తాను అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.6.75 లక్షలకు అదనంగా మరో రూ.3.25 లక్షలు చెల్లింపులు చేస్తామని హామీ ఇచ్చారు. జమ్మలమడుగు నియోజకవర్గం కొండాపురం, ముద్దనూరు మండలాల పరిధిలోని 22 గ్రామాలకు చెందిన 17,809 మంది నిర్వాసిత కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున రూ.1800 కోట్లు చెల్లించాల్సి ఉంది. దశాబ్దాల తరబడి పాలించిన పాలకులు 16,800 (పిడిఎఫ్) నిర్వాసితులకు రూ.1,346 కోట్లు చెల్లించారు. సాంకేతిక కారణాల రీత్యా నిలుపుదలకు గురైన 9099 (పిడిఎఫ్) నిర్వాసితులకు రూ.454 కోట్లు చెల్లింపులు చేయాల్సి ఉంది. ఫేజ్-1 కింద రూ.295 కోట్లు, మిస్సింగ్ పిడిఎఫ్‌లకు రూ.46 కోట్లు, ఫేజ్-2 కింద కొండాపురం గ్రామానికి రూ.57 కోట్లు, ఫేజ్-3 కింద 9099 పిడిఎఫ్‌లకు రూ.56 కోట్లు చొప్పున మొత్తం రూ.454 కోట్లు చెల్లించాలి. సుమారు ఐదేళ్లు గడుస్తున్నప్పటికీ అదనపు పరిహారం చెల్లింపుల దిశగా ఒక్క అడుగూ ముందుకుపడలేదు. గండికోట నిర్వాసితులకు రూ.110 కోట్లతో 18 ఆర్అండ్ఆర్ కాలనీలకు రూపకల్పన చేశారు. ఎనిమిది కాలనీల్లో ఎటువంటి పునరావాస పనులూ సాగడం లేదు. పునరావాస పనులకు సంబంధించిన బిల్లులను రూ.35 కోట్ల మేర అప్‌లోడ్ చేశారు. మరో రూ.25 కోట్ల మేర పనులు చేపట్టాల్సి ఉంది. మిగిలిన పనులను చేపట్టడంలో ప్రభుత్వ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల నాటికి మిగిలిన అదనపు పరిహారం చెల్లిస్తారా? లేదా? అనే సందేహం నిర్వాసితుల్లో నెలకొంది.

పరిహారం చెల్లింపునకు కసరత్తు

గండికోట నిర్వాసితుల అదనపు పరిహారం చెల్లింపునకు కసరత్తు చేస్తున్నాం. సాంకేతిక కారణాల రీత్యా 9099 మంది నిర్వాసితులకు రూ.454 కోట్లు పరిహారం చెల్లించడం క్లిష్టంగా మారింది. పిడిఎఫ్‌లను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం అదనపు పరిహారం చెల్లిస్తాం.

- కె.శోభన్‌బాబు, తహశీల్దార్, కొండాపురం

పునరావాసానికే దిక్కులేదు

ఇప్పటి వరకు ఒటిఎస్ ప్యాకేజీ చెల్లించలేదు. అన్ని రకాల అర్హతలు ఉన్నప్పటికీ అధికారులు తప్పుగా నమోదు చేయడంతో ఏళ్ల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఇక రూ.3.25 లక్షల అదనపు సంగతి చెల్లింపుల పరిస్థితి గురించి చెప్పాల్సిన పనిలేదు. భూములు కోల్పోయిన వారికి రెండెకరాల భూమి సదుపాయం పరిశీలించాలి.

- సి.లక్ష్మీనాథరెడ్డి, సీతాపురం, కొండాపురం మండలం.

పరిహారం చెల్లించండి మహాప్రభో

గండికోట నిర్వాసితులకు తక్షణమే పరిహారం చెల్లించాలి. పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించకుండానే గ్రామాలను ఖాళీ చేయాలని ఒత్తిడి చేయడం దారుణం. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే పరిహారం పొందలేకపోయాం.

- ఎన్.ఆదినారాయణరెడ్డి, సుగమంచిపల్లి, కొండాపురం.

లాయిడ్స్ టెక్నలాజీ సిఇఒగా శిరీష్ ఓరుగంటి

హైదరాబాద్ : బ్రిటన్‌కు చెందిన ప్రముఖ ఫైనాన్సియల్ సర్వీసెస్ గ్రూపుల్లో ఒకటైన లాయిడ్స్ బ్యాంకింగ్ గ్రూప్ హైదరాబాద్ కేంద్రంగా ఉన్న తన కొత్త లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్‌గా శిరీష ఓరుగంటిని నియమిస్తున్నట్లు ప్రకటించింది. ఐటి రంగంలో ఆమెకు మూడు దశాబ్దాల అనుభవం ఉంది. ఇంతక్రితం జెసిపెన్నీలో ఎండి, బోర్డు మెంబర్‌గా ఉన్న శిరీష లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్‌లో చేరారు. భారతదేశంలో జెపి మోర్గాన్ చేజ్ ఇన్ టెక్నాలజీకి మొదటి మహిళా మేనేజింగ్ డైరెక్టర్, మాస్టర్ కార్డ్ కోసం ఆర్కిటెక్చర్ డేటా, షేర్డ్ సర్వీసెస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేశారు.

లాలాజలంతోనే జన్యుపర వ్యాధుల గుర్తింపు

- భారత్‌లో లార్డ్స్ మార్క్ జీనోమ్ టెస్టింగ్

హైదరాబాద్ : లాలాజలంతోనే జన్యుపరమైన వ్యాధుల గుర్తింపునకు వీలుగా లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ సబ్సీడరీ సంస్థ భారత్‌లో లార్డ్స్ మార్క్ మైక్రో బయోటెక్ సంస్థ జీనోమ్ టెస్టింగ్‌ను ప్రారంభించింది. బుధవారం హైదరాబాద్‌లో లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ ఫౌండర్ సచిదనాంద్ ఉపద్యాయ్, లార్డ్స్ మార్క్ మైక్రోబయోటెక్ సిఇఒ సుబోద్ గుప్తా మీడియాతో మాట్లాడారు. లాలాజలంతోనే జన్యుపరంగా సంక్రమించే వ్యాధులను జీనోమ్ టెస్టింగ్‌లో గుర్తించవచ్చన్నారు. దీనిలో 99 శాతం ఖచ్చితత్వంతో ఫలితాలు ఉంటాయన్నారు. ఈ టెస్టింగ్ కిట్ విలువ రూ.8,000 నుంచి రూ.16,000 మధ్య ఉంటుందన్నారు. ప్రస్తుతం ఎనిమిది రకాల టెస్ట్‌లను చేస్తున్నామన్నారు. తొలి దశలో రూ.20 కోట్ల పెట్టుబడులు పెడుతున్నామన్నారు. వచ్చే ఐదేళ్లలో రూ.100 కోట్ల ఆదాయాన్ని నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. లాలాజల ఆధారిత పరీక్షకు రక్తం లేదా ఫ్లెబోటోమిస్ట్ వెలికితీత అవసరం లేదన్నారు. దేశ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లోనూ ఈ సేవలు లభ్యమవుతాయన్నారు. ఏడాదికి 50 వేల నుంచి ఒక లక్ష పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జీనోమ్ టెస్టింగ్ కిట్‌లను ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేయవచ్చన్నారు. ఈ పరీక్షల్లో ఒక వ్యక్తి యొక్క జన్యుపరమైన ప్రమాదాన్ని (ప్రిడిస్పోజిషన్) ఒక లక్షణం లేదా పరిస్థితి పరంగా అంచనా వేయవచ్చన్నారు. క్యాన్సర్, హృదయ సంబంధ రుగ్మతలు, మధుమేహం లేదా వంశపారంపర్య స్థితి వంటి వ్యాధులను ముందస్తుగా గుర్తించవచ్చన్నారు. దేశవ్యాప్తంగా 48 నగరాల్లో జీనోమ్ టెస్టింగ్‌ను సరసమైన ధరలో అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తొలుత మెట్రో, టైర్ 1 నగరాల్లో తదుపరి 3-4 సంవత్సరాలలో ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాలపై దృష్టి సారించనున్నామన్నారు. ఈ సమావేశంలో ఆ సంస్థ సీనియర్ జెనిటిక్ కన్సల్టెంట్ జైనాబ్ అబ్బాస్ పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎటి స్కాలస్టిక్ టెస్ట్‌ను ప్రకటించిన నారాయణ

ప్రజాశక్తి - హైదరాబాద్

దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్కాలస్టిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (ఎన్ఎస్ఎటి-2023) 18వ ఎడిషన్‌ను ప్రకటించింది. దేశంలోని ఏడు నుంచి 11వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎన్ఎస్ఎటి పరీక్షలో పాల్గొనే అవకాశాన్ని కల్పించింది. ప్రతిభావంతులైన పేద, మధ్యతరగతి విద్యార్థులను ప్రోత్సహించడం, వారికి విలువైన బహుమతులను అందించడం దీని ఉద్దేశం.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

Tender Notice No. : 08 / 2023-24/CE(GVMC)/SE(P-II)/EE(PD-I)/DB/Dt.05-07-2023

Request for Proposal (RFP)

"Selection of Architectural and Design Consultant for the proposed Greater Visakhapatnam Municipal Corporation New Head Quarter Building in Visakhapatnam"

The Documents containing terms & Conditions may be Downloaded from website of http://gvmc.gov.in from 05-07-2023 and bid document last submission date 15-07-2023

For more details Contact : Chief Engineer, Greater Visakhapatnam Municipal Corporation, GVMC Main Office, Tennati Bhavan, Visakhapatnam.

E-mail:eepd3gvmc2014@gmail.com

Cell Nos : EE-(PD-I) : 9848308824

Sd/- CHIEF ENGINEER, GVMC

సంపాదకీయం

జేజేలు

'పోలవరం నిర్వాసితుల పోరుకేక' మహా పాదయాత్ర జయప్రదమైంది. ప్రాజెక్టు వల్ల భూములు, ఊళ్లు, ఇళ్లు, సర్వం కోల్పోయిన లక్షల మంది అభాగ్యుల పునరావాసంపై దశాబ్దాలుగా ప్రభుత్వాలు చూపుతున్న నిర్లక్ష్యాన్ని ఎలుగెత్తింది పాదయాత్ర. అందుకే పాదయాత్రకు వివిధ పార్టీలు, సంఘాలు, సంస్థల నుంచి మద్దతు, సంఘీభావాలు వెల్లువెత్తాయి. పాదయాత్రకు హర్షాతిరేకాలు, అభినందనలు లభించాయి. అడవుల్లో, మారుమూల ఏజెన్సీలో నిర్వాసిత గ్రామాల్లో పాదయాత్ర తలపెట్టడం అతిపెద్ద సవాల్ కాగా అడ్డంకులను అధిగమించి విజయవంతం చేయడం సాధారణ విషయం కాదు. జూన్ 20న అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాకలో సమరోత్సాహంతో ప్రారంభమైన సిపిఎం పాదయాత్ర చివరి మజిలీ విజయవాడ చేరే వరకు మడమ తిప్పలేదు. 380 గ్రామాలను సందర్శిస్తూ 400 కిలోమీటర్లు అప్రతిహతంగా సాగింది. మండుటెండలను, వర్షాలను, ఆరోగ్య సమస్యలను పాదయాత్రీకులు లెక్కచేయకుండా ముందుకేనన్నారు. 500 మందికిపైగా వలంటీర్లు పాల్గొనగా అత్యధికులు యువతే. వందకుపైన మహిళలు తుదికంటా కదంతొక్కడం విశేషం. హంగు ఆర్భాటాలతో హైవేలపై జరుగుతున్న మిగతా పాదయాత్రలకు పోలవరం నిర్వాసితుల పాదయాత్ర పూర్తి భిన్నం అయినందునే సర్వత్రా శభాష్ అనిపించుకుంది.

పోలవరం నిర్వాసితులది బతుకు పోరాటం. ఏళ్లతరబడి తమ ఆవేదనను ప్రభుత్వాలకు తెలుపుతూనే ఉన్నారు. అయినా ఉలుకు పలుకు లేదు. లక్షా ఆరువేల కుటుంబాలు ఖాళీ చేయాల్సిన పరిస్థితి. అడవినే నమ్ముకొని బతుకు సాగిస్తున్న గిరిపుత్రులు, ఎస్‌సి, బిసి, పేదలు కకావికలం అవుతున్నారు. ప్రాజెక్టు వలన లక్షల ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాలకు తాగునీరు అందుతుంది కాబట్టి 'పోలవరం'ను రాష్ట్రానికి జీవనాడిగా పేర్కొనవచ్చు. సమాజాభివృద్ధికి దోహదపడే ప్రాజెక్టు కోసం సర్వస్వం అర్పించిన తమ పట్ల ప్రభుత్వాలు చూపుతున్న నిర్లక్ష్యంపై తమకు దిక్కెవరని ఆందోళనగా ఉన్నారు. వారికి సిపిఎం అండగా నిలిచి పోరాడుతోంది. నిర్వాసితుల సమస్యలను నేరుగా ఆకళింపు చేసుకోడానికి పాదయాత్ర చేపట్టింది. నిరాశ్రయుల్లో వారి భవిష్యత్తుకు భరోసా, ఆత్మవిశ్వాసం కల్పించింది. ఉద్యమ స్ఫూర్తిని రగిలించింది. పోలవరంలో ఇమిడిఉన్న చట్టాలను, నిర్వాసితుల హక్కులను, ప్రభుత్వాలు ఇచ్చిన హామీల సాధనకు పోరాటమే మార్గమని దిశా నిర్దేశం చేసింది. అందుకే ఈ పాదయాత్ర ఒక మైలురాయి కాగలిగింది.

డ్యామ్ నిర్మాణాన్ని మాత్రమే లెక్కించి నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్‌ను ప్రభుత్వాలు పరిగణనలోకి తీసుకోవట్లేదు. మొత్తం ప్రాజెక్టు అంచనాల్లో ఇప్పటికి 22 శాతమే పూర్తయింది. అందులో ఆర్ అండ్ ఆర్ 11 శాతం మాత్రమే. జాతీయ ప్రాజెక్టు అంటున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ బాధ్యత తనది కాదని మెలికలు పెడుతోంది. రాష్ట్ర విభజన అనంతరం ఇప్పటి వరకు కేంద్రం ఇచ్చిన రూ.14 వేల కోట్లల్లో ఆర్ అండ్ ఆర్ లేదు. వైసిపి సర్కారొచ్చాక కేంద్రం నుంచి తెచ్చిన 7,600 కోట్లలో నిర్వాసితులకు ఖర్చు చేసిందేమీ లేదు. తాజాగా కేంద్రం నుంచి వస్తాయంటున్న 12 వేల కోట్లలో ఆర్ అండ్ ఆర్ భాగమెంతో తెలీదు. తొలిదశ, మలిదశ వివాదం ఉండనే ఉంది. గోదావరిపై అడ్డంగా కాఫర్‌డ్యాం కట్టడం వలన ఊహించని స్థాయిలో వరదనీరు వెనక్కి తన్ని కాంటూర్ లెక్కల్లో చూపని గ్రామాలు సైతం మునుగుతున్నాయి. పునరావాస కాలనీలూ మునుగుతున్నాయి. ప్రజలు కట్టుబట్టలతో ఇళ్లొదలాల్సిన దుస్థితి. ఇక్కడా సహాయ చర్యల్లో ప్రభుత్వానిది వైఫల్యమే. ముంపు గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమం, విద్య, వైద్య సౌకర్యాలు నిలిచిపోయాయి. నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలని సిపిఎం పాదయాత్ర డిమాండ్ చేసింది. పాదయాత్ర ప్రారంభం మాత్రమేనని స్పందించకుంటే అందరినీ కలుపుకొని ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించింది. నిర్వాసితుల సమస్యలపై చర్చిస్తామని బుధవారం హైలెవల్ సమావేశం ఏర్పాటు చేసిన ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబు, రాజమండ్రిలో మరో భేటీ అంటున్నారు. ప్రజలను విస్మరించిన ప్రభుత్వాలు మనజాలవని, ప్రజలు బుద్ధి చెబుతారని చరిత్ర తరచు నిరూపిస్తూనే ఉంది. నిర్వాసితుల గుండె చప్పుడును ప్రపంచానికి వినిపించిన పాదయాత్రీకులకు జేజేలు. పార్టీలు, యావత్ పౌర సమాజం నిర్వాసితుల బతుకు పోరుకు మద్దతిచ్చి నాగరిక సమాజమని చాటాలి.

మహనీయుల మాట

స్త్రీ పురుషుడిపై ఆధార పడాల్సి వస్తోంది. తల్లిదండ్రులు పిల్లలపై ఆధార పడాల్సి వస్తోంది. ఈ పరాధీనతకు మూలం సొంత ఆస్తే. కమ్యూనిస్టు సమాజం సొంత ఆస్తిని రద్దు చేస్తుంది.

- కారల్ మార్క్స్, ఏంగెల్స్,
కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక.

దేశం పరువు తీసిన 'గాడ్సే' వారసులు

విశ్లేషణ

ఎస్.వినయకుమార్

తమ రక్తనాళాల్లో ఏపాటి ప్రజాస్వామ్యం ఉందో చూపెట్టుకోవడానికి గాడ్సేలకు ఎక్కువ సమయం పట్టలేదు. భారత ప్రధాని, ఆ పరివారం నేత నరేంద్రమోడీ వైట్‌హౌస్ పత్రికా గోష్టిలో మాట్లాడిన మరునాడే ఆయన మాటల్లోని బండారం ప్రపంచానికి తెలిసిపోయింది. అతి కష్టం మీద మోడీని సంయుక్త ప్రెస్ కాన్ఫరెన్స్‌కు ఒప్పించిన వైట్‌హౌస్‌కు పరాభవమే మిగిలింది. ఆ పత్రికా గోష్టిలో భారతదేశంలో ముస్లింలపై జరుగుతోన్న దాడుల గురించి ప్రశ్నించిన వాల్‌స్ట్రీట్ జర్నల్ విలేకరి సబ్రినా సిద్దిఖీకి అమెరికా లోని గాడ్సే భక్త సమాజం నుండి వేధింపులు ఎదురయ్యాయి. వైట్‌హౌస్ ఆ వేధింపులపై వెంటనే స్పందించి తన పరువు నిల్పుకొంది. డోనాల్డ్ ట్రంప్ ఇంకా అమెరికా అధ్యక్షుడిగా లేడన్న వాస్తవాన్ని గాడ్సే పరివారానికి వైట్‌హౌస్ స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో పాటు జరిగిన సంయుక్త ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో నరేంద్రమోడీని భారతదేశం లోని ముస్లింలపై జరుగుతున్న దాడుల గురించి, మానవ హక్కుల గురించి సిద్దిఖీ అడగగా మన ప్రధాని ప్రజాస్వామ్యం మా రక్తనాళాల్లో ఉందని ఆకుకు అందని పోకకు పొందని ఫిల్మీ డైలాగు వల్లెవేసి బయట పడ్డారు. అడిగిన ప్రశ్నకు సూటిగా ఆయన జవాబు చెప్పలేక పోయారు. ఇద్దరు దేశాధినేతల ఒప్పందం మేరకు విలేకరులు రెండేసి ప్రశ్నలే అడగాలి కనుక సిద్దిఖీ ప్రశ్నపై అనుబంధ ప్రశ్నకు అవకాశం లేదు. అయినప్పటికీ అంతర్జాతీయ స్థాయిలో మన "ప్రజాస్వామ్యం" పరువు మట్టికరిపించే పనికి గాడ్సే భక్తులు పూనుకొన్నారు. 19 ఏళ్ల తర్వాత మోడీ పాల్గొన్న పత్రికా గోష్టి అలా ముగిసింది.

సిద్దిఖీ ప్రశ్నతో దిమ్మదిరిగిన అమెరికాలోని గాడ్సేలు ఆమెపై వేధింపులు మొదలెట్టారు. మన దేశంలోని స్థానిక గాడ్సేలు డిజిటల్ జర్నలిస్టు తులసీ చందును వేధిస్తున్నట్లుగానే అమెరికన్ గాడ్సేలు కూడా ప్రవర్తించారు. ఉన్నత విద్యలు నేర్చి విదేశాల్లో స్థిరపడినా కుక్కతోకల్లా వారు వంకర బుద్ధులు వదల్లేదు. ట్రోలింగ్‌లపై కంగారు పడిన వైట్‌హౌస్ వెంటనే స్పందించింది. అమెరికా నేషనల్ సెక్యూరిటీస్ అధికారి జాన్ కిర్బే ఒక ప్రకటన చేస్తూ రిపోర్టర్లపై వేధింపులను వైట్‌హౌస్ (అమెరికా ప్రభుత్వం) ఆమోదించదని స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడి కార్యస్థానం అయిన వైట్‌హౌస్ నుండి అలాంటి ప్రకటన రావడం భారతీయులందరికీ అవమానమే. పత్రికా గోష్టి తర్వాత తనపై సాగిన వేధింపుల మీద సిద్దిఖీ జూన్ 24న ట్వీట్ చేశారు. "నా ప్రశ్నకు కొందరు వ్యక్తిగత ప్రయోజనాన్ని ఆపాదిస్తున్నారు. కనుక నేను నా విషయాలను వెల్లడించడం సరైందని అనుకొంటున్నాను. కొన్నిసార్లు అస్తిత్వమే చాలా సంక్లిష్టంగా మారుతుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ట్వీట్‌లో తాను ఇండియన్ క్రికెట్ టీమ్ జెర్సీ ధరించి ఉన్న ఫొటోను, తన తండ్రితో పాటు 2011 వరల్డ్‌కప్ క్రికెట్ మ్యాచ్‌ను ఇండియన్ టీమ్ జెర్సీలో చూస్తున్న ఫొటోలను పెట్టారు. తన భారతదేశ జాతీయతను, దాని పట్ల ఉన్న ప్రేమను సిద్దిఖీ ఆ విధంగా తెలియ చేసుకోవాల్సి వచ్చింది. దాన్నిబట్టి ఆమెకు ఎలాంటి వేధింపులు ఎదురై ఉంటాయో మనం ఊహించవచ్చు. ముస్లిం అయితే నేరుగా అలాంటి వేధింపులకు పాల్పడటం ఒకవేళ హిందువులయితే నీవు ముస్లింకు పుట్టావా? అని ప్రశ్నించడం సంఘీయుల సంస్కృతి.

మన ప్రధానికి ఏదో ఉద్దేశాన్ని ఆపాదిస్తూ సిద్దిఖీ ప్రశ్నించలేదు. "భారతదేశంలో మైనారిటీల హక్కులపై జరుగుతున్న దాడుల నుండి మీరు రక్షణ కల్పిస్తారా? ముస్లింల హక్కులను, భావస్వేచ్ఛను రక్షిస్తారా" అని అడిగారు. ఆ వెంటనే ఆమెపై ట్రోలింగ్‌లు మొదలయ్యాయి. ప్రశ్న వేయడంలో ఆమె ఉద్దేశాన్ని, ఆమె వారసత్వాన్ని ప్రశ్నించి తమను విమర్శించే వారిని సూడో సెక్యులరిస్టులు అని నిందించే ట్రోలర్లు తాము ఎంతటి నిఖార్సైన లౌకికవాదులో చాటుకొన్నారు. వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరి కరీన్ జీన్‌పీరే కూడ కిర్బే ప్రకటనను పునరుద్ఘాటిస్తూ "మేము పత్రికా స్వాతంత్ర్యానికి కట్టుబడి ఉన్నాంగనుకే గతవారం సంయుక్త పత్రికా గోష్టిని ఏర్పాటు చేశాం. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుపై బెదిరింపులను, వేధింపులను మేము ఖండిస్తున్నాం" అని పేర్కొన్నారు. మోడీ ఇచ్చిన సమాధానంతో బైడెన్ ఏకీభవిస్తున్నారా అని ఒక విలేకరి ఆ సందర్భంగా ప్రశ్నించగా అది ప్రధాని మోడీ సమాధానం చెప్పాల్సిన ప్రశ్న. ఆ విషయంపై నేనిక్కడ చర్చించను. బైడెన్ ప్రభుత్వం పత్రికాస్వేచ్ఛకు కట్టుబడి ఉంది. అందుకనే పత్రికల వారు బైడెన్‌తో పాటు మోడీ చెప్పేది కూడా వింటే బావుంటుందని అనుకొన్నాం అని ఆమె వివరించారు. కాగా ఆ సంయుక్త పత్రికా గోష్టికి మోడీని ఒప్పించడానికి వైట్‌హౌస్ అధికారులకు చాలా సహనం చూపాల్సి వచ్చిందట. సహనం అన్న మాటను వైట్‌హౌస్ అధికారులు ఉపయోగించాల్సి వచ్చిందంటే వారు నిజంగానే ఎన్ని పాట్లు పడ్డారో పాపం. ఆ ప్రయత్నంలోనే ప్రశ్నల సంఖ్యపై పరిమితి విధించారు కూడా. మోడీకి తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిన "రెడ్ కార్పెట్" ఆహ్వానంపై 70 మంది అమెరికన్ కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం చెప్పారు. ప్రధాని పర్యటన తర్వాత మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఒక ప్రకటన చేస్తూ మోడీ మార్కు ప్రజాస్వామ్యాన్ని ఎండగట్టారు. వెంటనే మన కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ఒబామాపై విరుచుకు పడ్డారు. ఆఫ్ఘన్, ఇరాక్‌లపై బాంబుల వర్షం కురిపించిన ఒబామా మమల్ని ప్రశ్నిస్తారా అని మండిపడ్డారు. అలా మండిపడిన వారు ఆఫ్ఘన్, ఇరాక్‌లపై బాంబులు కురిపిస్తున్నప్పుడు ఏం చేశారు? ఒబామాను ఖండించారా? చంకలు గుద్దుకొన్నారా? ఒకసారి నిజం ఒప్పుకొని లెంపలేసుకొని ఉంటే బావుండేది.

ఈ వారంలో ముందుకు వచ్చిన మరో అంశాన్ని చూద్దాం... సుప్రీం కోర్టు రాజద్రోహ చట్టాన్ని అమలు చేయరాదని చెప్తూ ఆ చట్టాన్ని గత ఏడాది మే నెల నుండి పెండింగ్‌లో పెట్టింది. కాగా ఆ చట్టాన్ని రద్దు చేయరాదని 22వ లా కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. కమిషన్ అధ్యక్షుడు జస్టిస్ అవస్థి ఐపిసి లోని సెక్షన్ 124ఎ ను అట్టిపెట్టాలని సూచించారు. దేశంలోని పరిస్థితులకు, ఉపా చట్టం, ఎన్‌ఎస్‌ఎ చట్టం సరిపోవని, వలస పాలన కాలం నాటిదైనా సరే రాజద్రోహ చట్టాన్ని రద్దు చేయాల్సిన అవసరం లేదని అవస్థి చెప్పారు. కాగా "లా కమిషన్ నివేదికను తాము వివరంగా పరిశీలించి నిర్ణయం తీసుకొంటామని ప్రభుత్వం ప్రకటించింది." రాజద్రోహ చట్టం దుర్వినియోగం కాకుండా తాము కొన్ని చర్యలు సూచించినట్లు లా కమిషన్ చెబుతున్నా ఆ మార్పులు ప్రజలను మరింత ఇబ్బంది పెట్టేవేనని ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు అంటున్నాయి. లా కమిషన్ చైర్మన్ తన ప్రతిపాదనలను ప్రభుత్వం ముందుంచుతూ కాశ్మీర్ నుండి కేరళ దాకా, పంజాబ్ నుండి ఈశాన్య రాష్ట్రాల దాకా ఉన్న దేశ భద్రతను, సమైక్యతను కాపాడాలంటే రాజద్రోహ చట్టం అవసరం అని చెప్పారు. అంటే రాజ్యాంగంలోని ఫెడరల్ విలువలను అమలు చేయడం కన్నా, రాజద్రోహ చట్టం అనే కత్తిని మెడపై వేలాడదీసి కేంద్రం పరిపాలన చేయాలని లా కమిషన్ చెప్పినట్లయింది. సుప్రీం కోర్టును కూడా మోడీ ప్రత్యర్థిగా చూస్తున్నట్లు కన్పిస్తుంది. 'మేము రాజ్యాంగానికి బద్ధులమై పరిపాలన చేస్తాం' అని అమెరికన్ కాంగ్రెస్‌లో మోడీ ఎంత నాటకీయతతో చెప్పినప్పటికీ దేశంలోని దర్యాప్తు సంస్థలను ఉపయోగించి, కేంద్ర ప్రభుత్వం తన అధికారాలను అడ్డగోలుగా వాడుకోవడమే మనకు కన్పిస్తుంది. ఆ ధోరణికి చట్టబద్ధత కల్పించడానికి లా కమిషన్ సిఫారసులు పనికొస్తాయి. వరవరరావు లాంటి వారు రాజద్రోహం నేరం కింద అరెస్టు అయ్యారు. సంఘ సేవకుడు స్టాన్‌స్వామి ఆ నేరం కింద అరెస్టయి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జైల్లోనే చనిపోయారు. ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ముప్పు తిప్పలు పెడుతోంది. రాజ్యాంగం ప్రకారం అక్కడి లెఫ్టినెంట్ గవర్నర్ రాష్ట్ర మంత్రి వర్గం మాట వినాలని సుప్రీంకోర్టు చెప్తే దాన్ని తలకిందులు చేస్తూ కేంద్రం ఒక ఆర్డినెన్సు తెచ్చింది. ఢిల్లీ ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలన్నీ తనకు పాదాక్రాంతం కావాలన్నదే మోడీ తపనగా కన్పిస్తుంది. అదీ మోడీ మార్కు ఫెడరలిజం.

'మేము రాజ్యాంగానికి బద్ధులమై పరిపాలన చేస్తాం' అని అమెరికన్ కాంగ్రెస్‌లో మోడీ ఎంత నాటకీయతతో చెప్పినప్పటికీ దేశంలోని దర్యాప్తు సంస్థలను ఉపయోగించి, కేంద్ర ప్రభుత్వం తన అధికారాలను అడ్డగోలుగా వాడుకోవడమే మనకు కన్పిస్తుంది. ఆ ధోరణికి చట్టబద్ధత కల్పించడానికి లా కమిషన్ సిఫారసులు పనికొస్తాయి. వరవరరావు లాంటి వారు రాజద్రోహం నేరం కింద అరెస్టు అయ్యారు. సంఘ సేవకుడు స్టాన్‌స్వామి ఆ నేరం కింద అరెస్టయి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జైల్లోనే చనిపోయారు. ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ముప్పు తిప్పలు పెడుతోంది.

మోడీ మత సామరస్యం గురించి అమెరికా కాంగ్రెస్‌లో గొప్పలు చెప్పుకోగా, అదే సమయంలో ఇక్కడ ఉత్తరాఖండ్‌లో ఒక పట్టణం నుండి ముస్లింలను ఆసాంతంగా తరిమేసే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఉత్తర కాశీ జిల్లాలోని పురోలా పట్టణం నుండి ముస్లింలను తరిమేయడానికి "దేవభూమి రక్ష అభియాన్" అనే సంస్థను ఏర్పాటు చేశారు. ఉత్తర కాశీ హిందువుల పవిత్ర స్థలం కనుక అక్కడ ఇతరులు ఉండరాదని ఆ సంస్థ వాదననేది స్పష్టంగానే అర్థమవుతోంది. ఆ నేపథ్యంలో 15 ఏళ్ల హిందూ బాలికను ఎత్తుకెళ్లడానికి ఇద్దరు యువకులు ప్రయత్నించారని పోలీస్ స్టేషన్‌లో ఒక ఫిర్యాదు నమోదైంది. వెంటనే పట్టణంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఫిర్యాదులో నిందితులుగా పేర్కొన్న ఉబైద్, జితేంద్ర సైనీలను పోలీసులు అరెస్టు చేశారు. నిందితులను అరెస్టు చేసిన తర్వాత కూడా దేవభూమి రక్ష అభియాన్ కార్యకర్తలు చాలా మంది ముస్లింలను పట్టణం నుండి బలవంతంగా పంపించేశారు. 82 ఏళ్ల ధరమ్ సింగ్ నేగి అనే లాయర్ తన షాపును కిరాయికి తీసుకొన్న ముస్లింలను ఖాళీ చేయించబోనని గట్టిగా నిలబడ్డారు. ధరమ్ సింగ్ నేగి మెత్తబడితే ఆ పట్టణంలోని ముస్లింలందరూ వ్యాపారాలను ఎత్తేసుకొని వలసబాట పట్టాల్సిందే. భారతదేశ పౌరులై ఉండి కూడా బర్మాను వదలి వచ్చిన రోహింగ్యా ల్లాంటి బతుకును వారు గడపవలసి ఉంటుంది. ఇదేపాటి లౌకికవాదమో మన ప్రధానే చెప్పాలి. ఇదిలా ఉండగా నిందితులైన వారి కుటుంబ సభ్యులు కావాలనే తమపై తప్పుడు ఫిర్యాదు చేశారని, ఫోన్ కాల్ రికార్డులను పరిశీలించిన పోలీసులకు ఫిర్యాదును ధృవపరిచే సమాచారం దొరకలేదని చెప్తున్నారు. ఒకవేళ నిందితులపై ఫిర్యాదు నిజమేనని రుజువైనా ఎవరో ఒక ముస్లిం యువకుడు తప్పు చేశాడని ఒక పట్టణం నుండి ముస్లింలందరూ వెళ్లిపోవాలని ఒత్తిడి తేవడం ఎంతవరకు సమంజసం. ఆ పట్టణంలోని ముస్లింలపై ఒత్తిడి ఏ స్థాయిలో ఉందంటే ఉత్తర కాశీ ప్రాంతపు బిజెపి మైనారిటీ మోర్చా అధ్యక్షుడు మహ్మద్ జాహిద్ కూడా డెహ్రాడూన్‌కు పారిపోయాడు. దేశంలో తన పార్టీకి చెందిన వారి వల్లే ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురవుతుండగా అమెరికా కాంగ్రెస్‌లో ప్రధాని తమ లౌకిక, ప్రజాస్వామ్య విలువలపై చేసిన ప్రసంగాన్ని ఏమనాలో ప్రజలే చెప్పాలి.

/ వ్యాసకర్త ప్రజాశక్తి పూర్వ సంపాదకులు /

★

'స్వచ్ఛ సర్వేక్షణ్' మొదటి ర్యాంకు మనకెందుకు రాదు?

విమర్శ

పి. వెంకటరెడ్డి

దేశంలోకెల్లా పరిశుభ్రమైన నగరం అవార్డును ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ గత ఐదేళ్లుగా వరుసగా అందుకుంటోంది. ఇండోర్ సిటీకి ఇదెలా సాధ్యమైంది? విశాఖ నగరానికి ఎందుకు సాధ్యం కాలేదు. కారణాలు ఏమిటి? ఎప్పుడూ మూడు, పది, ఏడు ర్యాంకుల మధ్యే దోబూచులాట ఎందుకు? అక్కడా, ఇక్కడా, ఎక్కడైనా ఖాళీ స్థలాల్లో, రోడ్ల పక్కన, కాలువల్లో, మురికి కుంటల్లో చెత్త కనబడుతుంటుంది. దేశవ్యాప్తంగా అదే పరిస్థితి. మరి ఇండోర్‌లో ఎలా సాధ్యమైంది? మనకెందుకు సాధ్యపడలేదు? ఒకసారి ఆలోచించాలి.

2015లో 'స్వచ్ఛ భారత్ అభియాన్'లో భాగంగా అవార్డులు, రివార్డులు, ర్యాంకుల కోసం 'స్వచ్ఛ సర్వేక్షణ్'ను ఏర్పాటు చేశారు. భారతదేశంలోకెల్లా పరిశుభ్రమైన నగరంగా తయారయ్యే అవకాశం, ఆవశ్యకత ఉన్నాయని ఇండోర్ ప్రజలు భావించారు. మొదటి స్థానానికి రావాలన్న లక్ష్యాన్ని ఇండోర్ ప్రజలు ఏర్పాటు చేసుకున్నారు. అందుకే అది సాధ్యమైంది. ఇండోర్ కార్పొరేషన్‌కి మన మహా విశాఖ నగరపాలక సంస్థ (జివిఎంసి) కు మధ్య కొన్ని పోలికలు, వ్యత్యాసాలు పరిశీలిద్దాం. విస్తీర్ణంలో గాని, జనాభాలో గాని, చెత్త సేకరణ గానీ చాలా సారూప్యత ఉన్నది. ఇండోర్ విస్తీర్ణం 525 చదరపు కిలోమీటర్లు. జివిఎంసి విస్తీర్ణం 625 చ.కి.మీటర్లు. ఇండోర్ జనాభా 20 లక్షల 16 వేల 713 మంది. జివిఎంసి జనాభా 24 లక్షలు. ఇండోర్‌లో చెత్త సేకరణ రోజుకి 1115 మెట్రిక్ టన్నులు. జివిఎంసిలో రోజుకు 1200 మెట్రిక్ టన్నులు. కానీ సిబ్బంది ఇండోర్‌లో 15,000 మంది. జివిఎంసిలో మాత్రం కేవలం 3,740 మంది వున్నారు. ఒకటవ ర్యాంకు తెచ్చుకోవడం కోసం ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ 5 సంవత్సరాలకు ప్రణాళిక వేసింది. 5 సంవత్సరాలు కష్టపడింది. భారతదేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా చేసుకునే అవకాశం, ఆవశ్యకత తమకు ఉన్నాయని ఇండోర్ ప్రజలు భావించారు. మొదటి స్థానంలోకి రావాలన్న పట్టుదలతో ఐదు దశలుగా పనిచేశారు.

ఇండోర్ విస్తీర్ణం 525 చదరపు కిలోమీటర్లు. జివిఎంసి విస్తీర్ణం 625 చ.కి.మీటర్లు. ఇండోర్ జనాభా 20 లక్షల 16 వేల 713 మంది. జివిఎంసి జనాభా 24 లక్షలు. ఇండోర్‌లో చెత్త సేకరణ రోజుకి 1115 మెట్రిక్ టన్నులు. జివిఎంసిలో రోజుకు 1200 మెట్రిక్ టన్నులు. కానీ సిబ్బంది ఇండోర్‌లో 15,000 మంది. జివిఎంసిలో మాత్రం కేవలం 3,740 మంది వున్నారు. ఒకటవ ర్యాంకు తెచ్చుకోవడం కోసం ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ 5 సంవత్సరాలకు ప్రణాళిక వేసింది. 5 సంవత్సరాలు కష్టపడింది. భారతదేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా చేసుకునే అవకాశం, ఆవశ్యకత తమకు ఉన్నాయని ఇండోర్ ప్రజలు భావించారు. మొదటి స్థానంలోకి రావాలన్న పట్టుదలతో ఐదు దశలుగా పనిచేశారు.

1. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (మౌలిక సదుపాయాలు), 2. ప్రజల్ని, రాజకీయ నాయకుల్ని, అధికారులను చైతన్యపరచడం. 3. రెడ్యూస్, రీసైకిల్, రీయూజ్ (వినియోగం తగ్గించడం, పునరుత్పత్తి, మరలా ఉపయోగించడం), 4. వేస్ట్‌ను తడి, పొడి చెత్తగా విభజించడం. 5. సీవర్ కనెక్షన్ (మురికి నీటి శుద్ధి). ఇందులో రెండు విషయాలు స్పష్టంగా కనిపిస్తాయి. జివిఎంసిలో పి.పి.పి అమలు చేస్తారు. అంటే పబ్లిక్కు, ప్రైవేటు, పార్టనర్ షిప్ (భాగస్వామ్యం). కానీ ఇండోర్‌లో ప్రభుత్వం, ప్రజల భాగస్వామ్యం వుంది. అక్కడ ప్రభుత్వానికి కృతనిశ్చయం, లక్ష్యం ఉంది. ప్రజలు, అధికారులు, నాయకులను చైతన్య పరచడం, భాగస్వాములను చేయడం. ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ మొదట యూజర్ చార్జీలు వేయలేదు.

మొదటి దశలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించింది. 11,000 మంది కార్మికులను కొత్తగా చేర్చుకున్నారు. దీనిలో కొంతమందిని ప్రభుత్వం ద్వారా, మరి కొంతమందిని కాంట్రాక్టు ద్వారా నియమించింది. కార్మికులకు సరిపడా పనిముట్లు, సేఫ్టీ ఇచ్చింది. పని వేళలు నిర్ణయించింది. పిన్ పాయింట్ పెట్టింది.

రెండవ దశలో ప్రజల్ని, అధికారుల్ని, రాజకీయ నాయకులను మొదట చైతన్యపరిచింది. 'తడి - పొడి చెత్తగా వేరు చేయకపోతే చెత్తను తీసుకెళ్లబోము' అని చెప్పారు. 'ఇదంతా మనకోసమే కదా' అని ప్రజలు కూడా రెండు డబ్బాలు తీసుకొని చెత్తను పొడి - తడి చెత్త గా చేశారు.

మూడవ దశలో ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, తిరిగి ఉపయోగించు, వివిధ రకాలుగా వేరు చేయాలన్నారు. ఉదాహరణకు - ఒకే ప్లాస్టిక్ కవర్‌ని తిరిగి ఉపయోగించండి. మరొకటి కొనుక్కునే కన్నా ఆ కవర్నే బ్యాగులో పెట్టుకుని లేదా సైకిల్ లేదా బైకులో పెట్టుకొని మరలా ఉపయోగించండి. వాడిన ఐస్‌క్రీమ్ బాక్సులనే సరుకులు నిల్వ చేసుకునే బాక్సులుగా వాడుకోండి-అన్నారు. మిగతా చెత్తను పేపర్, అట్టలు, ప్లాస్టిక్ కవర్లు, గ్లాస్, ఇనుము, మెడికల్, ప్రమాదకర చెత్త, డబ్బాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు తదితరాలుగా విభజించారు.

నాల్గవ దశలో చెత్తను ముఖ్యంగా కిచెన్ చెత్త, టీ పొడి మొదలగు వాటిని మొక్కలకు, చెట్లకు ఎరువుగా వాడమన్నారు. ఇళ్లలోనే చేయమన్నారు. ప్రజల్లో కూడా సానుకూల స్పందన వచ్చింది.

ఐదవ దశలో మురికి కాలువలు నదుల్లోనూ, కాలువల్లో కలిసే పాయింట్లను గుర్తించింది. ప్రాసెస్ చేసి కలిసేలా చేసింది. అలాగే పరిశ్రమలు కూడా ట్రీట్‌మెంట్ చేసి పంపే లాగా, కాలువలను శుభ్రంగా ఉండేటట్టు చేశారు. మురికి కాలువల నీరు నదుల్లో గాని, వాటర్ బాడీస్‌లో గాని కలవకుండా, ఒకవేళ కలిసినా ప్రాసెస్ చేసి కలిసేలాగా జాగ్రత్త తీసుకున్నారు. ఉదాహరణకు నాళాలు, డ్రైనేజీ సిస్టమ్‌లో వాటి ఎండ్ పాయింట్స్ ఎక్కడున్నాయి? ఫ్యాక్టరీల నుండి వచ్చే మలినాలు, వ్యర్థాలు ఎక్కడ కలుస్తున్నాయి? వాటిని ఏ విధంగా శుద్ధి చేస్తున్నారు? ఏ విధంగా ట్రీట్‌మెంట్ చేస్తున్నారు? సర్వే చేసి నదులు, కాలువలను శుభ్రంగా ఉంచే ప్రయత్నం చేశారు. ఇన్ని దశలను కచ్చితంగా అమలు చేసిన తర్వాత ఇండోర్ సిటీ నంబర్ వన్ పరిశుభ్రమైన నగరం స్థానానికి చేరుకుంది. ఇదంతా ఒక ఎత్తైతే ఈ చెత్తనంతా ప్రాసెస్ చేసి ప్రొడక్ట్ కింద మార్చి అమ్మారు. ఏకంగా రూ. ఒక కోటి 50 లక్షలు వచ్చింది. తడి-పొడి చెత్తను ఆరు రకాలుగా విభజిస్తున్నారు. మార్కెట్లో అమ్ముతున్నారు. దీనిలోనే ప్రభుత్వం, ప్రజల ప్రత్యేకత తెలుస్తోంది. ఇంత పెద్ద కర్తవ్యం పూర్తి చేయడానికి ఇండోర్ మున్సిపాలిటీకి కొంత ఖర్చు అవుతుంది. ఏరియాను బట్టి కలెక్షన్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. ఒక్కో ప్రాంతానికి ఒక్కో రేటు. ఆదాయాన్ని బట్టి, కాలనీల వారీగా రూ. 60, రూ. 90, రూ. 150గా నిర్ణయించారు. దీనివల్ల సంవత్సరానికి ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్‌కి రూ. 240 కోట్ల ఆదాయం వస్తుంది. ఒక ప్రైవేట్ సంస్థ (నెప్రా) రూ. 43 కోట్ల ఖర్చుతో నాలుగున్నర ఎకరాల్లో రీసైక్లింగ్ యూనిట్ పెట్టింది. వీటన్నిటినీ అన్ని దశలలో కచ్చితంగా అమలు చేసిన తర్వాతే పరిశుభ్రతలో నంబర్ వన్‌గా దేశంలో వరుసగా 5 సంవత్సరాల పాటు ర్యాంకు వచ్చింది.

జి.వి.ఎం.సి. కి మాత్రం డబ్బు ఖర్చు అవకూడదు. గాదెలో గింజలు గాదె లోనే ఉండాలి. కానీ బిడ్డ గారయకాయ లాగా ఉండాలంటే ఎలా? సిబ్బందిని పెంచరు. పనిముట్లు, సేఫ్టీ పరికరాలు ఇవ్వరు. మైక్రో పాకెట్ సిస్టమ్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, పిన్ పాయింట్ సిస్టమ్‌లు అన్నీ ఉన్నాయి. కానీ అధికారులు, పాలకవర్గం వాటి జోలికి వెళ్ళరు. వాతావరణం, నీరు, భూమి, సముద్రం, శబ్ద కాలుష్యాలు, ప్రజల ఆరోగ్యం ఎవ్వరికీ పట్టదు. ర్యాంకులు రమ్మంటే ఎలా వస్తాయి?

(వ్యాసకర్త జి.వి.ఎం.సి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు (సిఐటియు))

★

జనవాక్యం

బిజెపి - చీలిక తంత్రం

అధికార రాజకీయాలు కూడా సినిమా డైలాగుల స్థాయిలో మాట్లాడడానికి అనువుగా తయారయ్యాయి. నిన్న మహారాష్ట్రలో అజిత్ పవార్, ఆయన చీల్చిన ఎన్‌సిపి పార్టీకి చెందిన తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 2019లో ప్రజలు తీర్పు ఇచ్చిన పిమ్మట నాలుగేళ్లలో మహారాష్ట్రలో ఏర్పడిన మూడు ప్రత్యర్థి ప్రభుత్వాల మంత్రి వర్గాల్లోనూ అజిత్ పవార్ డిప్యూటీ సీఎంగా మూడు ప్రమాణ స్వీకారాల ద్వారా కొనసాగడం ఆధునిక రాజకీయ స్థితికి దర్పణం. గోడ దూకుళ్లను పై లెవెల్‌కి తీసుకెళ్లిన ఘట్టం. మొదట స్నేహం చేసిన బిజెపిని దూరం పెట్టి, అంతదాకా ప్రత్యర్థిగా ఉన్న ఎన్‌సిపితో శివసేన చేతులు కలిపింది. అప్పుడు ఎన్‌సిపి నుండి అజిత్ పవార్ బిజెపి తో చేతులు కలిపి కొన్ని రోజుల ప్రభుత్వం ఏర్పడడానికి సహకరించాడు. తర్వాత శివసేన ప్రభుత్వంలోకి వచ్చినా డిప్యూటీ సీఎంగా కొనసాగాడు. ఇక బిజెపి వరసగా, తొలుత శివసేనని, ఇప్పుడు ఎన్‌సిపి ని నిట్టనిలువునా చీల్చి తన అధికారం కొనసాగిస్తున్నది. ఈ చీల్చివేతలు ప్రజాస్వామ్య సంప్రదాయానికి కూల్చివేతలు. నేతల, పార్టీల ఎత్తులూ పై ఎత్తులూ ఎలా ఉన్నా చిత్తయ్యేది ప్రజాభిప్రాయం. ఎన్నికల యజ్ఞాన్ని ప్రహసనంగా మార్చే ధోరణికి అడ్డుకట్ట పడాలి. అది ప్రజల చైతన్యంతోనే సాధ్యం.

- డా. డి.వి.జి. శంకరరావు,
మాజీ ఎంపీ, పార్వతీపురం.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

శరవేగంగా అంబేద్కర్ స్మృతి వనం పనులు

- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశం గర్వించదగ్గ స్మృతుల్లో ఒకటైన డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళిగా రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ నగరం నడిబొడ్డున 20 ఎకరాల్లో చేపట్టిన స్మృతివనం నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం అంబేద్కర్ స్మృతివనం నిర్మాణ పనులను సాంఘిక సంక్షేమశాఖ మంత్రి, విగ్రహ నిర్మాణ కమిటీ ఛైర్మన్ మేరుగ నాగార్జునతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారతదేశంలో సమాజం సమానత్వం దిశగా వడివడిగా అడుగులు వేయడానికి అంబేద్కర్ కారణమన్నారు. దేశంలో ప్రజాస్వామ్య పాలనకు బీజం వేసింది ఆయనేనని తెలిపారు. దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ స్మృతి వనంలో అంతర్జాతీయ స్థాయి రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రక్షణ నిధి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎంపి నందిగం సురేష్, సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ విజయ కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వర్కరుకు నాయకుల పరామర్శ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపి నాయకుల వేధింపులకు గురై ఆత్మహత్యాయత్నం చేసుకున్న అంగన్‌వాడీ వర్కర్ అన్నపూర్ణను ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ తదితరులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా సుబ్బరావమ్మ మాట్లాడుతూ.. పామర్రు ప్రాజెక్టులోని గురివిందగుంప గ్రామంలో తమ బంధువులకు ఉద్యోగం ఇప్పించుకోవాలనే ఉద్దేశంతోనే అన్నపూర్ణపై వైసిపి నాయకులు వేమూరి మోహన్, సత్యనారాయణ, దారంజోపిబాబు, పామర్రు సిడిపిఒ తప్పుడు ఆరోపణలు చేసి బలవంతంగా లేఖ రాయించారని తెలిపారు. వీటికితోడు అధికారులు కూడా ప్రతి చిన్న విషయానికీ మెమోలు ఇచ్చి వేధింపులకు దిగారని అన్నారు. దీంతో అన్నపూర్ణ భయభ్రాంతులకు గురై ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించినట్లు తెలిపారు. వెంటనే వైసిపి నాయకులు, సిడిపిఒను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ప్రశ్నార్థకంగా 'పోలవరం'

- మాజీ మంత్రి దేవినేని ఉమా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోలవరం ప్రాజెక్టు నిలిచిపోవడానికి జగన్ మూర్ఖత్వం, అహంభావమే కారణమని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. కమీషన్ల కక్కుర్తి, అసమర్థతతో పోలవరాన్ని ప్రశ్నార్థకంగా మార్చిన ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతారని విమర్శించారు. టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. టిడిపి ప్రభుత్వం సమర్థవంతంగా పోలవరాన్ని నిర్మిస్తే.. జగన్ దాని నిర్మాణం కలగానే మిగిలే దుస్థితికి తెచ్చారన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్నప్పుడు నిర్వాసితులకు అందాల్సిన సాయాన్ని అప్పటి కాంగ్రెస్ దళారులు తినేశారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టులో విద్యుత్ ప్రాజెక్టు కొట్టేయడానికి జగన్ నిర్మాణ సంస్థ ప్రతినిధులతో బేరసారాలు ఆడారని ఆరోపించారు. ఆర్అండ్ఆర్‌కి సంబంధించి నిర్వాసితులకు ఇళ్ల నిర్మాణం జరుగుతోందని, డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తయిందని, ఎర్త్‌కమ్ రాక్‌ఫిల్ డ్యామ్ పనులు మొదలెడతామని జగన్ తొలిసారి సమీక్ష చేసినప్పుడు అధికారులు చెప్పారని తెలిపారు. ఆనాడు అధికారులు చెప్పినదానికి తలూపిన జగన్, తాడేపల్లి వచ్చి పనులు చేస్తున్న సంస్థల్ని తొలగిస్తున్నట్లు ప్రకటించారని తెలిపారు. దీనిని పోలవరం ప్రాజెక్టు ఆథారిటీ (పిపిఎ) తీవ్రంగా ఖండించిందని వివరించారు.

సిపిఆర్‌పై అవగాహన తప్పనిసరి

- ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కోవిడ్ తర్వాత ఎక్కువగా గుండెజబ్బుల సమస్యలు వెలుగులోకి వస్తున్నందున, ప్రథమ చికిత్స అయిన సిపిఆర్‌పై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు తెలిపారు. బుధవారం విద్యాధరపురంలోని ఆర్‌టిసి ట్రైనింగ్ అకాడమీలో అపోలో హాస్పిటల్స్ సహకారంతో గుండెజబ్బులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్‌కు చెందిన గుండె వైద్య నిపుణులు డాక్టర్ రాజేష్, డాక్టర్ సుధ అత్యవసర ప్రాణ రక్షణ పద్ధతులను వివరించారు. సిపిఆర్ గురించి వివరించారు. గుండె స్తంభించినప్పుడు ఈ సిపిఆర్‌తో ప్రాణాలను కాపాడుకోవచ్చని వారు తెలిపారు. ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ.. ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా ఆర్‌టిసి పనిచేస్తోందని, డ్రైవర్లు విధినిర్వహణలో వున్నపుడు ఎక్కువ మంది గుండెపోటుకు గురవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎపిఎస్‌ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కెఎస్ బ్రహ్మానందరెడ్డి, ఎ కోటేశ్వరరావు, గోపినాథ్‌రెడ్డి, ఎఫ్ఎ సిఎఒ రాఘవరెడ్డి, అధికారులు సామ్రాజ్యం, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పల్నాడులో దారుణం

- ఆస్తి తగాదాలతో కుటుంబం హత్య

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ (పల్నాడు జిల్లా)

ఆస్తి తగాదాల నేపథ్యంలో కుటుంబాన్నే మట్టుబెట్టిన దారుణ సంఘటన పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం ధూళిపాళ్లలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన షేక్ రహిమూన్ (65) భర్త నాలుగేళ్ల కిందట మృతి చెందగా, పెద్ద కుమారుడు అనారోగ్యంతో రెండేళ్ల క్రితం మరణించారు. దీంతో, రెండో కుమారుడు రెహమాన్ (38), కుమార్తె మాలింబి (35)తో కలిసి నివాసముంటున్నారు. వీరి వద్ద సమీప బంధువు షేక్ కాశీం కొంత నగదు అప్పుగా తీసుకున్నారు. బాకీ తీర్చాలని రహిమూన్ ఒత్తిడి చేయడంతో రెండు రోజుల కిందట వివాదమైంది. అయితే, వారికి వారసత్వంగా వచ్చిన రెండెకరాల భూమికి సంబంధించి షేక్ కాశీంతో గతంలో తగాదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆమె కుటుంబాన్ని అంతం చేస్తే అప్పు మాఫీ కావడంతోపాటు వివాదంలో ఉన్న రెండెకరాల పొలమూ తమకే వస్తుందని భావించిన నిందితుడు తన కుమారుడితో కలిసి రహిమూన్ ఇంటికి వెళ్లి, ఆమెను కత్తితో గొంతు కోసి చంపేశాడు. ఆమె కుమార్తె మాలింబిని కత్తితో విచక్షణారహితంగా దాడి హత్య చేశాడు. అనంతరం సత్తెనపల్లి వెళ్లి రెహమాన్‌కు ఫోన్ చేసి ఈద్గా వద్దకు పిలిచి హతమార్చాడు. మృతదేహాన్ని గోనెసంచిలో కుక్కి అక్కడే పడేశాడు. ఘటనా స్థలాలను డిఎస్‌పి బి.ఆదినారాయణ, రూరల్ సిఐ చిట్టెం కోటేశ్వరరావు, రూరల్ ఎస్ఐ ఎ.బాలకృష్ణ పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No.549/2018

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
చీఫ్ మేనేజర్, గుంటూరు ... వాది

మరియు

చింతకుంట్ల వెంకట రెడ్డి, తండ్రి. పున్నా రెడ్డి, డోర్ నెం.1-22, రామాలయం వీధి, భీమవరం, వాత్సవాయి మండలం, కృష్ణా జిల్లా. ... ప్రతివాది

పై దావాలో ప్రతివాదికి నోటీసు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చి యున్నారు. కావున పైన ఉదహరించిన ప్రతివాది **ది.26.07.2023 వ తేది ఉదయం 10-30 గంటలకు** పై కోర్టువారి ఎదుట హాజరు అయి తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల వారి పరోక్షమున విచారించి తీర్మానించబడును.

ఎమ్.ఎస్.ఖలీద్, వి. కృష్ణానంద్,
వాది తరపు అడ్వకేట్స్, గుంటూరు.

అమెరికా ఆంక్షలను తిరస్కరించాలి

- డాలర్‌పై ఆధారపడడాన్ని తగ్గించుకోవాలి
- మెర్క్యూసర్ శిఖరాగ్ర సదస్సులో బొలీవియా అధ్యక్షుడు అర్సె పిలుపు

మెర్క్యూసర్ శిఖరాగ్ర సదస్సులో బొలీవియా నేత లూయిస్ ఆల్బర్టో అర్సె కెటాకొరా

ప్యూర్టో ఇగువాజు (అర్జెంటీనా): అమెరికా ఫైనాన్షియల్ వ్యవస్థ విధించే ఆంక్షలను తిరస్కరించాలని, డాలర్‌పై ఆధారపడడాన్ని తగ్గించుకోవాలని దక్షిణ అమెరికా కామన్ మార్కెట్ (మెర్క్యూసర్)ను బొలీవియా అధ్యక్షుడు లూయిస్ ఆల్బర్టో అర్సె కెటాకొరా కోరారు. లాటిన్ అమెరికా విదేశీ వాణిజ్యంలో డాలర్‌కు బదులు స్థానిక కరెన్సీని ఎక్కువగా వాడాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారీ విధానం వ్యవస్థాగత సంక్షోభంలో పడిందని, ఈ పరిస్థితుల్లో మనం ప్రత్యామ్నాయ మెకానిజాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరమెంతైనా ఉందని అన్నారు. మంగళవారం నాడిక్కడ జరిగిన మెర్క్యూసర్ అండ్ అసోసియేషన్ ఆఫ్ స్టేట్స్ 62వ శిఖరాగ్ర సదస్సులో అర్సె కెటాకొరా మాట్లాడుతూ, వాణిజ్యం, పెట్టుబడుల రంగాల్లో డాలర్‌కు ప్రత్యామ్నాయాలను ఆలోచించాలని అన్నారు. అంతర్జాతీయంగా కీలక పాత్ర పోషిస్తున్న చైనా వంటి దేశాలతో వ్యూహాత్మక మైత్రిని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. నూతన ప్రపంచ వ్యవస్థ ను నిర్మించేందుకు యురేసియన్, ఆసియన్, బ్రిక్స్ కూటమి వంటి సంస్థల ద్వారా జరుగుతున్న కృషికి మన వంతు తోడ్పాటునందించాలని ఆయన మెర్క్యూసర్‌ను కోరారు.

బిసి బిల్లుకు మద్దతు తెలపండి

- సిఎం వైఎస్ జగన్‌కు బిసి సంఘం ప్రతినిధులు వినతి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్‌లో బిసి బిల్లుకు మద్దతు తెలపాల ని, రాష్ట్ర రాజధానిలో బిసి భవన్ నిర్మాణం కోసం పది ఎకరాల స్థలం కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని బిసి సంఘం ప్రతినిధులు కోరారు. బుధవారం ఈ మేరకు సిఎం జగన్‌కు వినతి పత్రం అందజేశారు. వచ్చే వర్షాకాలపు పార్లమెంటు సమావేశాల్లో బిసి బిల్లు పెట్టి బిసిలకు 50 శాతం రిజర్వేషన్లకు మద్దతు తెలపాలని సిఎం జగన్‌ను కోరగా, అందుకు ఆయన స్పందిస్తూ గతంలో బిసిల కోసం పార్లమెంట్‌లో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టామని, బిసి బిల్లుకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. రాజధానిలో బిసి భవన్ నిర్మాణం కోసం పది ఎకరాల స్థలం కేటాయించాలని కోరాగా, అందుకు సిఎం జగన్ సానుకూలత వ్యక్తం చేశారని బిసి సంఘం ప్రతినిధులు తెలిపారు. సిఎంని కలిసిన వారిలో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పాటు ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. మారేష్, జబ్బల శ్రీనివాస్, బత్తుల వెంకటరమణ, బత్తుల హరిప్రసాద్, కర్రి వేణుమాధవ్ తదితర బిసి సంఘం నేతలు ఉన్నారు.

అపెక్స్ ల్యాబ్స్ నుంచి ఓవాపెక్స్ మాత్రలు

హైదరాబాద్ : పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, స్త్రీలలో సంతానలేమి సమస్యలకు సంబంధించి అద్భుత పురోగతిగా భావిస్తున్న ఓవాపెక్స్ టాబ్లెట్లను ఆవిష్కరించినట్లు అపెక్స్ లాబొరేటరీస్ హెర్బల్ డివిజన్ ప్రకటించింది. బుధవారం హైదరాబాద్‌లో వీటిని విడుదల చేసింది. ఓవాపెక్స్ అనేది పిసిఒఎస్‌తో, వంధత్వంతో బాధపడుతున్న స్త్రీలలో వ్యాధి భారాన్ని తగ్గించడానికి ప్రత్యేకంగా రూపొందించబడిన ఔషధ ఉత్పత్తి ఫార్ములా అని జిఎంసి అపెక్స్ ల్యాబ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ వి సుభాషిణి అన్నారు. వైద్యులు పిసిఒఎస్ వంధ్యత్వానికి సంబంధించిన అంతర్లీన హార్మోన్ల అసమతుల్యతలను పరిష్కరించడం కోసం ప్రత్యేకంగా తయారు చేయబడిందన్నారు.

ఆర్-5 జోన్‌లో ఇళ్లకు సుప్రీం అనుమతిచ్చిందా?

- స్పష్టత ఇవ్వాలని రాష్ట్రానికి హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

రాజధాని అమరావతిలో ఇతర ప్రాంతాల వారికి ఆర్-5 జోన్‌లో ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకా? ఇళ్ల నిర్మాణాలకా? ఏ మేరకు సుప్రీంకోర్టు అనుమతిచ్చిందో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. అక్కడ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నదీ, లేనిదీ కూడా వివరించాలని కోరింది. ఈ మేరకు జస్టిస్ యు దుర్గాప్రసాద్‌రావు, జస్టిస్ వెంకట జ్యోతిర్మయితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం నోటీసులు జారీ చేసింది. వ్యక్తిగత ప్రతివాదిగా ఉన్న మున్సిపల్‌శాఖ ముఖ్య కార్యదర్శి వై శ్రీలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కేంద్ర గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ సెక్రటరీ, రాష్ట్ర మున్సిపల్ ముఖ్య కార్యదర్శి, సిఆర్‌డిఎ, ఇతర ప్రతివాదులకు నోటీసులు ఇచ్చింది. ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణాలను సవాల్ చేస్తూ పలు రైతు సంక్షేమ సంఘాలు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను ఈ నెల 11కు వాయిదా వేసింది. ఆర్-5 జోన్ ఏర్పాటు, కలెక్టర్లకు భూ బదలాయింపు, పేదలకు సెంటు భూమి కేటాయింపు ఉత్తర్వులను సవాల్ చేస్తూ నీరుకొండ, కురగల్లు రైతు సంక్షేమ సంఘం కార్యదర్శి జె శ్రీధర్‌బాబు, దొండపాడు, పిచికలపాలెం రైతుల సంక్షేమ సంఘం కార్యదర్శి శంకరరావు, ఇతర రైతుల సంక్షేమ సంఘాలు హైకోర్టులో సవాల్ చేశాయి. నవరత్నాల పథకం కింద సిఆర్‌డిఎలో భూమిని ఇతరులకు కేటాయించడం అన్యాయమని వారి వాదన. రాజధాని అభివృద్ధి ప్రణాళికను మార్పు చేయడం చట్ట వ్యతిరేకమని ప్రకటించాలని కోరారు. జగనన్న ఇళ్ల పథకం ఫైళ్లను పరిశీలించాలని కోర్టును కోరారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం.. సిఆర్‌డిఎ యాక్ట్‌ను సవరిస్తూ ఆర్-5 జోన్ ఏర్పాటును సవాల్ చేసిన పిటిషన్‌ను సిజె బెంచ్ విచారిస్తోందని తెలిపింది.

ఎబి పిటిషన్‌పై నేడు నిర్ణయం

ఆర్జిత సెలవులపై 41 రోజులు విదేశాలకు వెళ్లేందుకు అనుమతివ్వాలని కోరుతూ సీనియర్ ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌పై హైకోర్టు గురువారం తన నిర్ణయాన్ని వెల్లడించనుంది. అనుమతి నిరాకరిస్తూ సిఎస్ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేసిన పిటిషన్‌ను బుధవారం జస్టిస్ జి రామకృష్ణ ప్రసాద్ విచారణ పూర్తి చేశారు. అభియోగాలు మాత్రమే పిటిషనర్‌పై ఉన్నాయని, విదేశాలు వెళ్లేందుకు అనుమతివ్వాలని ఆయన తరఫున సీనియర్ న్యాయవాది ఆదినారాయణరావు వాదించారు.

ఆరోగ్యశాఖలో విప్లవాత్మక సంస్కరణలు

- ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు నివాస్
- మహారాష్ట్ర బృందంతో భేటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్యశాఖలో విప్లవాత్మక సంస్కరణలు జరుగుతున్నాయని ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు జె నివాస్ తెలిపారు. వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబును మహారాష్ట్ర ఆరోగ్యశాఖ బృందం మంగళగిరిలో ఎపిఐఐసి భవన్‌లో బుధవారం కలిసింది. అనంతరం ఆరోగ్యశాఖలో పథకాలను బృందానికి కమిషనరు నివాస్ వివరించారు. ప్రభుత్వాస్పత్రుల రూపురేఖలు మార్చేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం దేశానికే ఆదర్శం కానుందని నివాస్ పేర్కొన్నారు. దీనిద్వారా పల్లెల్లో ఇంటింటికీ వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. నాడు-నేడు కింద ప్రభుత్వాస్పత్రుల్లో రూ.16,855 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకానికి ఏటా రూ.3 వేలకోట్లు వెచ్చిస్తున్నట్లు పేర్కొన్నారు. ఖాళీ పోస్టులు ఉండకూడదని 49,639 పోస్టులను భర్తీ చేశామన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న కార్యక్రమాలు భేష్‌గా ఉన్నాయని, మహారాష్ట్ర బృందం అభినందించింది. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం, ఆరోగ్యశ్రీ అమలును తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో మహారాష్ట్ర బృందం పర్యటించనుంది. ఈ సమావేశంలో మహారాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ స్వప్నిల్ లాలె, జాయింట్ సెక్రటరీ అశోక్ అత్రం, డిప్యూటీ డైరెక్టర్ తరంగ్ తుషార్ సంజయ్ వారె, సివిల్ సర్జన్ దీప్‌చంద్ సోయం పాల్గొన్నారు.

బాప్టిజం ఘాట్ నిర్మాణంపై స్టే

ప్రజాశక్తి-అమరావతి

గుంటూరు జిల్లా మంగళగిరి కార్పొరేషన్ పరిధిలోని తెనాలి రోడ్‌లోని డొంక భూమిలో బాప్టిజం ఘాట్ నిర్మాణ చర్యలను నిలుపుదల చేయాలని హైకోర్టు మధ్యంతర స్టే ఆదేశాలిచ్చింది. సర్వే 138/2బిలోని రెవెన్యూ శాఖకు చెందిన డొంక భూమిలో అక్రమంగా బాప్టిజం ఘాట్ నిర్మించడాన్ని సవాల్ చేస్తూ ముప్పరాజు ప్రదీప్ ఇతరులు దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం జస్టిస్ ఎన్ జయసూర్య విచారించారు. నిర్మాణం వెనుక ప్రభుత్వ మద్దతు ఉందని పిటిషనర్ కె ఇంద్రనీల్‌బాబు వాదించారు. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన ప్రభుత్వం విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

రైతుల సొమ్ము దిగమింగుతున్న వైసిపి : టిడిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పంటల బీమా పరిహారం ముసుగులో రైతుల సొమ్మును వైసిపి వాళ్లే దిగమింగుతున్నారని మాజీ మంత్రి, టిడిపి నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. ఎకరా వరిపైరుకు రూ.32 పరిహారం ఇవ్వడం రైతుల్ని అవమానించడం కాదా? అని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు, వ్యవసాయం అంటే ముఖ్యమంత్రికి ఎంత ద్వేషమో నాలుగేళ్లలో అవలంభించిన విధానాలు, రైతులకు చేసిన అన్యాయం చూస్తే అర్థమవుతుందని విమర్శించారు.

సిఐపై ఏం చర్యలు తీసుకుంటారో చూద్దాం : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

కోర్టు అడ్వకేట్ కమిషనరుగా నియమితులైన న్యాయవాది ఉదయ్ సింహారెడ్డి, కోర్టు సిబ్బంది శివశంకర్‌పై హిందూపురం 1వ పిఎస్ సిఐ ఇస్మాయిల్ చేయి చేసుకోవడాన్ని హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. సిఐపై డిఐజి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి ఉందామని చెప్పింది. ఆగస్టు 16న జరిగే విచారణకు ఇస్మాయిల్ హాజరుకావాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈ మేరకు బుధవారం జస్టిస్ ఎవి శేషసాయి, జస్టిస్ ఆర్ రఘునందన్‌రావుతో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. గిరీష్ అనే వ్యక్తిని పోలీసులు అక్రమంగా నిర్బంధంలోకి తీసుకున్నారనే కేసులో హిందూపురం జూనియర్ సివిల్ జడ్జి విచారణ చేయాలని ఉదయ్‌సింహారెడ్డిని అడ్వకేట్ కమిషనర్‌గా నియమించారు. పోలీస్ స్టేషన్‌కు రెడ్డితోపాటు బెంచ్ క్లర్క్ శివశంకర్ గతేడాది అక్టోబరు 21న వెళ్లారు. గిరీష్ పిఎస్‌లో అక్రమ నిర్బంధంలో ఉంటే కోర్టుకు తీసుకువెళతామని వాళ్లు చెప్పారు. ఇందుకు నిరాకరించిన సిఐ ఇస్మాయిల్ వారిపై చేయి చేసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

నిట్ నం.06/టిఓ/2023-24, తేది: 03.07.2023

విజయవాడ, (ఆర్ అండ్ బి) డివిజన్‌లో 18 పనుల కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ ప్లాట్‌ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానించడమైనది. అంచనా విలువ: 18 పనుల కొరకు రూ.75.00 లక్షలు. టెండర్ రిసిప్ట్ కొరకు చివరి తేది : 11.07.2023 నుండి 26.07.2023, మ.3.30 గం. వరకు. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా.., **www.eprocurement.gov.in** లో చూడవచ్చును.

DIPRNo:10045/CL/ADVT/1/1/2021-22

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు,
(ఆర్ అండ్ బి) డివిజన్, విజయవాడ.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality

బ్రాంచి చిరునామా: 40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్ధ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. సెల్: 7625079119

Email: vijywada@canfinhomes.com. CIN:L85110KA1987PLC008699

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 (నెం. 54 యొక్క 2002) లోని సెక్షన్ 13 (2) క్రింద

వీరికి, **1. శ్రీమతి రాజేశ్వరి రాంపిల్ల** (అప్లికెంట్) ఫ్లాట్ నెం. ఎఫ్-8, పవన్ స్వర్ణశ్రీ టవర్స్, సితార థియేటర్ దగ్గర, విజయవాడ, ఎపి - 520012. **2) శ్రీ మోహన్ కృష్ణ రాంపిల్ల** (కో అప్లికెంట్), ఫ్లాట్ నెం. ఎఫ్-8, పవన్ స్వర్ణశ్రీ టవర్స్, సితార థియేటర్ దగ్గర, విజయవాడ, ఎపి - 520012. నెం.లు 1 & 2ల వారు అయిన మీరు మా శాఖనుండి గృహ & వ్యక్తిగత రుణాలను దిగువ ఆస్తులు తనఖా ఉంచి పొందియున్నారు. కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారికి నెం.లు 1 & 2 లవారు **రూ. 22,98,002/-** (అనుషంగిక ఖర్చులతో) బకాయి అయినవారు ది. 30/06/2023 నుండి తదుపరి భవిష్య వడ్డీని కాంట్రాక్టు రేటు ప్రకారం సదరు సొమ్ముపై చెల్లించవలసియున్నది.

తనఖా ఆస్తి యొక్క వివరములు:

షెడ్యూల్: ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, విద్యాధరపురం గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 19/7 వద్ద అవిభక్తవాటా 29.52 చ॥గ॥ల విస్తీర్ణంలో కలిపి మొత్తం 3100 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన పవన్ స్వర్ణశ్రీ టవర్స్ నందు ప్లింత్ ఏరియా 790 చ॥అ॥, కామన్ ఏరియా 20 చ॥అ॥లు, కార్ పార్కింగ్ ఏరియా 80 చ॥అ॥లు, స్కూటర్ పార్కింగ్ 20 చ॥అ॥లు విస్తీర్ణంతో నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 8. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు** : ఫ్లాట్ నెం. 14, **పడమర** : కారిడార్, **దక్షిణం** : శూన్యాకాశము, మరియు ఫ్లాట్ నెం. 7, **ఉత్తరం** : శూన్యాకాశము మరియు ఫ్లాట్ నెం. 9. **స్థలమునకు హద్దులు : తూర్పు** : నరసింహారావు మరియు ఇతరులకు చెందిన ఆస్తి, 30 అ॥ వెడల్పు గల మున్సిపల్ రోడ్డు, **పడమర** : బుచ్చియ్య గారి ఆస్తి, **దక్షిణం** : సితార థియేటర్, **ఉత్తరం** : ఆస్తిని ఆళ్ల వెంకట అప్పారెడ్డి గారు ఇతరులకు విక్రయించారు.

పైన తెలిపిన సదరు యాక్టు ప్రకారం, ఋణగ్రహీత ఆఖరిసారి తెలిపిన చిరునామా వద్ద దిగువ సంతకందారు ద్వారా ఈ నోటీసులు అతికింపచేసినారు. మీలో నెం. 1 & 2 లను సర్ఫేసి యాక్ట్, 2002లోని సెక్షన్ 13 (2) క్రింద రిజిస్టర్డ్ డిమాండ్ నోటీసు పంపడమైనది. కానీ రెండు నోటీసులు మీకు బట్వాడా కాకుండానే తిరిగి వచ్చినవి. కావున ఈ ప్రకటన ప్రచురించడమైనది. అయినప్పటికీ సదరు సెక్షన్‌లోని నిబంధనలను ఉల్లంఘించినందున మీ ఖాతాను ఎన్‌హెచ్‌బి సూచనలను అనుసరించి **తేది : 29-06-2023 న నిరర్థక ఆస్తులుగా** వర్గీకరించడమైనది. కావున ఇందుమూలముగా మీకు తెలుపడమేమనగా పైన తెలిపిన మొత్తమును, ది. 30/06/2023 నుండి ఒప్పంద రేటు ప్రకారం వడ్డీతో ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనట్లయితే సర్ఫేసి యాక్ట్ క్రింద పైన తెలిపిన సెక్యూరిటీ పై ఈ క్రింద సంతకందారు తగిన చర్యలు తీసుకొనుటకు ఉపక్రమించెదరు. ఇంకా తెలుపునది ఏమనగా ఋణగ్రహీత / హామీదారులు సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు గల కాలపరిమితి గురించి సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నందు గల నియమములు పరిశీలించవలసినదిగా కోరడమైనది.

తేది : 05-07-2023, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా
Celebrating 100 Years of Trust 1924

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, ఫస్ట్ ఫ్లోర్, ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.

ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన **ఇ-వేలం అమ్మకం ప్రకటన,** రుణదాతకు మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారిచే **03.11.2022** తేదీన నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే "ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాతథం" ప్రాతిపదికపై **తేది.17.08.2023** అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడునని **ఋణగ్రహీతలు / హామీదారులు / సహపూచీదారులు:** **(1) M/s.సుయతి ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున డైరెక్టర్స్: i) శ్రీమతి వైదేహి తెలపోలు (డైరెక్టర్), ii) శ్రీ పవన్ చరిత్ అఖిల్ తెలపోలు (డైరెక్టర్), చిరునామా:** నెం.6-3-688/10/23, 2వ అంతస్తు, దుర్గానగర్ కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500082, తెలంగాణ. ఇక్కడకూడా: ఫ్లాట్ నెం. 302, MCH నెం.8-3-977/2, క్రియేటివ్ సదన్, యల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500073, తెలంగాణ. **(2) శ్రీమతి వైదేహి తెలపోలు, భర్త: శ్రీ తెలపోలు రామ్‌ప్రసాద్, డైరెక్టర్: M/s.సుయతి ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్. (3) శ్రీ పవన్ చరిత్ అఖిల్ తెలపోలు, తండ్రి: శ్రీ తెలపోలు రామ్‌ప్రసాద్, డైరెక్టర్: M/s.సుయతి ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్. (4) శ్రీ తెలపోలు నిహార్, తండ్రి: శ్రీ తెలపోలు రామ్‌ప్రసాద్. నెం.2, నెం.3 & నెం.4 యొక్క చిరునామా:** నెం. 76-8-2-2, మానవా మందిర్ రోడ్డు, భవానీపురం, కామకోటినగర్, విజయవాడ-520012, ఆంధ్రప్రదేశ్. **(5) శ్రీ ధావల మధుసూధనరావు, తండ్రి: ధావల రామ సోమయాజులు, చిరునామా:** నెం.36-99-37/5, కంచరపాలెం, విశాఖపట్నం-530008, ఆంధ్రప్రదేశ్ నుంచి రుణదాత **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్ రాజ్‌భవన్ రోడ్డు** బ్రాంచి, **[ఫోన్: 040-23300548(G) / 040-23320642(BM) / 9849998635(BM) / 9676411180(ABM)] కు** బకాయిపడిన మొత్తం అగు **రూ.13,03,26,348.91/- (అక్షరాల పదమూడు కోట్ల మూడు లక్షల ఇరవైఆరు వేల మూడు వందల నలభై ఎనిమిది రూపాయలు మరియు తొంభై ఒకటి పైసలు మాత్రమే)** వివరములు ఈ క్రింది తెలుపబడిన విధముగా

స్వభావం & అకౌంట్ నెం.	బకాయిసొమ్ము	వడ్డీ తేదీ నుండి
PSTL A/c No. 3347001800019201	రూ. 2,66,35,908.82	01.07.2023
PSTL A/c No.3347001800019301	రూ. 9,64,98,435.09	07.06.2023
PSTL A/c No. 3347001800019401	రూ. 56,81,544.00	17.06.2023
OD A/c No.8127000100000201	రూ. 15,10,461.00	01.07.2023
మొత్తం	రూ. 13,03,26,348.91	

మరియు ఖర్చులు మొ॥ వాటితో సహా గల మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించ బడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు), గ్యారంటీదారుడు(లు) మరియు సహపూచీదారుడు(లు) లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తుల వివరములు

ఐటమ్ నెం.1: కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్, గన్నవరం, తోటపల్లి గ్రామము & పంచాయతీ, సమీప డి.నెం.5-73, ఆర్.యస్.నెం. 52/2A, 52/2B నందు **శ్రీ తెలపోలు రామ్‌ప్రసాద్ (చనిపోయినప్పటినుండి) తరపున చట్టబద్ధవారసులు 1) శ్రీ పవన్ చరిత్ అఖిల్ తెలపోలు, 2) శ్రీమతి వైదేహి తెలపోలు మరియు 3) శ్రీ తెలపోలు నిహార్ కు** చెందిన 10 ఎకరాల 33 సెంట్ల రెసిడెన్షియల్ ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి సరిహద్దులు: తూర్పు:** రోడ్డు; **దక్షిణం:** రోడ్డు; **పడమర:** మొక్కపాటి నిర్మలకుమారి మొ॥ యొక్క స్థలము; **ఉత్తరం:** యన్.లక్ష్మికుమారికి అమ్మిన స్థలము మొ॥. **అక్షాంశము: 16.648763, రేఖాంశము: 80.778136**

రిజర్వుధర: రూ.2,92,14,000/- (అక్షరాల రెండు కోట్ల తొంభై రెండు లక్షల పద్నాలుగు వేల రూపాయలు) (టిడియస్ కలుపుకొని)
చెల్లించవలసిన బయానా: రూ.29,21,400/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల ఇరవై ఒక్క వేల నాలుగు వందల రూపాయలు)

ఐటమ్ నెం.2: విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, పటమట, యల్‌పి నెం.117/77, ఆచార్య రంగానగర్, కె.జె.గుప్త మునిసిపల్ ఎంప్లాయిస్ కాలనీ, 3వ రోడ్డు, ఎ ప్లస్ కన్వెన్షన్ సెంటర్ దగ్గర, ఆర్.యస్.నెం.23&24, సమీప డి.నెం.40-9/12-6 నందు **శ్రీమతి వైదేహి తెలపోలుకు** చెందిన 266.67 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.82 రెసిడెన్షియల్ ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి సరిహద్దులు: తూర్పు:** కె.ఎ.యన్.మూర్తి యొక్క ప్లాట్ నెం.83; **దక్షిణం:** మునిసిపల్ రోడ్డు; **పడమర:** యమ్.వి.బసవయ్య యొక్క ప్లాట్ నెం.81; **ఉత్తరం:** ఎ.కళ్యాణరావు యొక్క ప్లాట్ నెం.75. **అక్షాంశము: 16.5014051, రేఖాంశము: 80.6508765**

రిజర్వుధర: రూ.1,83,15,000.00 (అక్షరాల ఒక కోటి ఎనభైమూడు లక్షల పదిహేను వేల రూపాయలు) (టిడియస్ కలుపుకొని)
చెల్లించవలసిన బయానా: రూ.18,31,500.00/- (అక్షరాల పద్దెనిమిది లక్షల ముప్పై ఒక్క వేల ఐదు వందల రూపాయలు)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు / సహపూచీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించుకోగలరు.) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది) అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు **కర్ణాటక బ్యాంక్** యొక్క వెబ్‌సైట్ అనగా **www.karnatakabank.com** లో **"mortgaged assets for sale"** హెడ్ క్రింద సందర్శించండి.

ఇ-వేలము 17.08.2023 తేదీన ఉ॥ 11.00 గం॥ నుండి ఉ॥ గం॥ 11.20 ని॥ల వరకు https://bankauctions.in/ పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును **https://bankauctions.in/** నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను **(తాత్కాలికంగా 16.08.2023న)** ఆన్‌లైన్ ద్వారా **M/s.4closure,** 605ఎ, HMDA మైత్రీవనం, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500038, సంప్రదించవలసిన నెం: **040-23736405**, Mobile: **8142000062/63 /64/66**, Email: **prakash@bankauctions.in** and **info@bankauctions.in** నుండి పొందవచ్చును.

తేది: 03-07-2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

AXIS BANK LIMITED

రీటైల్ లెండింగ్ మరియు చెల్లింపు గ్రూపు (లోకల్ ఆఫీస్/శాఖ) : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డో.నం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్డు, సీతారామపురం సర్కిల్, విజయవాడ-520002.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ (3)తో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద)

ఏదైతే, మీ అభ్యర్థన పై దిగువ పేర్కొన్న వ్యక్తి(లు) బ్యాంకు పేరున ఇంటరెస్ట్ చూపి దాని ద్వారా వివిధ ఆస్తుల పై ఆర్థిక సహాయం రూపేన సమయానుసారం వివిధ రుణ సదుపాయాలు మంజూరు పొందినారు. బ్యాంకు పేరునా సెక్యూరిటీ ఇంటరెస్ట్ చూపి టైటిల్ డీడ్స్ డిపాజిట్ రూపంలో తాకట్టు పెట్టిన ఆస్తు(లు) వివరాలు క్రింద వివరించబడినవి. బ్యాంకు వారికి బాకీ మొత్తంను తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే జారీ చేయబడిన మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాలు నాన్-పార్ఫమింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. సంబంధిత ఖాతాలలో పేర్కొనబడిన డిమాండ్ నోటీసుల తేదీల ప్రకారం బ్యాంకుకు బాకీపడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపబడిన కాని తపాలా శాఖ చేత వెనుకకు పంపించబడినది, కావున ఈ నోటీసు జారీచేయబడుతుంది.

క్ర. సం.	దరఖాస్తుదారులు/సహ దరఖాస్తుదారులు/హామీదారులు పేర్లు/ఎకౌంట్ నం.	బకాయి మొత్తం రూ.లో	సమానంగా తనఖాని అందించే ఆస్తులు
1	1. సాయి సువర్ణ ఇండియన్ గ్యాస్ సర్వీసెస్, దీని ప్రొప్రైటర్ శ్రీమతి. లావణ్య వీరపనేని ద్వారా ప్రాతినిధ్యం, డో.నం.11/112-43, చలసాని వారి వీధి, గుడివాడ, కృష్ణాజిల్లా-521301. ఇక్కడ కూడా : శ్రీమతి. లావణ్య వీరపనేని, భర్త. విజయకుమార్ వీరపనేని, డో.నం.52-1/2-3, ప్లాట్ నం.94, రోడ్డు నం.4, వెటెరినరీ కాలనీ, విజయవాడ-520008. 2. శ్రీ.విజయకుమార్ వీరపనేని, తండ్రి. సుబ్బారావు వీరపనేని, డో.నం. 52-1/12-3, ప్లాట్ నం.94, రోడ్డు నం.4, వెటిరినరీ కాలనీ, విజయవాడ-520008. రుణ ఖాతా సంఖ్య: 920060048314463 & 919030086803889 డిమాండ్ నోటీసు తేదీ: 11-05-2023 ఎన్‌పిఎ తేదీ: 28-02-2023	11-05-2023 నాటికి రూ. 2,26,35,505.09/- (రెండు కోట్ల ఇరవై ఆరు లక్షల ముప్పై ఐదు వేల ఐదు వందల ఐదు రూపాయల తొమ్మిది పైసలు మాత్రమే)	కృష్ణాజిల్లా, గుడివాడ ఎస్ఆర్‌ఓ పరిధి మరియు గుడివాడ మున్సిపాలిటీ ఏరియా యొక్క పరిధిలోని వలివర్తిపాడు గ్రామం వద్ద ఉన్న ఆ సైట్ మొత్తం విస్తీర్ణం 1140 చ.గ.లు. లేదా 946.2 చ.మీ.లు. సైట్‌తో కలసి ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ మరియు 1వ అంతస్తు భవనం, ఆర్.ఎస్.నం.232, మూల్యాంకనం నం.1068011882 మరియు 1068011881, డో.నం.11/112-44, మరియు 11/112-43 మరియు హద్దులు: తూర్పు: తల్లా ఆది నారాయణ రెడ్డి, వెంకట నారాయణ రెడ్డి మరియు ఇతరుల ఆస్తి-106.6 అ.లు., దక్షిణం: పామర్తి శ్రీరాములు మరియు పామర్తి వెంకటేశ్వరరావు ఆస్తి-95.6 అ.లు., పడమర: మలిరెడ్డి రజని మరియు ఇతరుల ఆస్తి-106.6 అ.లు., ఉత్తరం: మున్సిపల్ బజార్-96.00 అ.లు.
5	1. శ్రీ.గొబ్బూరి శివబాబు, తండ్రి. గొబ్బూరి నాగభూషణం, డో.నం.4-8-37, సాకేతపురం వీధి, కొరిటేపాడు, చంద్రమౌళీ నగర్, గుంటూరు-522007. ఇక్కడ కూడా : గుంటూరు క్లాసిక్ పైనాపిల్, దీని ప్రొప్రైటర్. గొబ్బూరి శివబాబు ద్వారా ప్రాతినిధ్యం, డో.నం.22-7-24, మెడార బజార్, లాలాపేట, వార్డు నం.10, గ్రామం, గుంటూరు-522003, 2. శ్రీమతి. గొబ్బూరి లక్ష్మి పార్వతి, భర్త. గొబ్బూరి శివబాబు, డో.నం.4-8-37, సకేతపురం వీధి, కొరిటేపాడు, చంద్రమౌళి నగర్, గుంటూరు-522007. రుణ ఖాతా సంఖ్య: LPR006905734557 డిమాండ్ నోటీసు తేదీ: 15-06-2023 ఎన్‌పిఎ తేదీ: 20-06-2021	15-06-2023 నాటికి రూ. 75,72,356/- (డెభై ఐదు లక్షల డెభై రెండు వేల మూడు వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే)	గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు కార్పొరేషన్ ఏరియా, కొరిటేపాడు సకేతపురం వీధి, పాత మున్సిపల్ వార్డు నం.1, కొత్త మున్సిపల్ వార్డు నం.2, బ్లాక్ నం.5, టి.ఎస్.నం.24, విస్తీర్ణం 3872 చ.గ.లు., ఆ సైట్ విస్తీర్ణం 103 చ.గ.లు. తో పాటు ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్, 1వ, 2వ మరియు 3వ అంతస్తుల రెసిడెన్షియల్ భవనం మూల్యాంకనం నం.7124 తో డో.నం. 4-8-37 హద్దులు : తూర్పు: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు-28.6 అ.లు., దక్షిణం: సత్యనారాయణ కు చెందిన ఆస్తి-32 అ.లు., పడమర: ఎస్.సాంబశివరావు కు చెందిన ఆస్తి-28.6 అ.లు., ఉత్తరం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు-32.11 అ.లు. ఈ సరిహద్దుల సైట్ విస్తీర్ణం 103 చ.గ.లు. సైట్ తో పాటు ఆర్.సి.సి. రూఫ్ గ్రౌండ్, 1వ, 2వ మరియు 3వ రెసిడెన్షియల్ భవనం.
6	1. మెసెర్స్. సొహేల్ గున్నీస్ స్టోర్స్, దీని ప్రొప్రైటర్ : షేక్ జాని బేగం ద్వారా ప్రాతినిధ్యం, డో.నం. 19-9-22/3, సూర్యదేవర పేట, ఏటుక్కూరు రోడ్డు, గుంటూరు-522003. 2. షేక్ జాని బేగం, భర్త. షేక్ ఫరీద్, డో.నం.5-13-138, 3వ లైన్, ఆర్‌టిసి కాలనీ వద్ద, గాంధీనగర్, కొత్తపేట, గుంటూరు-522001. 3. షేక్ మౌలాలి, తండ్రి. షేక్ మదార్ సాహెబ్, డో.నం.5-13-38, 3వ లైన్, ఆర్‌టిసి కాలనీ వద్ద, గాంధీ నగర్, కొత్తపేట, గుంటూరు-522001. 4. షేక్ నాగూర్, తండ్రి. షేక్ సుభాని, డో.నం.19-7-607/1, సంగడిగుంట, 1వ లైన్, గుంటూరు-522003. ఇక్కడ కూడా : షేక్ నాగూర్, తండ్రి. షేక్ సుభాని, డో.నం.15-3-35, 2వ లైన్, మణిపురం, గుంటూరు-522003. రుణ ఖాతా సంఖ్య: 918030098536864 & 920060053752355 డిమాండ్ నోటీసు తేదీ: 19-06-2023 ఎన్‌పిఎ తేదీ: 02-05-2023	06-06-2023 నాటికి రూ. 36,48,221.37/- (ముప్పై ఆరు లక్షల నలభై ఎనిమిది వేల రెండు వందల ఇరవై ఒక రూపాయల ముప్పై ఏడు పైసలు మాత్రమే)	గుంటూరు జిల్లా, పెద్దకాకాని మండలం, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, బ్లాక్ నం.43, బేరింగ్ ప్లాట్ నం.4, ఇండస్ట్రియల్ డిపార్ట్‌మెంట్ ఏరియా, గుంటూరు అగతవరప్పాడు గ్రామం, ఎస్.నం.189, కవర్‌చేయబడిన ఎ.సి.సి. రూఫ్ షీట్ విస్తీర్ణం 881.55 చ.గ.లు., గోడౌన్ భవనం ఉన్న హద్దులు : తూర్పు: ప్లాట్ నం.22, దక్షిణం: ప్లాట్ నం.5, పడమర: 60' వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.3. పై సరిహద్దుల కవర్‌చేయబడిన ఎ.సి.సి. రూఫ్ షీట్ యొక్క విస్తీర్ణం 881.55 చ.గ.లు. లేదా 737.09 చ.మీ.లు., గోడౌన్ భవనంతో దానిపై ప్రస్తుతం ఉన్న నిర్మాణాలు.

పైన పేర్కొన్న వ్యక్తులైన మీరు చట్టం యొక్క విభాగము 13(2) క్రింద ఈ నోటీసులోని నియమాలలో పై పేర్కొన్నట్లుగా తదుపరి వడ్డీ మరియు ఇన్సిడెన్షియల్ ఖర్చులు, ఖర్చులతో పాటు మీరు పైన పేర్కొనిన మొత్తంను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలం చెందినచో, SARFAESI చట్టం యొక్క విభాగము 13(4) క్రింద వివరించిన అన్ని హక్కుల ద్వారా బ్యాంకు తదుపరి చర్యలు తీసుకొనును. SARFAESI చట్టం క్రింద ఏదేని అవసరమైన సదరు ఇతర చర్యలు లేదా చట్టపరమైన ప్రక్రియలు ఇతర చర్యలు ప్రారంభించుటకు బ్యాంకు అధికారులతో ఈ నోటీసు ఇవ్వడమైనది.

తేది.06.07.2023, ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

ప్రైవేటు స్కూళ్లలో పుస్తకాల బాదుడు

- రూ.6 వేలు నుంచి రూ.20వేలు వరకు వసూలు
- అచేతనంగా అధికారులు
- పట్టించుకోని ప్రభుత్వం
- విద్యార్థుల తల్లిదండ్రులపై పెనుభారం

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో పాఠ్యపుస్తకాల భారం విద్యార్థుల తల్లిదండ్రుల పాలిట పెనుభారంగా మారింది. ప్రభుత్వం ముద్రించిన పాఠ్యపుస్తకాలను కొనుగోలు చేయడం లేదు సరికదా, ప్రైవేటు పబ్లిషర్స్ నుంచి తెచ్చుకున్న పుస్తకాల ధరలు నాలుగింతలు పెంచి విక్రయిస్తున్నారు. నారాయణ, చైతన్య వంటి స్కూళ్లలో అయితే మరీ దారుణంగా ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పాఠశాలలో 1 నుంచి 10 తరగతి విద్యార్థుల నుంచి పుస్తకాల కోసం రూ.6వేలు నుంచి రూ.20వేలు వరకు వసూలు చేయడం గమనార్హం.

జిల్లాలో రెకగ్నైజ్‌డ్ పేరిట చాలా వరకు ప్రభుత్వ పాఠశాలలను ఎత్తివేసిన విషయం విదితమే. ప్రస్తుతం ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 1805 వరకు ఉన్నాయి. వీటిలో 1,56,688 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్ల 427 వరకు ఉన్నాయి. వీటిలో సుమారు 90వేల మంది వరకు చదువుతున్నారు. వాస్తవానికి అన్ని పాఠశాలల్లోనూ ప్రభుత్వం రూపొందించిన పుస్తకాలను బోధించాల్సి వుంది. ప్రభుత్వ పాఠశాలల వరకు ఇది అమలవుతున్నప్పటికీ ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను కొనుగోలు చేయడం లేదు. వీటిలోన్నా పాఠ్యాంశాలను కాస్త అటు ఇటుగా మార్పులుచేసి, ఆమేరకు పేజీలు పెంచి ప్రైవేటు పబ్లిషర్స్ ముద్రించిన పుస్తకాలను ఇక్కడ బోధిస్తున్నారు. వీటికి వర్కుబుక్స్, నోట్‌బుక్స్ వంటివి జత చేసి భారీ మొత్తానికి విక్రయిస్తున్నారు. దీనికి తోడు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు తమ వద్దే కొనాలని మెలికపెట్టడంతో వాటిని కొనుగోలు చేయడానికి తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారు. ముఖ్యంగా నారాయణ, చైతన్య తదితర కార్పొరేట్ స్కూళ్లలో 1వ తరగతి నుంచి 10వ తరగతి లోపుగల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు రూ.20వేల వరకు వసూలు చేస్తున్నారు. ఇవి కాకుండా యూనిఫారాలు కూడా బయట కొనుక్కోవడానికి వీలు లేదు. వాస్తవానికి ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లకు సరిపడిన పుస్తకాలను ప్రభుత్వమే ముద్రించింది. సరిపడినంత మేరకు జిల్లాకు పంపించింది కూడా. ప్రైవేటు పాఠశాలలు కేవలం పుస్తకాల విలువపై కొంత కమీషను చెల్లించి ఆర్డర్ ఇవ్వడానికి పరిమితమయ్యాయి. వీటిని ప్రైవేటు యాజమాన్యాలు కొనుగోలు చేసి, విద్యార్థులకు ఇవ్వడానికి రూ.700 నుంచి రూ.1000లోపే సరిపోతుంది. అయితే ప్రైవేటు పుస్తకాలైతే కమీషన్ల రూపంలో లక్షల్లో ఆదాయం వస్తుండడంతో తూట్లు పొడుస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ పాఠ్యపుస్తకాల బోధన మాత్రమే చేయాలన్న నిబంధనను అధికారులు పట్టించుకోవడం లేదు. పుస్తకాలపై బాదుడును అధికారులు అరికట్టలేక అచేతనంగా ఉన్నారు.

తల్లిదండ్రులే ప్రశ్నించాలి

పుస్తకాలకు అధిక మొత్తంలో చెల్లించాల్సిన అవసరంలేదు. అధిక వసూళ్లపై తల్లిదండ్రులే ప్రశ్నించాలి. వారు ప్రశ్నించకుండా తామే చేయాలి. ప్రభుత్వ స్కూళ్లలో అయితే పాఠ్యపుస్తకాల్ని ఉచితంగానే పంపిణీ చేస్తున్నాం. అందుకే ప్రభుత్వ స్కూళ్లలో చదివించుకోవాలి.

బి.లింగేశ్వరరెడ్డి
జిల్లా విద్యాశాఖ అధికారి

ట్రిపుల్ ఐటిలో కొనసాగుతున్న సర్టిఫికెట్ల పరిశీలన

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

నూజివీడు పట్టణంలోని ట్రిపుల్ఐటిలో స్పెషల్ కేటగిరి అభ్యర్థుల కోసం విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన బుధవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా ఆర్‌జియుకెటి ఛాన్సలర్ ఆచార్య కెసిరెడ్డి మాట్లాడుతూ మొత్తం 39 వేల దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇందులో నాలుగు క్యాంపస్‌లకు గాను నాలుగు వేల సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులు రిజర్వేషన్ ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తామని తెలిపారు.

అంతర్జాతీయ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన అన్నమయ్య వాసి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు పట్టణం కొత్తబజారుకు చెందిన సోడిశెట్టి శేష, మహేశ్వరి కుమారుడు ఉమేష్ రిషి అంతర్జాతీయ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు తల్లిదండ్రులు తెలిపారు. మే నెల 26, 27, 28 తేదీలలో సంయుక్త భారతీయ ఫుట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలు జరిగాయి. 13 రాష్ట్రాలు పాల్గొన్న ఆ పోటీలలో ఆంధ్రప్రదేశ్ ద్వితీయ స్థానం సాధించింది. అండర్-17 విభాగంలో జరిగిన ఈ పోటీలలో ఎపికి ప్రాతినిధ్యం వహించి అత్యంత ప్రతిభ కనపరిచారు. ఉమేష్ ఋషి జూలై 30 నుంచి ఆగస్టు 5 వరకు దుబాయిలో జరగ బోవు అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు.

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు... నరసరావుపేట..
క్రెడిటార్ ఐ.పి నెం. 42/2023.

Between:-
కూరపాటి సుధాకర్ రెడ్డి.. పిటిషనర్/ క్రెడిటర్.
V/S
గాదె శివారెడ్డి మరియు ముగ్గురు రెస్పాండెంట్స్..
To,
1) గాదె శివారెడ్డి S/o పుల్లారెడ్డి R/o D.No. 41- 2015-50/A, కృష్ణలంక, కల్పనా ప్రింటర్స్ రోడ్డు, విజయవాడ మండలం, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ జెసిజెసి.
2) గాదె అభిషేక్ S/o శివారెడ్డి, R/o. D.No. 41- 2015-50/A, కృష్ణలంక, కల్పనా ప్రింటర్స్ రోడ్డు, విజయవాడ మండలం విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ జెసిజెసి.
R3) కూపం నవీన్ రెడ్డి S/o శేషిరెడ్డి, R/o D.No.7-96, మున్నంగి గ్రామం, కొల్లిపర మండలం గుంటూరు జిల్లా.
4) ది అఫీషియల్ రిసీవర్ జిల్లా కోర్ట్ కాంప్లెక్స్ గుంటూరు, గుంటూరు జిల్లా.

పై నెంబర్ ఐ.పి లోని మొదటి మరియు రెండవ రెస్పాండెంట్లను ఇన్సాల్వెన్సీగా డిక్లేర్ చేయమని కోరుతూ పైన చెప్పిన పిటిషనర్ ఈ పిటిషన్ పై కోర్టులో దావా వేయగా సదరు పిటిషనర్ పై అభ్యంతరాలు ఉంటే తెలుపుకోవాల్సిందిగా శ్రీ కోర్టు వారు ది. 21-07-2023 వేసి ఉన్నారు. కావున సదరు వాయిదా తేదీని ఉదయం 10:30కు స్వయంగా కానీ న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల ఈ పిటిషన్ ను మీ పరోక్షమందు తీర్మానించబడును.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ :21-07-2023.

ఇట్లు.
డి.ఉదయశ్రీ,
జి.వి.జ్యోతి ప్రియ,
జి.భాస్కరరావు, తెనాలి
న్యాయవాదులు
నరసరావుపేట, పల్నాడు జిల్లా.
సెల్ నెం.: 92474 26929.

పోలీసు సంక్షేమ పాఠశాలలో ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-విజయనగరం

పోలీసు శాఖ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న పోలీస్ వెల్ఫేర్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఖాళీగా ఉన్న రెండు ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్‌పి ఎం.దీపిక ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు, ఫిజికల్‌సైన్సు బోధించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు విద్యార్హత సర్టిఫికెట్లుతోపాటు దరఖాస్తుతో ఈనెల 10వ తేదీ ఉదయం 10గంటలకు నిర్వహించనున్న మౌఖిక పరీక్షకు హాజరు కావాలని తెలిపారు. ఇంగ్లీషు పోస్టుకు బిఏ లేదా ఎంఏ ఇంగ్లీషుతో పాటు బిఇడి,టెట్, సైన్సు పోస్టుకు బిఎస్‌సి లేదా ఎంఎస్‌సి, బిసిడి, టెట్ అర్హత ఉండాలన్నారు. సందేహాల నివృత్తి కోసం స్కూలు హెచ్‌ఎం 94917 99315, రిజర్వు ఇన్‌స్పెక్టర్ వెల్ఫేర్ 8333098659 నెంబరును సంప్రదించాలని తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — గన్నవరం బ్రాంచి (01541): రాయ్ నగర్, గన్నవరం, కృష్ణా జిల్లా.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు)/కో అప్లికెంట్ (లు)/తనఖాదారు (లు) : శ్రీమతి సునీత పొట్లూరి, ఫ్లాట్ నెం. జెఎ 3, గ్రౌండ్ ఫ్లోర్, జైత్రి బ్లాక్, శ్రీ రామ్స్ గోల్డెన్ నెస్ట్, చిన్నవుట్‌పల్లి, గన్నవరం (గ్రా & మం), కృష్ణా జిల్లా-521101. **కో-అప్లికెంట్ : శ్రీ మనిదత్తు పొట్లూరి,** ఫ్లాట్ నెం. జెఎ 3, గ్రౌండ్ ఫ్లోర్, జైత్రి బ్లాక్, శ్రీ రామ్స్ గోల్డెన్ నెస్ట్, చిన్నవుట్‌పల్లి, గన్నవరం (గ్రా & మం), కృష్ణా జిల్లా-521101.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 29-10-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 13-01-2023**న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. రిజర్వు ధర క్రింద వివరించబడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 29-10-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

కృష్ణా జిల్లా, గన్నవరం గ్రామం & మండలం, చిన్నవుట్‌పల్లి వద్ద అవిభక్త వాటా భూమి 40.00 చ॥గ॥ తో కలిపి 1360 చ॥అ॥ల విస్తీర్ణంలోని శ్రీ రామ్స్ గోల్డెన్ నెక్ట్స్, జైత్రి బ్లాక్ నందు గ్రౌండ్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. జెఎ 3కి చెందిన నివాస ఫ్లాట్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము. **స్థలమునకు హద్దులు : తూర్పు :** మద్దినేని వెంకయ్యగారి భూమి, **దక్షిణం :** డా॥ లంకా వెంకటేశ్వరరావు గారి భూమి, **పడమర :** గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** మద్దినేని వెంకయ్య గారి భూమి.

రిజర్వు ధర : రూ. 20,00,000/- ఇ.యం.డి. : రూ. 17,00,000/-

తేది : 19-06-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గన్నవరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎర్రకాలువ మిగులు భూముల్లో సాగుకు భూస్వాముల యత్నం

అడ్డుకున్న గిరిజనులు
వెనుదిరిగిన ఆక్రమణదారులు

ప్రజాశక్తి - టి. నరసాపురం (పశ్చిమగోదావరి జిల్లా)

పశ్చిమగోదావరి జిల్లా టి.నరసాపురం మండలంలోని ఎర్రకాలువ మిగులు భూముల్లో ట్రాక్టర్‌తో దుక్కులు దున్నుతున్న భూస్వాములను వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని సాలిగూడెం, అబ్బుల్లాపురం తదితర గ్రామాలకు చెందిన గిరిజనులు బుధవారం అడ్డుకున్నారు. దీంతో గిరిజనులకు భూస్వాములకు మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తుమ్మల సత్యనారాయణ మాట్లాడుతూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఎర్రకాలువ రిజర్వాయర్ మిగులు భూముల్లో 2018లో అనేక పోరాటాలు, ఉద్యమాల ద్వారా మిగులు భూముల్లో సాగు చేస్తున్నారన్నారు. ప్రతీ ఏడాది సాగు చేస్తున్నారని ఈ క్రమంలో ఈ సంవత్సరం సీజన్లో కూడా సాగు చేపట్టేందుకు సిద్ధపడుతున్నారని మరో వారంలో సాగు పనులు చేపట్టనున్న నేపథ్యంలో కొందరు భూస్వాములు కొబ్బరి ముక్కలు వేయటానికి ట్రాక్టర్‌తో దున్నటానికి ప్రయత్నిస్తుండగా అడ్డుకున్నామని తెలిపారు. దీంతో భూస్వాములు వెళ్లిపోయారని తెలిపారు. ఐదేళ్లుగా మిగులు భూముల్లో సాగు చేస్తున్న గిరిజనులకు హక్కు పత్రాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ఓఎన్‌జిసి ఆధ్వర్యంలో స్వచ్ఛతా పఖ్వాడా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఓఎన్‌జిసి ఆధ్వర్యంలో నగరంలో స్వచ్ఛతా పఖ్వాడా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా గోదావరి నది వద్ద పుష్కరఘాట్, మార్కెండయ ఘాట్ వద్ద మున్సిపల్ కార్పొరేషన్‌తో కలిసి పరిశుభ్రవత డ్రైవ్‌ను నిర్వహించింది. రాజమండ్రి మునిసిపల్ కార్పొరేషన్‌లోని ఓఎన్‌జిసికి చెందిన దాదాపు 200 మంది ఉద్యోగులు, కలెక్టివ్‌లు, కుటుంబ సభ్యులు, హౌస్‌కీపింగ్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని సుమారు 2 టన్నుల చెత్తను సేకరించారు. ఈ సందర్భంగా ఇడి అసెట్ మేనేజర్ అమిత్ నారాయణ్ మాట్లాడారు. ప్రధానమంత్రి 2014లో 'స్వచ్ఛత పఖ్వాడా'ను ప్రారంభించారన్నారు. అప్పటి నుంచి ఓఎన్‌జిసి ఆధ్వర్యంలో ప్రతి ఏడూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అంతేకాకుండా సిఎస్‌ఆర్ విభాగం ద్వారా గ్రామస్తులను అవగాహనా కార్యక్రమాలు చేపట్టామన్నారు. వ్యర్థాల ముప్పుపై యువతకు అవగాహన కల్పించేందుకు క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్, నినాదాల పోటీలు, వాక్‌థాన్ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.

నేటినుంచి యాషెస్ సిరీస్ మూడోటెస్ట్

వోక్స్, వుడ్‌కు చోటు ● బెంచ్‌కే పరిమితం కానున్న అండర్సన్, టంగ్

స్టీవ్ స్మిత్

లీడ్స్: యాషెస్ సిరీస్‌లో మూడో టెస్టు ఆడే జట్టును ఇంగ్లండ్-వేల్స్ క్రికెట్‌బోర్డు(ఇసిబి) బుధవారం ప్రకటించింది. ఇంగ్లండ్ లెజెండరీ పేసర్ అండర్సన్‌తోపాటు టంగ్‌ను బెంచ్‌కే పరిమితం చేసి వీరి స్థానంలో వోక్స్, వుడ్‌లకు చోటు కల్పించింది. ఐదు టెస్టుల యాషెస్ సిరీస్‌లో 0-2తో వెనుకబడ్డ ఇంగ్లండ్ జట్టు మూడో టెస్టు ఆడే జట్టులో మార్క్ వుడ్, క్రిస్ వోక్స్‌ను తీసుకుంది. వీరిద్దరి కోసం జేమ్స్ ఆండర్సన్, జోష్ టంగ్‌ను పక్కన పెట్టింది. టంగ్ చివరి టెస్టులో బాగానే రాణించిన సంగతి తెలిసిందే. మూడు కీలక వికెట్లు తీసుకున్న అతను సత్తా చాటాడు. కానీ క్రిస్ వోక్స్ కనుక జట్టులో చేరితే బ్యాటింగ్‌లో కూడా కొంత బలం పెరిగే అవకాశం ఉంది. అందుకే ఇంగ్లండ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే తొలి టెస్టు ఆడిన తర్వాత చేతి వేళ్ల గాయంతో రెండో టెస్టులో ఆడని మొయిన్ అలీ కూడా రీ ఎంట్రీ ఇస్తున్నాడు. దీంతో ఇంగ్లండ్ స్పిన్ బౌలింగ్ విభాగం మరింత బలోపేతం ఖాయం. మరోవైపు ఆసీస్ స్టార్ స్టీవ్ స్మిత్‌కు ఇది వందో టెస్టు కూడా కావడం గమనార్హం. తన కెరీర్‌లో కీలకమైన ఈ మ్యాచ్‌ను విజయంతో ముగించాలని స్మిత్ భావిస్తున్నాడు. రెండో టెస్టులో గాయపడిన స్పిన్నర్ నాథన్ లియాన్ దూరం కావడంతో అతని స్థానంలో యువ స్పిన్నర్ టాడ్ మర్ఫీ స్పిన్ బాధ్యతలు మోసేందుకు సిద్ధమయ్యాడు.

ఇంగ్లండ్ జట్టు: జాక్ క్రాలీ, బెన్ డకెట్, హ్యారీ బ్రూక్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ స్టోక్స్ (కెప్టెన్), మొయీన్ అలీ, క్రిస్ వోక్స్, ఓలీ రాబిన్సన్, స్టువర్ట్ బ్రాడ్, మార్క్ వుడ్.

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ Edelweiss Ideas create, values protect
(గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడింది) (నిడో)
నమోదిత కార్యాలయం: టవర్ 3, 5వ అంతస్తు, వింగ్ 'బి', కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్డు, కుర్లా (పశ్చిమం), ముంబై-400 070. రీజినల్ కార్యాలయం చిరునామా:- నం.7-1-24/ఆర్‌టి/101 నుండి 104, 04వ అంతస్తు, రోక్సాన టవర్స్- బ్లాక్-బి, గ్రీన్‌ల్యాండ్స్ సిగ్నల్, బేగంపేట్, హైదరాబాద్-500016

SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా దిగువ రుణగ్రహీత/లు నిడో నుండి వారి ద్వారా పొందిన రుణ సౌకర్యం యొక్క అసలు & వడ్డీ ... నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడమైనది. [illegible]

మీరు పై రుణగ్రహీత/లు ఈ నోటీసు 60 రోజులలోపట పైన పూర్తిగా పేర్కొన్న మిగిలిన బకాయిలు తిరిగిచెల్లించుటకు పిలువబడమైనది విఫలమైనయెడల పైన పేర్కొన్న సెక్యూరిటీలు అమలుచేయుటకు SARFAESI చట్టం క్రింద దిగువసంతకందారుడు చర్యలు తీసుకొనబడును. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం దయచేసి గమనించవలసింది ఏమనగా మమ్మల్ని సంప్రదించకుండా పైన సూచించిన సెక్యూరిటీలు వేలం, లీజు లేదా వేరే ఇతరత్రములుగా బదిలీచేయుట నుండి నిర్భంధించడమైనది.

ప్రదేశం: విజయవాడ సం/- ఆధీకృత అధికారి,
తేది: 05.07.2023 నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్. తరపున
(గతంలో ఈడల్వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడినది)

తిలక్, జైస్వాల్, సంజుకు చోటు

రోహిత్, కోహ్లీకి విశ్రాంతి
వెస్టిండీస్‌తో టి20 సిరీస్‌కు జట్టు ఇదే!

తిలక్ వర్మ

ముంబయి: వెస్టిండీస్‌తో జరిగే ఐదు టి20ల సిరీజ్‌కు యువ ఆటగాడు యశస్వి జైస్వాల్, తిలక్ వర్మతోపాటు వికెట్ కీపర్ సంజు శాంసన్‌కు చోటు దక్కింది. బిసిసిఐ సెలెక్షన్ కమిటీ సభ్యునిగా అజిత్ అగార్కర్ ఎన్నికైన కొద్ది గంటలకే విండీస్ టూర్‌కు 15మంది ఆటగాళ్లతో కూడిన జట్టును ప్రకటించింది. విండీస్‌తో టి20 సిరీజ్‌కు కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా, వైస్ కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ వ్యవహరించనున్నారు. సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలకు విశ్రాంతి నిచ్చింది.

జట్టు: హార్దిక్ పాండ్యా(కెప్టెన్), సూర్యకుమార్ యాదవ్(వైస్ కెప్టెన్), ఇషాన్ కిషన్, సంజు శాంసన్(వికెట్ కీపర్లు), యశస్వి జైస్వాల్, తిలక్ వర్మ, అక్షర్ పటేల్, చాహల్, కుల్దీప్ యాదవ్, రవి బిష్ణోయ్, ఆర్ష్‌దీప్ సింగ్, ఉమ్రన్ మాలిక్, ఆవేశ్ ఖాన్, ముఖేష్ కుమార్.

టి20 షెడ్యూల్...
ఆగస్టు 3: తొలి టి20(ట్రినిడాడ్)
ఆగస్టు 6: రెండో టి20(గయానా)
ఆగస్టు 8: మూడో టి20(గయానా)
ఆగస్టు 12: నాల్గో టి20(ఫ్లోరిడా)
ఆగస్టు 13: ఐదో టి20(ఫ్లోరిడా)

బంగ్లాకు ఆఫ్ఘన్ ఝలక్

తొలి వన్డేలో 17పరుగుల తేడాతో గెలుపు

చిట్టగాంగ్: బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లిన ఆఫ్ఘనిస్తాన్ జట్టు తొలి వన్డేలో ఆతిథ్య జట్టుకు ఝలక్ ఇచ్చింది. బంగ్లాదేశ్‌తో జరిగిన ఏకైక టెస్ట్‌లో 546పరుగుల తేడాతో ఓడిన ఆఫ్ఘన్ జట్టు బుధవారం జరిగిన తొలి వన్డేలో బంగ్లాదేశ్‌పై 17 పరుగుల తేడాతో గెలిచింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 170పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆఫ్ఘన్ జట్టు 21.4ఓవర్లలో 2వికెట్ల నష్టానికి 83పరుగులు చేసిన అనంతరం వర్షం కారణంగా అర్థాంతరంగా నిలిచిపోయింది. దీంతో డక్-వర్త్-లూయిస్ పద్ధతిపై ఆఫ్ఘన్ జట్టు గెలిచింది. బంగ్లా జట్టులో హిండోయ్(51), లింటన్ దాస్(26) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. ఫారూఖీకి మూడు, ముజీబ్, రషీద్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో ఆఫ్ఘన్ ఓపెనర్లు గుర్బాజ్(22), జద్రాన్(41నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఫారూఖీకి లభించగా.. మూడు వన్డేల సిరీస్‌లో ఆఫ్ఘన్ జట్టు 1-0 ఆధిక్యతలో ఉంది. రెండో వన్డే శనివారం(8న) జరగనుంది.

విండీస్‌కు ఊరట

ఐసిసి వన్డే ప్రపంచకప్ అర్హత టోర్నీ

హరారే: ఐసిసి వన్డే ప్రపంచకప్‌కు అర్హత సాధించని వెస్టిండీస్ జట్టుకు చివరి మ్యాచ్‌లో ఊరట లభించింది. ఓమన్‌తో జరిగిన ఆఖరి సూపర్-6 మ్యాచ్‌లో వెస్టిండీస్ జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఓమన్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. షోయబ్ ఖాన్(50), సూరజ్ కుమార్(53) అర్ధసెంచరీలతో మెరిసారు. వెస్టిండీస్ బౌలర్లు షెఫర్డ్‌కు మూడు, మయర్స్‌కు రెండు, కెవిన్‌కు ఒక వికెట్ దక్కాయి. ఆ లక్ష్యాన్ని వెస్టిండీస్ జట్టు 39.4ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్ కింగ్(100) సెంచరీకి తోడు, హోప్(63నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కింగ్‌కు లభించింది.

స్కాట్లాండ్-నెదర్లాండ్స్‌కు అరుదైన అవకాశం..

ఐసిసి వన్డే ప్రపంచకప్‌కు అర్హత సాధించేందుకు స్కాట్లాండ్-నెదర్లాండ్స్ జట్లకు అరుదైన అవకాశం దక్కింది. ఈ రెండుజట్ల మధ్య నేడు జరిగే ఆఖరి సూపర్-6 మ్యాచ్ జరగనుంది. ఇందులో గెలిచిన జట్టు నేరుగా ప్రధాన టోర్నీకి అర్హత సాధిస్తుంది. స్కాట్లాండ్ జట్టు 31పరుగుల తేడాతో జింబాబ్వే ను ఓడించడంతో ఈ రెండు జట్లకు జాక్‌పాట్ దక్కింది. గ్రూప్ లీగ్ దశలో స్కాట్లాండ్ జట్టు వెస్టిండీస్‌ను, నెదర్లాండ్స్ జట్టు సూపర్ ఓవర్‌లో వెస్టిండీస్‌ను ఓడించాయి. గెలిచిన జట్టు ఆదివారం జరిగే ఫైనల్లో శ్రీలంకతో తలపడనుంది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ఆంధ్రా Andhra కార్పొరేషన్ Corporation
ఆటోనగర్ శాఖ, విజయవాడ. ఫోన్: 0866-2542829

డిమాండ్ నోటీస్
13(2) ఆఫ్‌సక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002

1 ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: **1) శ్రీ తమీమ్ సిద్ధిఖీ, 2) ఫారూఖ్ మొహ్మద్,** డోర్.నెం.39-3-36, స్టార్ బిల్డింగ్ మసీద్ వీధి, లబ్బీపేట, విజయవాడ-520010.
ఋణ స్వభావం - ఎడ్యూకేషన్ లోన్, తేది. 29-05-2023 నాటకి బకాయి మొత్తము రూ. 34,75,843/-, డిమాండ్ నోటిసు తేది. 02-06-2023,

చరాస్థి మరియు స్థిరాస్తి వివరములు: కృష్ణాజిల్లా-520007, విజయవాడ, జవహర్ ఆటోనగర్, స్టార్ ధర్మ కాటా, 100 అడుగుల వెడల్పు రోడ్డు, అసెస్మెంట్ నెం.4083212, ఆర్.యస్.నెం.493, ప్లాట్ నెం.76 & 77, డోర్.నెం. 54-9-7/1 లో 722.22 చ.గ.ల వాణిజ్య స్థలం మరియు భవనం శ్రీ ఫారూఖ్ మొహ్మద్ గారికి చెందినది ఈ దిగువ హద్దులలో **ఉత్తరం:** మొహ్మద్ జాఫర్ అలీ, **తూర్పు:** 100 అ॥ల వెడల్పు ఐలా రోడ్డు, **పడమర:** అబీదా బేగం & అరిపున్నీస బేగం గార్ల ఆస్థి, **దక్షిణం:** మొహ్మద్ ఫీరోజ్ అలీ గారి ఆస్థి.

అమ్మ / అయ్యా.
విషయం: మీరు ఆటోనగర్ శాఖ నుండి అనుభవించిన ఋణ సౌకర్యములను ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ 13 (2) నోటిసు ప్రకారము - నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా **ఆటోనగర్ శాఖ** వారి నుండి పొందిన ఋణమును బకాయి / వడ్డీ / ఇన్‌స్టాల్‌మెంట్ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున **ది. 29-05-2023** తేదిన నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు బకాయి చెల్లించుటలో విఫలమైనారు. మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. కావున మీ ఖాతాను ఎన్.పి.ఏ (నిరర్థక ఆస్థి) అయ్యింది.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆర్డినెన్స్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన ఋణం రాబట్టుటకు + చార్జ్ చేయని వడ్డీ + ఇతర ఛార్జీలు + ముగింపు తేది వరకు జేబు ఖర్చులతో సహా ఈ నోటిసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంక్‌కు హామీ ఇచ్చిన అస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేద అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది. మీరు పైన ఉదహరించిన బకాయిని 60 రోజులలో లోపల తిరిగి చెల్లించని యెడల బ్యాంకు వారు సదరు చట్టంలోని అన్ని హక్కులను ఉపయోగించి మరియు అమ్మకము జరిగిన తరువాత పూర్తి బకాయి చెల్లించుటలో విఫలమైన బ్యాంకు వారు కోర్టు ఆఫ్ లా/డెప్ట్ రికవరి ట్రిబ్యూనల్ ద్వారా మిగిలిన బకాయిని చట్టరిత్యా వసూలు చేయబడును. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారము ఈ నోటిసు అందిన నుండి మీరు పైన చెప్పబడిన ఆస్తిని సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు, మరియు లావాదేవిలు జరుపరాదు, సదరు సెక్షన్ నిబంధనల అతిక్రమణ జరిగితే తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 02-06-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నార్త్‌జోన్ 198ఆలౌట్

సౌత్‌జోన్‌తో దులీప్ ట్రోఫీ

కవిరప్ప(5/28)

బెంగళూరు: దులీప్‌ట్రోఫీ సెమీఫైనల్లో సౌత్ జోన్ బౌలర్లు సత్తాచాటాడు. చిన్నస్వామి స్టేడియంలో బుధవారం నుంచి ప్రారంభమైన దులీప్‌ట్రోఫీ సెమీస్‌లో సౌత్‌జోన్ బౌలర్ల దెబ్బకు నార్త్‌జోన్ జట్టు 198పరుగులకే ఆలౌటైంది. కవిరప్ప(5/28), శశికాంత్(2/52) బౌలింగ్‌లో మెరిసారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన నార్త్‌జోన్‌కు శుభారంభం దక్కలేదు. ఓపెనర్లు ధ్రువ్ షోరే (11), ప్రశాంత్ చోప్రా(5), అంకిత్ కల్సి(2) నిరాశపరిచారు. ఆ తర్వాత ప్రభ్‌సిమ్రన్ సింగ్(49), అంకిత్ కుమార్(33), నిషాంత్ (27) బ్యాటింగ్‌లో రాణించారు. లోయర్ ఆర్డర్ బ్యాటర్స్ హర్షిత్ రాణా(31), వైభవ్ అరోరా(23) ఫర్వాలేదనిపించారు. దీంతో నార్త్‌జోన్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 58.3ఓవర్లలో 198పరుగులకు కుప్పకూలింది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌత్ జోన్ జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 4వికెట్ల నష్టానికి 63పరుగులు చేసింది. బల్జీత్ సింగ్, హర్షిత్ రాణాకు రెండేసి వికెట్లు దక్కాయి.

ఆలూరు కప్కా క్రికెట్‌గ్రౌండ్‌లో సెంట్రల్ జోన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో వెస్ట్‌జోన్ జట్టు బ్యాటర్స్ రాణించారు. టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన వెస్ట్‌జోన్ జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 90 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 216పరుగులు చేసింది. ఓపెనర్ పృథ్వీ షా(26)కి తోడు పుజారా(28), అతిత్ సేథ్(74), ధర్మేంద్రసింగ్(39) బ్యాటింగ్‌లో రాణించారు. శివమ్ మావికి నాలుగు, ఆవేశ్‌ఖాన్, యష్ ఠాకూర్, సౌరభ్ కుమార్, సరంశ్ జైన్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — గన్నవరం బ్రాంచి (01541): రాయ్ నగర్, గన్నవరం, కృష్ణా జిల్లా.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) : శ్రీ సాయి కోటి పోలుకొండ, తండ్రి : శ్రీనివాసరావు, 8-36, బుద్ధవరం, ఎలిమెంటరీ స్కూలు వెనుక, గన్నవరం (మం) కృష్ణా జిల్లా - 521101. **కో-అప్లికెంట్ : శ్రీ శ్రీనివాసరావు,** తండ్రి : వెంకటేశ్వరరావు, 8-36, బుద్ధవరం, ఎలిమెంటరీ స్కూల్ వెనుక, గన్నవరం (మం) కృష్ణా జిల్లా - 521101. **శ్రీమతి అనిత పోలుకొండ,** భర్త : శ్రీనివాసరావు, 8-36, బుద్ధవరం, ఎలిమెంటరీ స్కూల్ వెనుక, గన్నవరం (మం), కృష్ణా జిల్లా - 521101.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 14-12-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 27-02-2023**న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. రిజర్వు ధర క్రింద వివరించబడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 14-12-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

శ్రీ పోలుకొండ శ్రీనివాసరావు గారి పేరిట కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, బుద్ధవరం గ్రామం, కొత్త ఆర్.ఎస్.నెం. 516/4,6, పాత ఆర్.ఎస్.నెం. 416, డోర్ నెం. 8-36 వద్ద 188 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస స్థలము అందలి భూమి మరియు బిల్డింగ్. **స్థలమునకు హద్దులు : తూర్పు :** అబ్దుల్ జబ్బార్ గారి ఆస్తి, **దక్షిణం :** యం. బాబూరావు గారి ఆస్తి, **పడమర :** యం. రమేష్ గారి ఆస్తి, **ఉత్తరం :** జాయింట్ బజారు.

రిజర్వు ధర : రూ. 12,46,000/- ఇ.యం.డి. : రూ. 7,60,000/-

తేది : 19-06-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గన్నవరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — గన్నవరం బ్రాంచి (01541): రాయ్ నగర్, గన్నవరం, కృష్ణా జిల్లా.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) : శ్రీ జింకా నలగామరాజు, తండ్రి : నరసింహారావు, డి.నెం. 8-350, బస్టాండ్ దగ్గర, హనుమాన్ జంక్షన్, కృష్ణా జిల్లా - 521105

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-01-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 23-03-2022**న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. రిజర్వు ధర క్రింద వివరించబడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-01-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

శ్రీమతి జింకా వసుధ గారి పేరిట కృష్ణా జిల్లా, గన్నవరం గ్రామం & మండలం, చిన్నవుట్‌పల్లి వద్ద అవిభక్త వాటా భూమి 40.00 చ॥గ॥ తో కలిపి 1360 చ॥అ॥ల విస్తీర్ణంలోని శ్రీ రామ్స్ గోల్డెన్ నెక్ట్స్, శ్రావ్య బ్లాక్ నందు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం. ఎస్ఎ 2. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము. **స్థలమునకు హద్దులు : తూర్పు :** మద్దినేని వెంకయ్యగారి భూమి, **దక్షిణం :** డా॥ లంకా వెంకటేశ్వరరావు గారి భూమి, **పడమర :** గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** మద్దినేని వెంకయ్య గారి భూమి.

రిజర్వు ధర : రూ. 21,04,000/- ఇ.యం.డి. : రూ. 24,00,000/-

తేది : 19-06-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గన్నవరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఉమ్మడి సివిల్ కోడ్‌కు మేము వ్యతిరేకం

- స్పష్టం చేసిన అన్నాడిఎంకె

చెన్నై: ఉమ్మడి పౌర స్మృతి(యుసిసి)ని తాము వ్యతిరేకిస్తున్నామని అన్నాడిఎంకె స్పష్టం చేసింది. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పడి పళనిస్వామి బుధవారం నాడిక్కడ ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, 2019 లోక్‌సభ ఎన్నికల మ్యానిఫెస్టోలో తమ పార్టీ ఈ విషయాన్ని చాలా స్పష్టంగా పేర్కొన్నదని,ఆ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని చెప్పారు. ఉమ్మడి సివిల్ కోడ్ కోసం రాజ్యాంగానికి ఎలాంటి సవరణలు తేవొద్దని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎలో భాగస్వామ్య పక్షంగా అన్నాడిఎంకె ఉన్న సంగతి తెలిసిందే. ఉమ్మడి సివిల్ కోడ్ భారత దేశంలోని మైనార్టీల మత పరమైన హక్కులను తీవ్రంగా దెబ్బ తీస్తుందని అన్నాడిఎంకె పేర్కొంది. ఉమ్మడి సివిల్ కోడ్‌ను ముందుకు తెస్తూ భోపాల్ సభలో ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపై డిఎంకె, దాని మిత్రపక్షాలు తీవ్రంగా ధ్వజమెత్తాయి. బిజెపి ముందు హిందువుల్లో ఏకరూపతను తీసుకురమ్మనండి అని డిఎంకె ఎంపి టికెఎస్ ఎలంగోవాన్ ఇదివరకే వ్యాఖ్యానించారు.

2024 ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయం

- లాలూ ప్రసాద్ యాదవ్

పాట్నా : 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయమని ఆర్‌జెడి అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కామ్ కేసులో లాలూతో పాటు ఆయన భార్య రబ్రీ దేవి, కుమారుడు తేజస్వి యాదవ్, మరికొంత మందిపై సిబిఐ చార్జిషీట్ దాఖలు చేసిన రెండు రోజుల తర్వాత లాలూ ప్రసాద్ యాదవ్ బుధవారం స్పందించారు. ఆర్‌జెడి 27వ వార్షికోత్సవ వేడుకల ప్రారంభోత్సవంలో లాలూ మాట్లాడుతూ.. ఒక కేసు తర్వాత మరొక కేసును తనపైనా, తన కుటుంబ సభ్యులపైనా పెడుతున్నారన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ప్రతిపక్షాల్లో ఐక్యత తేవడానికి బీహార్ సిఎం నితీశ్ కుమార్ ప్రయత్నాలను లాలూ ప్రసాద్ యాదవ్ ప్రశంసించారు. దక్షిణాది రాష్ట్రంలో బిజెపి అధికారానికి దూరమైందని, ఇప్పటికీ బిజెపి బేరసారాలకు పాల్పడుతుందని పరోక్షంగా మహారాష్ట్ర పరిణామాలను గుర్తు చేశారు. విపక్షాల మధ్య ఐక్యతకు బీహార్‌లో మహాఘట్ బంధన్ మంచి ఉదాహరణ అని అన్నారు. అంబేద్కర్ వారసత్వంగా వచ్చిన రిజర్వేషన్లను తొలగించడానికి ప్రయత్నిస్తున్న మతతత్వానికి వ్యతిరేకంగా మనమంతా ధృడంగా పోరాడాల్సిన అవసరం ఉందని లాలూ పేర్కొన్నారు.

తీస్తా సెతల్వాదకు బెయిల్‌ను పొడిగింపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రముఖ సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాదకు సుప్రీంకోర్టులో మరోసారి ఊరట లభించింది. అత్యున్నత న్యాయస్థానం ఆమె మధ్యంతర బెయిల్‌ను పొడిగించింది. అలాగే ఆమెకు సాధారణ బెయిల్‌ను తిరస్కరించిన గుజరాత్ హైకోర్టు ఉత్తర్వులపై మధ్యంతర స్టేను కూడా పొడించింది. జులై 19 వరకు అరెస్టు నుంచి వెసులుబాటు కల్పించింది. సాధారణ బెయిల్ కోసం గుజరాత్ హైకోర్టును ఆశ్రయించిన తీస్తా సెతల్వాద్, అభ్యర్థనను గుజరాత్ హైకోర్టు తిరస్కరించడంతో పాటు తక్షణమే లొంగిపోవాలని ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ తీస్తా సెతల్వాద్ దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం సుప్రీం కోర్టు ప్రత్యేక ధర్మాసనం విచారించింది. అఫిడవిట్ దాఖలు చేయాలని గుజరాత్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జులై 19 మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేసింది. గుజరాత్‌లో 2002లో జరిగిన అల్లర్ల విషయంలో ప్రత్యేక దర్యాప్తు బృందానికి, పోలీసులకు తప్పుడు సమాచారం ఇచ్చారన్న ఆరోపణలపై తీస్తా సెతల్వాద్‌పై గతంలో కేసు నమోదైంది. అమాయకులను కేసులో ఇరికిం చేందుకు కుట్రపన్నారంటూ ఆమెపై పోలీసులు అభియోగాలు మోపారు. ఆమె రెండు నెలల పాటు జైల్లో ఉన్నారు. తనకు బెయిల్ నిరాకరిస్తూ సెషన్ కోర్టు, హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సెతల్వాద్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దానిపై గత సెప్టెంబర్ ఆమెకు ఊరట లభించింది. అప్పటి నుంచి మధ్యంతర బెయిల్‌పై ఆమె బయట ఉన్నారు.

వెనక్కి తగ్గిన యూజిసి

- అసిస్టెంట్ ప్రొఫెసర్లకు పిహెచ్‌డి తప్పనిసరనే నిర్ణయం రద్దు

న్యూఢిల్లీ : అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి పీహెచ్‌డీలను తప్పనిసరి చేయాలనే తన నిర్ణయంపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) వెనక్కి తగ్గింది. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నది. అయితే, నెట్, సెట్, ఎస్‌ఎల్‌ఈటీ వంటి పరీక్షలు పోస్టుకు ప్రత్యక్ష నియామకానికి కనీస ప్రమాణాలు అని అధికారులు తెలిపారు. "అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియామకం కోసం పీహెచ్‌డీ అర్హత ఐచ్ఛికంగా కొనసాగుతున్నది. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఎన్ఈటీ), స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఎస్ఈటీ), స్టేట్ లెవెల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఎస్ఎల్ఈటీ)లు అన్ని హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ కోసం ఈ పోస్టుకు నేరుగా రిక్రూట్‌మెంట్ చేయడానికి కనీస ప్రమాణాలు" అని యూజీసీ చైర్మెన్ ఎం. జగదీశ్ కుమార్ స్పష్టం చేశారు.

జమ్ముకాశ్మీర్‌లో రోడ్డు ప్రమాదం

- నలుగురు మృతి

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లోని రాజౌరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తానామండి ఏరియాలో ఓ కారును బుధవారం గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనపై స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు.

పీటముడులు విప్పేదెలా?

- ఎవరి సంప్రదాయం వారిదే
- అన్నింటినీ కలగలపడం సాధ్యమా?
- యూసిసి రూపకల్పన అంత ఈజీ కాదు



న్యూఢిల్లీ : రాబోయే లోక్‌సభ ఎన్నికలలో రాజకీయ లబ్ది పొందేందుకు ఉమ్మడి పౌరస్మృతి (యూసిసి)ని తీసుకురావాలని బిజెపి ప్రయత్నిస్తోంది. అయితే ఇది అంత సులభమేమీ కాదు. ఎందుకంటే మన దేశం వివిధ మతాలు, జాతుల సమ్మేళనం. ఎవరి ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, సంస్కృతులు వారివి. మతాచారాల ప్రకారమే చట్టాలను రూపొందించారు. అయితే యూసీసీ వస్తే ఇవేమీ ఉండవు. కులం, మతం, జాతి వేరైనా అందరికీ ఒకే చట్టం. భారత రాజ్యాంగం కుల మతాలకు అతీతంగా ప్రతి పౌరుడికీ సమానత్వపు హక్కుకు, న్యాయం పొందే హక్కుకు, జీవించే హక్కుకు హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో వివిధ మతాల వారికి ప్రస్తుతం అమలులో ఉన్న వేర్వేరు చట్టాలను విశ్లేషించి, ఆ తర్వాతే యూసీసీ ముసాయిదాను రూపొందించాల్సి ఉంటుంది.

వీలునామా రాయకుండా చనిపోతే...

ఇప్పుడు వివిధ మతాల వారికి ఉద్దేశించిన చట్టాలలో వైరుధ్యాలను గమనిద్దాం. ఉదాహరణకు ఒక తండ్రికి కుమారుడు, కుమార్తె ఉన్నారనుకోండి. కుమారుడికి ఓ కొడుకు, కుమార్తెకు ఓ కొడుకు ఉన్నారు. ఓ దుర్ఘటనలో తండ్రి, కుమారుడు, కుమార్తె చనిపోయారు. ఇక మిగిలింది ఇద్దరు మనుమలు. తండ్రి తన ఆస్తుల పంపకానికి సంబంధించి వీలునామా ఏదీ రాయలేదు. తండ్రి హిందువు అయితే ఆస్తి ఎవరికి చెందుతుంది ? కుమారుడి కొడుకుకే చెందుతుంది. కుమార్తె కొడుకుకి ఏమీ రాదు. అదే తండ్రి పార్సీయో, క్రైస్తవుడో అయితే ఆయన ఆస్తి ఇద్దరు మనుమలకూ సమానంగా లభిస్తుంది. ముస్లింలకు సంబంధించిన చట్టంలో రెండు రకాల వారసులు ఉంటారు. వీలునామా రాయకుండా చనిపోయిన వ్యక్తి ఆస్తిని చట్టబద్ధమైన వారసులందరికీ సమానంగా పంచడం ఒక పద్ధతి. రెండో పద్ధతిలో వారసులందరూ ఆస్తిని పంచుకున్న తర్వాత మిగిలిన ఆస్తిని సంబంధీకులెవరైనా ఉంటే వారికి ఇస్తారు. దీని ప్రకారం కుమారుడి కొడుకుకు, కుమార్తె కొడుకుకు ఆస్తిలో వాటా వచ్చినా కుమారుడి కొడుకుకే ఎక్కువ ఆస్తి లభిస్తుంది. ఎందుకంటే కుమార్తె కొడుకు సంబంధీకుల జాబితాలో ఉంటాడు.

వివాహిత మహిళ చనిపోతే...

ఇప్పుడు మరో ఉదాహరణ తీసుకుందాం. ఒక మహిళ ఉందనుకుందాం. ఆమెకు ఇద్దరు పిల్లలు. ఒక బాబు. ఒక పాప. వృద్ధులైన తల్లిదండ్రులకు ఆ మహిళ ఒక్కరే కుమార్తె. ప్రమాదంలో ఆ మహిళ చనిపోయిందను కుందాం. ఆమె వారసుడెవరనేది మత విశ్వాసాలపై ఆధారపడి ఉంటుంది. ఆ మహిళ పార్సీ అనుకుందాం. ఆస్తిని నాలుగు భాగాలు చేసి భర్తకు ఒక భాగం, ఇద్దరు పిల్లలకూ చెరో భాగం ఇస్తారు. మిగిలిన భాగాన్ని రెండుగా విభజించి తల్లిదండ్రులకు పంచుతారు. ఒకవేళ ఆ మహిళ క్రైస్తవ మతస్థురాలు అనుకుందాం. ఆస్తిని మూడు భాగాలు చేసి భర్త, ఇద్దరు పిల్లలకు పంచుతారు. ఆమె తల్లిదండ్రులకు ఏమీ లభించదు. ఒకవేళ ఆ మహిళకు పిల్లలు లేకపోతే భర్తకు, తండ్రికి చెరి సగం పంచుతారు. తల్లికి ఏమీ రాదు. మహిళ హిందూ స్త్రీ అయితే భర్త, పిల్లల మధ్య ఆస్తిని పంచుతారు. తల్లిదండ్రులకు వాటా రాదు. అయితే ఆ మహిళ పిల్లలు లేని వితంతువు అయినా, భర్తకు వారసులు ఎవరూ లేకపోయినా అప్పుడు ఆమె తల్లిదండ్రులకు ఆ ఆస్తి చెందుతుంది. ఒకవేళ ఆ మహిళ ముస్లిం అయితే ఆమె భర్తకు నాలుగో వంతు ఆస్తి వస్తుంది. కుమార్తెకు వచ్చే ఆస్తికి రెట్టింపు ఆస్తి కుమారుడికి వస్తుంది. తల్లిదండ్రులు కూడా ఒక వాటా పొందవచ్చు. ఆ మహిళకు పిల్లలు లేరనుకుందాం. భర్తకు సగం ఆస్తి దక్కుతుంది. మిగిలినది తల్లిదండ్రులకు పంచుతారు.

జటిలం...సంక్లిష్టం

దీనిని బట్టి మనకు అర్థమయ్యేది ఏమంటే ఒక్కో సందర్భంలో ఒక్కో మతానికి చెందిన చట్టం మేలైనదిగా అనిపిస్తుంది. మత ప్రాతిపదికన రూపొందించిన చట్టాలు జటిలమైనవి, సంక్లిష్టమైనవి. వారసత్వానికి సంబంధించి వీటి మధ్య వైరుధ్యాలు ఉన్నాయి. ఆస్తి పంపకాల విషయంలోనే కాదు... దత్తత, వివాహం, విడాకుల విషయంలో కూడా ఈ చట్టాలు పరస్పర విరుద్ధంగా, జటలంగానే ఉన్నాయి. దీనికి కారణమేమిటి ? మన దేశంలో అన్ని రకాల సంప్రదాయాలనూ పాటిస్తారు. వీటిని క్రోడీకరిస్తే నిబంధనలన్నీ పీటముడులతో కూడి ఉంటాయి. మినహాయింపులూ ఉంటాయి. ఈ చిక్కుముడులను విడదీసి, ఒకేలా ముడివేస్తే అదే యూసీసీ అవుతుంది. అయితే అందరికీ ఆమోదయోగ్యమైన చట్టం సాధ్యమేనా? ఒక మతానికి సంబంధించిన నిబంధనలు మరో మతానికి వర్తించవు. మహిళకు సంబంధించిన ఉదాహరణనే తీసుకుందాం. వివాహిత మహిళ ఆస్తిలో వాటా విషయంలో క్రైస్తవులు, హిందువులు తల్లిదండ్రులను పరిగణనలోకి తీసుకోరు. పార్సీ, ముస్లిం మహిళలు అయితే తల్లిదండ్రులు కూడా ఆమె ఆస్తిలో వారసులు అవుతారు. మరి ఎవరి సంప్రదాయాన్ని అనుసరించాలి? ఏది ఉత్తమం? ఎవరి సంప్రదాయాన్ని పాటించినా మరొకరి హక్కుకు భంగం కలుగుతుంది. సమానత్వం, న్యాయం, జీవనం వంటి విషయాలలో రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు విఘాతం ఏర్పడుతుంది. ఓ పెద్ద మనిషి చెప్పినట్లు 'యుసీసీ అంటే అందరికీ ఒకే చట్టం. అయితే అది లింగ సమానత్వం, వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన ఏకరీతి సూత్రాలపై ఆధారపడిన వ్యక్తిగత చట్టాల సమాహారం'.

మణిపూర్‌కు వామపక్ష ఎంపిల బృందం

- నేటి నుంచి మూడు రోజుల పాటు సందర్శన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మణిపూర్‌లో మే 3న ప్రారంభమైన హింస కాండ నేటికి కూడా కొనసాగుతున్న నేపథ్యంలో అక్కడి పరిస్థితులను అధ్యయం చేసేందుకు సిపిఎం, సిపిఐ ఎంపిల బృందం రాష్ట్రంలో పర్యటించనుంది. మణిపూర్ ప్రజలకు సంఘీ భావం తెలిపేందుకు, క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసేందుకు, శాంతి భద్రతల పునరుద్ధరణ కోసం అధికారులతో మాట్లాడేందు కు ఈ నెల 6 నుంచి 8 వరకు మూడు రోజుల పాటు సిపిఎం, సిపిఐకు చెందిన ఐదుగురు ఎంపిలతో కూడిన ప్రతినిధి బృందం పర్యటించ నుంది.

ప్రతినిధి బృందం చురచంద్‌పూర్, ఇంఫాల్ లోయలో అన్ని జాతుల ప్రజలను కలుస్తుంది. జూలై 7న సాయంత్రం 5 గంటలకు గవర్నర్‌ను కలవనున్న ప్రతినిధి బృందం, 8న మీడియాతో సమావేశమై తమ అనుభవాలను పంచుకోనుంది. ప్రతినిధి బృందంలో సిపిఎం రాజ్యసభ ఎంపిలు బికాష్ రంజన్ భట్టాచార్య, జాన్ బ్రిట్టాస్, సిపిఐ రాజ్యసభ ఎంపిలు బినోయ్ విశ్వం, పి. సంతోష్ కుమార్, సిపిఐ లోక్‌సభ ఎంపి కె. సుబ్బరాయన్ ఉన్నారు.

కొనసాగుతున్న హింసాకాండ

- జవాన్‌తో సహా ఇద్దరు మృతి

ఇంఫాల్ : మణిపూర్‌లో హింసాకాండ కొనసాగుతోంది. మంగళవారం అర్ధరాత్రి తౌబాల్ జిల్లాలో ఇండియన్ రిజర్వ్ బెటాలియన్ (ఐఆర్‌బి) క్యాంప్ నుండి ఆయుధాలను దోచుకోవడానికి ఓ గుంపు యత్నించింది. ఈ గుంపును భద్రతా దళాలు అడ్డుకున్నాయి. ఈ ఘటనలో 27 ఏళ్ల వ్యక్తితో పాటు అస్సాం రైఫిల్స్‌కి చెందిన జవాను మరణించినట్లు అధికారులు తెలిపారు. ఆయుధాలు, మందుగుండు సామగ్రిని దోచుకోవడానికి ఖంగాబోక్ ప్రాంతంలోని 3వ ఐఆర్‌బి బెటాలియన్ శిబిరంలోకి చొరబడేందుకు గుంపు ప్రయత్నించిందని వారు తెలిపారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించిన బలగాలు రబ్బరు బుల్లెట్లు, టియర్‌గ్యాస్ షెల్స్ ప్రయోగించారని అధికారులు తెలిపారు. మణిపూర్‌లోని చాలా పోస్టుల వద్ద పరిస్థితి ఉద్రిక్తంగానే ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 118 చెక్ పాయింట్లను ఏర్పాటు చేశారు.

ఇజ్రాయిల్ యుద్ధ నేరాలు

- మిలిటరీ దాడుల్లో నల్గురు పిల్లలతో సహా 13 మంది పాలస్తీనీయుల మృతి
- పలు దేశాల ఖండన

జెరూసలేం : జెనిన్‌లో ఇజ్రాయిల్ యుద్ధ నేరాలతో మానవతా విపత్తును సృష్టించింది. వెస్ట్‌బ్యాంక్ ఉత్తర ప్రాంతంలోని జెనిన్ పట్టణంపై ఇజ్రాయిల్ ఇటీవలి సంవత్సరాల్లో ఎన్నడూ లేని రీతిలో అతి పెద్ద దాడికి సోమవారం పాల్పడింది. వైమానిక దాడులు, కాల్పులతో గత రెండు రోజులుగా జెనిన్ పట్టణం నెత్తురోడింది. పాటు ఇజ్రాయిల్‌లోని పచ్చి మితవాద నెతన్యాహు ప్రభుత్వం సాగించిన ఈ భయానక దాడిలో నలుగురు పిల్లలతో సహా 13 మంది చనిపోయారు. కనీసం 120 మంది గాయపడ్డారు. వీరిలో 20 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. సొంత గడ్డపై శరణార్థులుగా మారిన పాలస్తీనీయులను శిబిరాల్లో నుంచి తరిమేసేందుకు ఇజ్రాయిల్ సైన్యం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించింది. దీంతో వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి. పాలస్తీనా భూ భాగాలను అక్రమంగా ఆక్రమించుకోవడమే గాక, వారి ఆయుధాలను, వారి జీవనోపాధిని కూడా లాగేసుకోవడం, పాలస్తీనా పౌరులపై మిలిటరీ దుర్మార్గంగా దాడులకు దిగడం అంతర్జాతీయ న్యాయ నియమాలను, మానవ హక్కులను తుంగలో తొక్కడమేనని పలు దేశాలు ఇజ్రాయిల్ చర్యను ఇరాన్, లెబనాన్, సిరియా, మొరాకోతో సహా పలు దేశాలు ఖండించాయి. ఇజ్రాయిల్‌లో మితవాద ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాలు నెరపుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పాలస్తీనీయులపై ఇంత ఘోరం జరుగుతున్నా కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటు అని పలువురు విశ్లేషకులు పేర్కొన్నారు.

జెనిన్ పట్టణంపై ఇజ్రాయిల్ దాడుల్లో చనిపోయిన పాలస్తీనీయుల అంతిమ యాత్రలో పాల్గొన్న వేలాది మంది జనం

ఇదిలా ఉండగా జెనిన్ పట్టణం నుండి ఇజ్రాయిల్ బలగాలు వైదొలగాయని నెతన్యాహు ప్రభుత్వం బుధవారం తెలిపింది. ప్రస్తుతానికి ఈ ఆపరేషన్‌ను ముగిస్తున్నామని, జెనిన్‌లో విస్తృత సైనిక చర్య అనేది ఒకసారికి సంబంధించినదిగా చెప్పలేమని నెతన్యాహు అన్నారు.. జెనిన్ శివార్లలో మిలటరీ శిబిరాన్ని ఆయన బుధవారం సందర్శించారు. 2022 ప్రారంభం నుండి వెస్ట్ బ్యాంక్‌లో దాదాపుగా ప్రతి రోజూ ఇజ్రాయిల్ దాడులకు తెగబడుతూనే వుంది. 56ఏళ్ళ ఆక్రమణ ఫలితమే ఈ హింస అని పాలస్తీనియన్లు విమర్శిస్తున్నారు.

విప్లవ యోధుడు ఫైడెల్ కాస్ట్రో చిత్ర పటంతో క్యూబా డాక్టర్లు

పోర్చుగల్‌కు 300 మంది క్యూబన్ డాక్టర్లు

లిస్బన్ : క్యూబన్ డాక్టర్లను తమ దేశంలో నియమించుకోవడం పోర్చుగల్‌కు ఇదే మొదటిసారి కాదు. 2009లో పోర్చుగీస్ ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలోకి 44మంది డాక్టర్లను స్వాగతించింది. తాజాగా 300మంది క్యూబన్ డాక్టర్లను జాతీయ ఆరోగ్య సర్వీస్ (ఎన్‌హెచ్‌ఎస్) లోకి తీసుకోవడం ద్వారా ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రధాని ఆంటానియో కోస్టా భావిస్తున్నారు. వీరు పోర్చుగల్‌లో మూడేళ్ళపాటు పనిచేస్తారు. సాధ్యమైనంత త్వరలో వీరిని చేర్చుకునేందుకు ఇప్పటికే అధికారులు చర్యలు చేపట్టారు. యురోపియన్ భూభాగానికి వెలుపల వుండే విదేశీయులు ఇటువంటి వాటికి అర్హత సాధించాలంటే పలు చర్యలు తీసుకోవాల్సి వుంది. ముందుగా ఈ డాక్టర్లందరూ పోర్చుగల్‌లో పలు పరీక్షలను ఎదుర్కొనాల్సి వుంటుంది. ఈ పరీక్షలు కేవలం మెడిసిన్‌లోనే కాదు, ఇతరత్రా కూడా వుంటాయి. వీరికి పోర్చుగీస్ భాష కూడా వచ్చి వుండాలి.

అత్యంత వేడిమి రోజుగా జులై 3



న్యూయార్క్ : జులై 3వ తేదీ సోమవారం ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేడిమి రోజుగా నమోదయినట్లు అమెరికా జాతీయ పర్యావరణ కేంద్రాల డేటా పేర్కొంది. ఆ రోజున సగటు ప్రపంచ ఉష్ణోగ్రత 17.01 డిగ్రీల సెల్సియస్‌గా (62.62 ఫారెన్‌హీట్) నమోదైంది. ఇప్పటివరకు 2016 ఆగస్టులో నమోదైన 16.92 డిగ్రీల సెల్సియస్ రికార్డుగా వుంది. దాన్ని అధిగమించి జులై 3వ తేదీ నాటి ఉష్ణోగ్రతలు సరి కొత్త రికార్డు సృష్టించాయని ఆ డేటా తెలిపింది. ప్రపంచ దేశాల్లో దాదాపుగా అన్ని చోట్లా వడగాడ్పులు వీస్తూనే వున్నాయి. ఈ రికార్డులేవీ కూడా మనం సంతోషించే మైలురాళ్ళు కావని లండన్‌కి చెందిన వాతావరణ శాస్త్రవేత్త ఫ్రెడరిక్ ఓట్టో వ్యాఖ్యానించారు. వాతావరణ మార్పులు, దీనికి తోడు ఎల్‌నినో ప్రభావం రెండూ ఈ పరిస్థితుల కారణమవుతున్నాయని, కర్బన ఉద్గారాలు పెరిగిపోవడం, కాలుష్య కారక వాయువులు, పెరుగుతున్న ఎల్‌నినో ప్రభావం వీటన్నింటితో ఉష్ణోగ్రతలు కొత్త స్థాయిలకు వెళతాయని ఇది కేవలం ఆరంభం మాత్రమేనని మరో శాస్త్రవేత్త వ్యాఖ్యానించారు.

అమెరికాలో మళ్లీ తుపాకీ ఘోష

- 8మంది మృతి, 28మందికి పైగా గాయాలు

వాషింగ్టన్ : అమెరికాలో తుపాకీ సంస్కృతి మళ్లీ బుసలు కొట్టింది. స్వాతంత్ర్య దినోత్సవ రోజున కూడా హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. రెండు రోజుల్లోనే 8మంది దాకా ఈ తుపాకీ సంస్కృతికి బలయ్యారు. మరో 28మంది దాకా గాయపడ్డారు. వాషింగ్టన్ డిసిలో బుధవారం తెల్లవారు జామున జరిగిన కాల్పుల్లో ఇద్దరు పిల్లలతో సహా 9మంది తీవ్రంగా గాయపడ్డారు. తెల్లవారు జామున ఒంటిగంట ప్రాంతంలో రాజధానిలోని మీడ్ స్ట్రీట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నవారిపై కారులో వచ్చిన దుండగులు కాల్పులు జరిపి పారిపోయారని అసిస్టెంట్ చీఫ్ పార్సన్స్ తెలిపారు. బాల్టిమోర్‌లో ఆదివారం తెల్లవారు జామున జరిగిన దాడిలో అయిదుగురు చనిపోయారు... టెక్సాస్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మునిగివున్న ప్రజలపై సోమవారం అర్ధరాత్రి సమయంలో పలువురు వ్యక్తులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ముగ్గురు మరణించగా, 8మంది గాయపడ్డారని అధికారులు చెప్పారు.

అప్పుల ఊబిలో కేంద్రం

గతేడాదికన్నా రూ.3 లక్షల కోట్లు ఎక్కువ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

కేంద్రం భారీ స్థాయిలో బహిరంగ మార్కెట్ రుణాలకు ఎగబడుతోంది. 2021-22తో పోలిస్తే 2022-23 తీసుకున్న రుణాలు మరింత పెరిగినట్లు తేలింది. తాజాగా రాష్ట్రాల ఆర్థిక కార్యదర్శుల సమావేశానికి తయారుచేసిన ఒక నివేదికలో ఈ విషయం సుస్పష్టమైంది. రాష్ట్రాలు చేసిన రుణాల వృద్ధి కన్నా కేంద్రం చేసిన రుణ వృద్ధి అత్యంత అధికంగా ఉండడం గమనార్హం. గురువారం అన్ని రాష్ట్రాల ఆర్థికశాఖల కార్యదర్శులతో రిజర్వ్‌బ్యాంకు ఒక కీలక సమావేశాన్ని నిర్వహించనుంది. ఇందులో రిజర్వ్‌బ్యాంకు నిర్వహించే బహిరంగ మార్కెట్ రుణాల పరిస్థితిపైనా ప్రత్యేక అజెండాతో చర్చ జరగనుంది. ఈ నేపథ్యంలో కొన్ని గణాంకాలను కూడా వెల్లడించింది. 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాల్లో మార్కెట్ బారోయింగ్స్‌లను ప్రస్తావించింది. ఇందులో 2021-22 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం గ్రాస్ మార్కెట్ బారోయింగ్స్ ద్వారా తీసుకున్న రుణాలు ఏకంగా రూ.11,27,382 కోట్లుగా తేలింది. అదే 2022-23లో రూ.14,21,000 కోట్లు బహిరంగ మార్కెట్ రుణాలుగా తీసుకోవడం గమనార్హం. అంటే ఏడాదిలో రూ.2,93,618 కోట్లు పెరిగింది. అదే రాష్ట్రాలు తీసుకున్న రుణాలను పరిశీలిస్తే.. 2021-22లో రూ.7,01,626 కోట్లుగా రుణాలు రికార్డయితే, 2022-23లో రూ.7,58,392 కోట్లుగా ఉన్నాయి. అంటే గతేడాది కన్నా సుమారు రూ.56 వేల కోట్లు మాత్రమే పెరిగింది. ఇక నెట్ రుణాల జాబితాలో కేంద్రం 2021-22లో రూ.8,63,103 రుణంగా తీసుకుంటే, 2022-23లో రూ.11,08,261 కోట్లు తీసుకుంది. ఒక్క ఏడాదికే రూ.2,45,158 కోట్లు అదనంగా రుణం తీసుకున్నట్లయింది. అదే విభాగంలో రాష్ట్రాలు రూ.4,92,483 కోట్లు రుణాలుగా ఉంటే, 2022-23లో రూ.5,18,829 కోట్లుగా తేలింది. కేవలం రూ.26,346 కోట్లు మాత్రమే గతేడాదికన్నా పెరిగాయి.

రాష్ట్రంలో 'రైస్ సైలోస్'ల నిర్మాణం చేపట్టండి

- కేంద్ర మంత్రి పియూష్ గోయల్‌కు మంత్రి కారుమూరి నాగేశ్వరరావు విజ్ఞప్తి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం నిల్వ కోసం 'రైస్ సైలోస్' నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారా లు, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న రాయితీ బకాయిలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడిక్కడ జరిగిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పౌర సరఫరాల మంత్రుల జాతీయ సదస్సులో మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ రేషన్ కార్డుదారులకు నాణ్యమైన పౌర సరఫరాలలో ఎదురైన సవాళ్ల గురించి సమావేశంలో చర్చించామన్నారు. 2012-18 కాలానికి సంబంధించి కేంద్రం నుండి రావలసిన బియ్యం సబ్సిడీ క్లెయిమ్ పై కేంద్ర పౌర సరఫరాల శాఖ మంత్రి పియూష్ గోయల్ హామీ ఇచ్చారని తెలిపారు. బియ్యానికి ప్రత్యామ్నాయంగా రాయలసీమ జిల్లాల్లో రాగులు, ఉత్తరాంధ్రలో జొన్నలు సరఫరా చేస్తున్నామని, డిమాండు మేరకు వాటి సేకరణకు ఎఫ్‌సిఐకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరామన్నారు. కందుల సరఫరాకు సంబంధించి ఎఫ్‌సిఐ నుండి రావలసిన 50,000 మెట్రిక్ టన్నులలో కొంతే వచ్చిందని, రావల్సినదాని గురించి మాట్లాడడం జరిగిందని అన్నారు.

ఇసి వద్దకు ఎన్‌సిపి పంచాయితీ

న్యూఢిల్లీ : నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి)లో ఏర్పడిన చీలక సంక్షోభం సమస్య ఎన్నికల కమిషన్ వద్దకు చేరుకుంది. ఎన్‌సిపి, పార్టీ గుర్తు తమకే చెందాలని వాదిస్తూ శరద్ పవార్, అజిత్ పవార్ గ్రూపులు ఇసి వద్ద ఫిర్యాదు చేశాయి. తమదే అసలైన ఎన్‌సిపి అని స్పష్టం చేశాయి. అజిత్ పవార్ చేసిన పిటిషన్‌లో తాను జూన్ 30నే ఎన్‌సిపి అధ్యక్షుడుగా ఎన్నికైనట్లు పేర్కొనడం విశేషం. ఎన్‌సిపి అధ్యక్షుడుగా అజిత్ పవార్ ఎన్నికైన విషయాన్ని జూలై 3వ తేదీతో ఉన్న లేఖ ఇప్పటికే పంపినట్లు తెలిపారు. అంటే చీలకకు రెండు రోజుల ముందే తాను అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు అజిత్ పవార్ చెప్పుకున్నారు. మరో వైపు రెండు గ్రూపులు కూడా బుధవారం వేరువేరుగా సమావేశాలు ఏర్పాటు చేశాయి. ఎంఈటి బాంద్రాలో అజిత్ పవార్ గ్రూపు సమావేశం ఏర్పాటు చేసింది. దీనికి 32 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీలు హాజరయ్యారు. వైబీ చౌహాన్ ఆడిటోరియంలో శరద్ పవార్ గ్రూపు ఏర్పాటు చేసిన సమావేశానికి 18 మంది ఎమ్మెల్యేలు, ఒక స్వతంత్ర ఎమ్మెల్యే, ఇద్దరు ఎమ్మెల్సీలు, నలుగురు ఎంపిలు హాజరయ్యారు. మిగతా ఎమ్మెల్యేలు ఈ రెండు సమావేశాలకు దూరంగా ఉన్నారు. ఎన్‌సిపికి మొత్తంగా 53 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.

బిజెపి అత్యంత అవినీతి పార్టీ : సుప్రియా సూలే

ముంబయి : దేశంలో అత్యంత అవినీతి పార్టీ ఏదైనా ఉందంటే అది బిజెపియేనని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) వర్కింగ్ ప్రెసిడెంట్, లోక్‌సభ సభ్యులు సుప్రియా సూలే విమర్శించారు. కుట్రలు చేసి ప్రత్యర్థి పార్టీల ప్రభుత్వాలను కూల్చడం, ప్రలోభాలకు గురిచేసి ప్రత్యర్థి పార్టీలను చీల్చడం బిజెపికి అలవాటుగా మారిందని ఆమె ఆరోపించారు. బిజెపి అత్యంత అవినీతి పార్టీ అని కేవలం తాను మాత్రమే అనడం లేదని, దేశ ప్రజలే అంటున్నారని సుప్రియా సూలే వ్యాఖ్యానించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.

నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

పునరావాస ప్యాకేజీ అమలు చేయాలని కోరారు. కాలనీల సమస్యలపై నిర్దిష్ట అధ్యయనం చేసి 15 రోజుల్లో గుర్తిస్తామని బృందానికి అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ.. పునరావాసం అందించే అంశంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ముంపుపై శాస్త్రీయ పద్ధతి లేకుండా కేంద్రం నిధులను ఇవ్వదని అన్నారు. ఇప్పటికే పునరావాసం కోసం కేంద్రం ప్రత్యేకంగా రూ.5 వేలకోట్లను కేటాయించిందని తెలిపారు. నిర్వాసితుల సమస్యలను పరిష్కరించేందుకు వారం రోజుల్లో రాజమండ్రిలో ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. సామూహిక సమస్యలతో పాటు నిర్దిష్ట సమస్యలు ఆ సమావేశం దృష్టికి తీసుకురావాలని కోరారు. చర్చల్లో పాల్గొన్న ప్రతినిధులు అనేక సమస్యలను నిర్దిష్టంగా మంత్రి దృష్టికి తీసుకురాగా, వాటిని అధ్యయనం చేసి తెలియజేస్తామని చెప్పారు. వరదలు రానున్న ఈ సమయంలో ముందస్తు చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు కోరగా, వాటిని రెవెన్యూ శాఖతో విడిగా చర్చించాలని మంత్రి కోరారు. ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ.. పునరావాసానికి సంబంధించిన పనులన్నీ పురోగతిలో వున్నాయని తెలిపారు. ప్రతి అంశాన్నీ ఆన్‌లైన్‌లో పెడుతున్నామని, ఎవరూ బ్రోకర్ల చేతుల్లో మోసపోవద్దని కోరారు. ప్రజల్లో పునరావాస ప్యాకేజీ పనులపై అవగాహన కల్పించేందుకు సిపిఎం సహకరించాలన్నారు. డ్యామ్ నిర్మాణం కన్నా ముందు ముంపు గ్రామాల సమస్యలు పరిష్కారం కావాలని శ్రీనివాసరావు కోరారు. ఈ సమావేశంలో రెండు జిల్లాలకు చెందిన ముంపు మండలాల నుండి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శులతోపాటు నాగమణి, సీతారామయ్య, సంతోష్, రామకృష్ణ, నాగేంద్ర, వెంకట్రావు, నాగేశ్వరరావు, ఐ వెంకటేశ్వర్లు, రాధ, వెంకట్ పాల్గొన్నారు.

పోలవరం పునరావాస ప్యాకేజీ ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

టన్నులు రాష్ట్రానికి ఇస్తే సరిపోతుందని అన్నారు.

ప్రత్యేక హోదా ఇవ్వాలి

రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని ప్రధాని మోడీ దృష్టికి సిఎం తీసుకెళ్లారు. ప్రత్యేక హోదాతో సహా పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని, సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 2014 జూన్ నుంచి 2017 జూన్ వరకు తెలంగాణ రాష్ట్రానికి సరఫరా చేసిన విద్యుత్‌కు సంబంధించి బకాయిలు అలాగే పెండింగులో ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన రూ.7,230.14 కోట్ల చెల్లింపులు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.

మెడికల్ కాలేజీలకు ఆర్థిక సాయం చేయాలి

ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు గతంలో ఉన్న 11 కాలేజీలకు తోడు అదనంగా మరో 17 కాలేజీల నిర్మాణాలను చేపట్టామని, ఈ కాలేజీలకు తగిన ఆర్థిక సహాయం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన కడప జిల్లా స్టీల్‌ప్లాంట్‌కు ముడి ఖనిజం కోసం మూడు గనులను ఏపిఎండిసికి కేటాయించేలా కేంద్ర గనుల శాఖకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఏపి పౌర సరఫరాల శాఖకు దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న సబ్సిడీ బకాయిలు రూ.1,702.90 కోట్లను మంజూరు చేయాల్సిందిగా కోరారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంట వైసిపి రాజ్యసభ, లోక్‌సభ పక్షనేతలు వి.విజయసాయి రెడ్డి, పివి మిథున్ రెడ్డి ఉన్నారు.

మీకోసం

ఎంతకడిగినా వాటర్ బాటిళ్లు వాసన వస్తుంటే కొంచెం టూత్‌పేస్ట్ తీసుకుని అందులో కాసిన్ని నీళ్లు పోసి, ఆ మిశ్రమంతో బాటిల్ లోపల, బయట కడగాలి.

జీవన సౌరభం

మిమ్మల్ని బలవంతులుగా చేసే ప్రతి ఆశయాన్ని స్వీకరించాలి. బలహీనపరిచే ప్రతి ఆలోచనను తిరస్కరించాలి.

చెట్లు

కానుగ చెట్టు చలువంటా
అటు ఇటు నాటితే మేలంటా
నీడను మనకు ఇచ్చునంటా
చల్లని గాలి వీచేనంటా

వేప వేప చేదంటా
ఆరోగ్యానికి మేలంటా
రోజూ కొంచెం తినాలంటా
కడుపులో పురుగు చచ్చునంటా

పెద్ద మర్రి చెట్టంటా
గుబురుగా పాకీ పోవునంటా
ఊడలు బాగా దిగునంటా
ఊయలూగుదాం రారంటా

చిగురు చింత చెట్టంటా
చిట్టి చిట్టి ఆకులంటా
పుల్లని రుచికి పేరంటా
చిక్కగా కొమ్మల మానంటా

జాలి లేని జాలి చెట్టంటా
దాని ఒంటి నిండా ముళ్ళంటా
ముట్టుకుంటే కుట్టునంటా
మొత్తం నలుపుగ వుండునంటా

చెట్టు చెట్టు రాగిచెట్టంటా
విశాల కొమ్మల చెట్టంటా
గాలికి ఎంచక్కా కదులునంటా
ఆకులు రెపరెపలాడునంటా

చెట్టు మేలు గొప్పదంటా
ఆక్సిజన్ మనకు ఇచ్చునంటా
వానలు బాగా కురిసేనంటా
చెట్టు లేని లోటు
ప్రమాదమంటా ...

- నరెద్దుల రాజారెడ్డి
96660 16636



తేడాలు గుర్తించండి

పిల్లలూ! ఈ చిత్రంలో ఐదు తేడాలు ఉన్నాయి. అవి ఏంటో గుర్తించండి.

నేను గీసిన బొమ్మ

- జె. రుచిత,
9వ తరగతి,
రాయిలాపూర్ ,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

భిక్షాటన నుంచి గౌరవప్రద జీవనం వైపు ...

మన దేశంలో పుణ్యక్షేత్రాలకు, తీర్థయాత్రలకు వెళ్లేవారు కోకొల్లలు.. ఉన్న ఊళ్లో పిల్లికి బిచ్చం వేయని వాళ్లు కూడా అక్కడ.. బారులు తీరిన యాచకుల కోసం ఇక్కడి నుండే ఎంతోకొంత మూట గట్టుకుని వెళతారు. అదేదో పుణ్యకార్యంలా భావించి ఏడాది పొడుగునా చిల్లర నాణేలు పోగేసేవాళ్లు కూడా చాలామందే ఉంటారు. వారందరిలాగానే ఒరిస్సాకు చెందిన చంద్ర మిశ్రా (59) ఉత్తర భారతదేశ యాత్రకు బయల్దేరారు. వారణాసి చేరుకున్న ఆమెకి గుంపులు గుంపులుగా, ఎక్కడ పడితే అక్కడ బారులు తీరిన యాచకులు కనిపించారు. అయితే అందరిలా వారికి ఎంతోకొంత సాయం చేసి చేతులు దులుపుకోవాలని ఆమె అనుకోలేదు. ఆ క్షణంలో ఆమె తీసుకున్న ఓ నిర్ణయం వారి జీవితాల్లో పెద్ద మార్పుకు దారితీసింది. ఏళ్లతరబడి యాచక వృత్తి చేస్తున్న ఆ కుటుంబాలు ఇప్పుడు వ్యాపారవేత్తలుగా మారి సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడుపుతున్నాయి. ఏమిటా నిర్ణయం..?

ఒడిశాలో ఓ మారుమూల గ్రామంలో నివసించే చంద్ర జర్నలిస్టు వృత్తి చేసేవారు. కొన్నేళ్లకు ఆ వృత్తికి స్వస్తి పలికి సామాజికవేత్తగా మారారు. సామాజిక వేత్తగా ప్రయాణించడం మొదలుపెట్టిన తరువాత ఒడిశాతో పాటు ఛత్తీస్‌గఢ్, బీహార్, హర్యానా, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వాలతో అనుసంధానమై నిరుద్యోగ ఉపాధి పథకాల్లో పనిచేయడం ప్రారంభించారు. అందులో భాగంగానే 2020లో వారణాసి వెళ్లారు. అక్కడ యాచకులను చూసి తీవ్ర ఆవేదనకు గురైన ఆమె ఇంటిని సైతం విడిచిపెట్టి అక్కడే ఉండిపోయారు. యాచకుల జీవితాల్లో మార్పు కోసం 2021లో 'బెగ్గర్స్ కార్పొరేషన్'ను ప్రారంభించారు. అయితే యాచకులను అందులో భాగస్వామ్యం చేయడం కత్తిమీద సామే.. ఎన్నో ప్రయాసలు కోర్చిన తరువాత 12 యాచక కుటుంబాలు చంద్రతో కలిసినడిచేందుకు అంగీకరించాయి.

ఏడాదిలో పదిరెట్లు సంపాదించారు..

కార్పొరేషన్ ద్వారా ల్యాప్‌టాప్ బ్యాగులు, కాన్ఫరెన్స్ బ్యాగులు, షాపింగ్ బ్యాగులు తయారుచేయడం నేర్పించారు. తయారైన ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడం కోసం అనేక హోటల్స్, మల్టీనేషనల్ కంపెనీలతో ఒప్పందం చేసుకున్నారు. మొత్తం ఉత్పత్తులు తయారుచేసేందుకు మొదట రూ.5.7 లక్షల పెట్టుబడిని సమకూర్చి పెట్టారు చంద్ర. యాచకులు తయారుచేసిన బ్యాగులకు మార్కెట్లో పెద్ద గిరాకీ ఏర్పడడంతో ఏడాది సమయంలోనే అంతకు పదింతల లాభాన్ని సంపాదించారు.

స్థిరమైన ఆదాయంతో..

'లాభాలు వచ్చిన వెంటనే పెట్టుబడి పెట్టిన మొత్తం సొమ్మును తిరిగి ఇచ్చేశారు. యాచకుల పట్ల సమాజంలో చాలా చులకన భావం ఉంది. అది మారాలి. అదే నా తాపత్రయం. నేను ప్రారంభించిన ఈ కార్పొరేషన్ ద్వారా ప్రస్తుతం చాలా తక్కువ కుటుంబాలే మార్పు దిశగా ప్రయాణిస్తున్నాయి. నెలకు రూ.10 వేల స్థిరమైన ఆదాయంతో గౌరవప్రదంగా జీవిస్తున్నారు. మనలో చాలామంది యాచకులకు భిక్షం వేయడానికే పరిమితమౌతారు. వారికి ఉపాధి అవకాశం ఇవ్వాలని ఎవరూ ఆలోచించరు. కానీ అవకాశం ఇస్తే వారిలో అభివృద్ధిని చూస్తాం. నిరుద్యోగ అంశంపై పనిచేసేందుకు నేను కాశీ వెళ్లినప్పుడు అక్కడ ప్రతి ఆలయం ముందు 500 మీటర్ల దూరం వరకు యాచకులు భిక్ష కోసం వేచి చూస్తున్నారు. వారందరినీ అలా చూసే సరికి నాలో ఏదో తెలియని బాధ ఆవహించింది. వారితో మాట్లాడేందుకు ఇంటిని వదిలిపెట్టేశాను. ఘాట్ సమీపంలో నివసించాను. ప్రతి రోజూ వారిని కలిశాను.

ఆమే మొదటి సభ్యురాలు..

కార్పొరేషన్ ఏర్పాటు చేశాక మొట్టమొదట ఓ తల్లీబిడ్డ నాతో కలిసివచ్చారు. వేరే మహిళను పెళ్లి చేసుకున్న ఆమె భర్త తనని విడిచిపెట్టాడు. ఆదరించేవారు లేక ఆమె తన 12 ఏళ్ల బిడ్డతో కాశీకి చేరి యాచకవృత్తి ప్రారంభించింది. ఎన్నో రోజులు వారితో మాట్లాడితే కానీ ఈ విషయాలు చెప్పలేదు. ఎప్పుడైతే నేను కార్పొరేషన్ ద్వారా ఉపాధి చూపిస్తానని చెప్పానో ఆమె ఎంతో సంతోషించింది. మొట్టమొదట తన పేరే నమోదు చేయించింది. ఆ తరువాత మరో 12 కుటుంబాలు నాతో కలిశాయి. మొట్టమొదట 500 బ్యాగులు తయారు చేయించే ఆర్డరును ఇచ్చాను. 10 రోజుల్లో పూర్తిచేశారు. అది చాలా కష్టం. కానీ పగలు, రాత్రి కష్టపడి పనిచేశారు. ఫలితం సాధించారు. ఆర్డరు పూర్తయ్యాక కంపెనీవాళ్లు ఇచ్చిన మొత్తాన్ని వారి చేతుల్లో పెట్టినప్పుడు వారి కళ్లల్లో కనిపించిన ఆనందం నాకిప్పటికీ గుర్తుండిపోయింది' అంటున్న చంద్ర ప్రారంభించిన 'బెగ్గర్స్ కార్పొరేషన్' ఈ ఏడాది ఏప్రిల్‌లో స్టార్టప్ ఇండియా సహకారంతో లెమన్ ఐడియాస్ నిర్వహించిన ఇన్నోప్రెన్యూర్స్ గ్లోబల్ స్టార్టప్ కాంటెస్ట్‌లో 'బెస్ట్ సోషల్ ఇంపాక్ట్' అవార్డు అందుకుంది.

యాచకుల జీవితాల్లో మార్పు కోసం చంద్ర చేసిన ప్రయత్నం చిన్నదే కావొచ్చు.. కానీ అది వారి జీవితాలను గొప్పగా ప్రభావితం చేసింది. ఆకలిగా ఉన్నవాడికి చేపల కూర వండిపెట్టడం కంటే చేపలు పట్టడం నేర్పితే వారి జీవితానికి గొప్పగా ఉపయోగపడుతుందన్న సత్యాన్ని చంద్ర నిజం చేసి చూపించారు.

ఎండు ద్రాక్ష ఎన్ని ప్రయోజనాలో ...!

డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వాటిలో ఎండుద్రాక్షలు తియ్యతియ్యగా, పుల్లపుల్లగా ఉండి పిల్లలు, పెద్దలు అందరూ వీటిని తినడానికి ఇష్టపడతారు. రుచి మాత్రమే కాక ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో ఔషధ పోషక పదార్థాలు ఈ ఎండుద్రాక్షలో దాగి ఉన్నాయి.

- ఎండు ద్రాక్షలో రాగి అధికంగా ఉంటుంది. ఇది కాలేయానికి సంబంధించిన వ్యాధులు రాకుండా నివారిస్తుంది.
- ఎర్ర రక్తకణాలు అధికంగా ఉత్పత్తి అయి రక్తం సరఫరా మెరుగు పడుతుంది.
- హైబీపీ లాంటివి రాకుండా గుండె పనితీరును మెరుగుపరుస్తుంది.
- అధిక శాతం ఫైబర్ ఉండటం వల్ల జీర్ణ శక్తి మెరుగు పడుతుంది.
- ఎండు ద్రాక్షను నానబెట్టిన నీటిని తాగితే ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.
- ఇందులో ఉండే కాల్షియం దంతాలకు, ఎముకలకు మంచిది.
- పాలిఫినాలిక్ ఫైటో శరీరం వాపును తగ్గిస్తుంది.
- యాంటీ ఆక్సిడెంట్ గుణాలు క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది.
- ఇవి తినడం వల్ల పిల్లల మెదడు చురుకుగా ఉంటుంది.
- అధిక బరువు ఉన్నవారు తింటే త్వరగా బరువు తగ్గవచ్చు..
- చర్మ, జుట్టు సంరక్షణలో బాగా పని చేస్తుంది.

100 అంతర్జాతీయ అవార్డులతో 'బలగం'

వేణు ఎల్దండి దర్శకత్వంలో దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కిన 'బలగం' సినిమా తాజాగా ఓ అరుదైన రికార్డ్‌ను సొంతం చేసుకుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అనేక దేశాల్లోని ప్రతిష్టాత్మక ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ప్రదర్శింపబడి 100కి పైగా అంతర్జాతీయ అవార్డులను దక్కించుకుంది. 'ఇదొక అద్భుతమైన మరుపురాని ప్రయాణం, ఇది వరకు మన సినిమాలు 100 రోజులు, 100 సెంటర్స్, 100 కోట్లు కలెక్ట్ చేయటం వంటి రికార్డులను సాధించాయి కానీ 100 అంతర్జాతీయ అవార్డులను సాదించటంతో బలగం సినిమా ప్రత్యేకమైన చిత్రంగా నిలిచింద'ని 'బలగం' సినిమా మేకర్స్ పేర్కొన్నారు. దిల్ రాజు కుమార్తె హన్షిత రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రియదర్శి, కావ్య కళ్యాణ్ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాలో వేణు, మురళీధర్ గౌడ్, జయరామ్, రూప, రచ్చ రవి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు.

'బ్రో' షూటింగ్ పూర్తి చేశారు



పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ నటిస్తున్న తాజా చిత్రం 'బ్రో'. సముద్రఖని దర్శకత్వం వహిస్తోన్న ఈ సినిమా షూటింగ్ పూర్తయినట్లు తేజ్ అప్డేట్ ఇచ్చారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమాలో ఇటీవల ఓ సాంగ్ షూటింగ్‌ని ఆస్ట్రేలియాలో చేశారు. ఆ చిత్రీకరణ పూర్తయిన సందర్భంగా ఈ షూట్‌తో సినిమా మొత్తం కంప్లీట్ అయ్యిందని తెలియజేస్తూ తేజ్ ఓ ఫోటో తన ఇన్‌స్టాలో షేర్ చేశారు. జూలై 28న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక మరో రెండు , మూడు రోజుల్లో ఫస్ట్ సింగిల్ కూడా రిలీజ్ చేయనున్నారు. ఈ క్రమంలోనే చిత్రయూనిట్ బ్యాక్ టూ బ్యాక్ ప్రమోషన్స్ ప్లాన్ చేస్తుంది. పీపుల్ మీడియా బ్యానర్ పై ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు.



సీక్రెట్ ఏజెంట్‌గా కళ్యాణ్‌రామ్

నందమూరి కళ్యాణ్ రామ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న కొత్త సినిమా 'డెవిల్' నుంచి ఒక గ్లింప్స్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్.. ఈ సినిమాతో నవీన్ మేడారం అనే కొత్త దర్శకుడు పరిచయం అవుతున్నారు. నటి సంయుక్త మీనన్ ఈ సినిమాలో కూడా హీరోయిన్‌గా నటిస్తోంది. బ్రిటిష్ కాలంలో సాగే ఒక పీరియాడిక్ కథలా కనిపిస్తోంది. ఆ కాలంలో ఉండే ఒక సీక్రెట్ ఏజెంట్‌గా కనిపించారు. కళ్యాణ్ రామ్ బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ కూడా ఆకట్టుకునే విధంగా ఉన్నాయి. ఇక అభిషేక్ నామా అభిషేక్ పిక్చర్స్ బ్యానర్ లో ఈ సినిమాను తెరకెక్కిస్తుండగా స్టోరీ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్ శ్రీకాంత్ విస్సా అందిస్తున్నారు. అర్జున్ రెడ్డి డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్ అందిస్తున్నారు.

ఓటీటీలోకి 'టక్కర్'

నటుడు సిద్దార్థ్ 'టక్కర్'తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. కార్తీక్ జీ క్రిష్ దర్శకత్వంలో రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కింది. జూన్ 9న థియేటర్లలో విడుదలైంది. ఇప్పుడు ఈ నెల 7 నుంచి ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో ప్రీమియర్ కానుంది. తెలుగు, తమిళ భాషల్లో విడుదలయ్యింది. ఓ పేద యువకుడు, డబ్బున్న అమ్మాయికి మధ్య సాగే కథతో తెరకెక్కింది. దివ్యాంశ కౌశిక్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ప్యాషన్ స్టూడియోస్ బ్యానర్లపై సుధాన్ సుందరం, జీ జయరామ్, టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మించగా.. నివాస్ కే ప్రసన్న సంగీతం అందిస్తున్నారు.

'తంగలాన్' పూర్తయ్యింది..

విక్రమ్ ప్రస్తుతం నటిస్తున్న తాజా చిత్రం 'తంగలాన్' పా.రంజిత్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాకి సంబంధించి షూటింగ్ పూర్తి అయినట్లు తెలుస్తోంది. వచ్చే యేడాది సంక్రాంతి కానుకగా థియేటర్లలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా షూటింగ్ స్పాట్ నుంచి హీరో విక్రమ్ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ చేశారు. 'అద్భుతమైన వ్యక్తులతో పని చేశా, చాలా అద్భుతమైన అనుభవాలను పొందాను. మొదటి ఫొటో (షూటింగ్ మొదలైన రోజు నుంచి) చివరి ఫొటో మధ్య కేవలం 118 రోజులు మాత్రమే ఉన్నాయా..! మమ్మల్ని ఈ డ్రీమ్‌లో జీవించేలా చేసినందుకు రంజిత్‌కి ధన్యవాదాలు అని' విక్రమ్ ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు. విక్రమ్ చేసిన ఈ ట్వీట్ ప్రస్తుతం వైరల్‌గా మారుతోంది. హిస్టారికల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పార్వతి, మాళవిక మోహనన్ నాయికలుగా నటిస్తున్నారు. తెలుగు, కన్నడం, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం విడుదలకాబోతోంది. స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్, నీలం ప్రొడక్షన్స్ పతాకాలపై కేఈ జ్ఞానవేల్ రాజా, పా.రంజిత్, వంశీ, ప్రమోద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

జోసెఫ్‌తో లైకా ప్రొడక్షన్స్ సినిమా

2018 సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్నాడు మలయాళ దర్శకుడు జ్యూడ్ ఆంటోనీ జోసెఫ్. దాంతో అగ్ర దర్శక నిర్మాతల దృష్టిని తనవైపునకు తిప్పుకున్నాడు. ఇప్పుడు జోసెఫ్‌కు ప్రముఖ తమిళ అగ్ర చిత్ర నిర్మాత సంస్థ లైకా ప్రొడక్షన్స్ సినిమా చేయబోతుంది. ప్రేమమ్ (మలయాళం) హీరో నివిన్ పాలీతో తన నెక్స్ట్ సినిమా ఉంటుందని, పాపులర్ స్టార్ హీరో విజయ్ సేతుపతి ఇందులో కీలక పాత్రలో నటించబోతున్నాడని చెప్పాడు జోసెఫ్. ఇటీవలే కన్నడ స్టార్ హీరో కిచ్చాసుదీప్‌ను కూడా కలిశాడు జోసెఫ్. ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా రాబోతుంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

ఎందుకీ వివక్ష..?

శాఫ్ ఛాంపియన్‌షిప్‌లో ఒక్కో ఆటగానికి దక్కింది రూ.2లక్షలే

గత మూడేళ్లుగా నిలకడగా రాణిస్తూ.. శాఫ్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను కైవసం చేసుకున్న భారత ఫుట్‌బాల్ జట్టులో ఒక్కో ఆటగానికి దక్కింది అక్షరాలా రూ.2లక్షల ప్రైజ్ మనీ మాత్రమే. బెంగళూరులోని శ్రీ కంఠీవర స్టేడియంలో భారత్-కువైట్ జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ తర్వాత విజేత నెగ్గిన భారత జట్టుకు 50వేల డాలర్లు(భారత కరెన్సీలో రూ.41.16లక్షలు) ప్రైజ్ మనీ చెక్కును అందించారు. ఈ మొత్తం ఆటగాళ్ల ఇతర సిబ్బందికి దక్కనున్నాయి. భారత్-లెబనాన్ జట్ల మధ్య జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు సుమారు 20వేల మంది ప్రేక్షకులు హాజరుకాగా.. ఫైనల్‌కు దాదాపు 30వేల మంది హాజరయ్యారు.

ఇంత ప్రేక్షకాదరణ ఉన్న ఫుట్‌బాల్‌కు ఆటగాళ్లకు అందజేసే ప్రైజ్ మనీలో ఎందుకంత వివక్ష చూపుతున్నారో పాలకులకే ఎరుక. ఫిఫా ర్యాంకింగ్స్‌లోనూ భారత ఫుట్‌బాల్ జట్టు 100కు చేరుకోవడమంటే గొప్ప విశేషమే. ఐపిఎల్ ఒక సీజన్‌కు ఓ ఆటగానికి ఇచ్చే కనీస ధర రూ.20 లక్షలు. ఈ ఏడాది ఐపిఎల్‌లో ఓ సీజన్ మ్యాచ్ ఆడేందుకు ఒక విదేశీ ఆటగానికి రూ.18.5కోట్లు, దేశీయ ఆటగానికి రూ.8.25కోట్లు ఫ్రాంచైజీలు ముట్ట ముట్టజెప్పాయి. వారేమైనా అద్భుతం చేశారా అంటే అదీ లేదు. కోట్లు కుమ్మరించి కొనుగోలు చేసిన ఆటగాళ్లను ఓ దశలో ఆయా ఫ్రాంచైజీలు బెంచ్‌లకే పరిమితం చేసిన సందర్భాలూ లేకపోలేదు. మన పాలకులకు క్రికెట్ పట్ల ఉన్న ప్రేమ ఇతర క్రీడల పట్ల అస్సలు ఉండడం లేదు. కాసులు కురిపించే ఆటలనే ప్రభుత్వాలూ ప్రోత్సహిస్తున్నాయి.

ఫుట్‌బాల్‌పైనే వివక్ష ఎందుకు..?

ఫుట్‌బాల్‌ను ప్రపంచవ్యాప్తంగా 200కు పైగా దేశాల్లో ప్రజాదరణ ఉంటే.. ఆసియా ఖండం దాటితే క్రికెట్‌కు ఉన్న ఆదరణ అంతంత మాత్రమే. ఇతర దేశాల్లోగానీ, ఖండాల్లో గానీ ఈ క్రీడను చూసేవాళ్లుగానీ, ఆడేవాళ్లుగానీ అస్సలుండరు. అంతర్జాతీయంగా ఇటీవల కాలంలో హాకీ, కబడ్డీతో పాటు వ్యక్తిగత విభాగాల్లో మన క్రీడాకారులు అద్భుత ప్రదర్శనలతో అదరగొడు తున్నారు. వీరిని ప్రోత్సహించేందుకు ముందుకు రాని ప్రభుత్వాలు, పాలకులు.. ఒలింపిక్స్‌లో పతకాలు సాధించారంటే చాలు కోట్లకు కోట్లు నజరానాలు ప్రకటించి ఆ తర్వాత మిన్నకుండిపోతున్నారు. రాబోయే రోజుల్లోనైనా మార్పు రావాలని కోరుకుందాం..!

- ప్రజాశక్తి స్పోర్ట్స్ కరస్పాండెంట్

మూడోరౌండ్‌కు స్వైటెక్

కసట్కినా, స్టెఫెన్స్ శుభారంభం
తొలిరౌండ్‌లోని ఓడిన సక్కారి, బటిస్టా
వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ



ఇగా స్వైటెక్

మెద్వదెవ్

లండన్: వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ మహిళల సింగిల్స్ మూడోరౌండ్‌లోకి టాప్ సీడ్, ఇగా స్వైటెక్ ప్రవేశించింది. బుధవారం జరిగిన రెండోరౌండ్ పోటీలో స్వైటెక్ 6-2, 6-0తో స్పెయిన్‌కు చెందిన టోర్మోపై వరుససెట్లలో గెలుపొందింది. ఇక 11వ సీడెడ్ క్రీడాకారిణి, రష్యాకు చెందిన కసట్కినా శుభారంభం చేసింది. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో కసట్కినా 6-0, 6-2తో అన్‌సీడెడ్ బుర్రాగే(బ్రిటన్)పై సునాయాసంగా గెలిచింది. మరో పోటీలో అమెరికాకు చెందిన కొలిన్స్ 6-4, 6-4తో గ్రాబెర్(ఆస్ట్రియా)పై, స్టెఫెన్స్(అమెరికా) 6-2, 6-3తో పేటర్సన్(స్వీడన్) వరుససెట్లలో గెలిచి రెండోరౌండ్‌లోకి దూసుకెళ్లారు. ఇక 8వ సీడ్ సక్కారి(గ్రీక్) 6-0, 5-7, 2-6తో కోస్ట్యుక్(ఉక్రెయిన్) చేతిలో తొలిరౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది.

ఇక పురుషుల సింగిల్స్‌లో 3వ సీడ్ మెద్వదెవ్, 21వ సీడ్ డిమిట్రోవ్ ప్రవేశించారు. తొలిరౌండ్‌లో మెద్వదెవ్ 7-5, 6-4, 6-3తో ఫెర్రీ(బ్రిటన్)పై, డిమిట్రోవ్ 6-1, 6-2, 6-1తో షిమ బుఖోరో(జపాన్)పై వరుససెట్లలో గెలిచి రెండోరౌండ్‌లోకి ప్రవేశించారు. ఇక 9వ సీడ్ ఫ్రిట్జ్(అమెరికా) 6-4, 2-6, 4-6, 7-5, 6-3తో హన్ఫ్‌మన్(జర్మనీ)పై, ముల్లర్(ఫ్రాన్స్) 7-6(7-5), 1-6, 6-3, 6-4తో సహచర ఆటగాడు రిండరెంచ్‌పై గెలిచి రెండోరౌండ్‌లోకి దూసుకెళ్లారు. ఇక 20వ సీడ్, స్పెయిన్‌కు చెందిన బటిస్టా అగట్ 6-2, 6-7(7-9), 7-6(7-4), 4-6, 5-7తో అన్‌సీడెడ్ రష్యాకు చెందిన సఫిలిన్ చేతిలో ఐదుసెట్ల హోరాహోరీ పోరులో ఓడి ఇంటిదారి పట్టాడు.

2 నుంచి 'ఆడుదాం ఆంధ్రా' క్రీడలు

మంత్రి ఆర్‌కె రోజా

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించి, యువతలోని ప్రతిభను వెలికి తీసి రాష్ట్ర, దేశ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో 'ఆడుదాం ఆంధ్రా' క్రీడలను ప్రారంభించనున్నామని పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కె రోజా తెలిపారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నామన్నారు. చెన్నై ఐపిఎల్ లాగా ఆంధ్రా ఐపిఎల్ క్రీడా కారులను తయారు చేయడానికి విశాఖ, తిరుపతి, మంగళగిరి, రాజమండ్రి ప్రాంతాల్లో 20 ఎకరా లలో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు చేయడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక గ్రాండ్ రిట్జ్ హోటల్ నందు యూత్ సర్వీసెస్ అండ్ స్పోర్ట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి మోహన్, ఎం.డి.హర్షవర్ధన్ , సెట్విన్ సిఇఓ మురళి కృష్ణ, చీఫ్ కోచ్‌లతో పర్యాటక శాఖ మంత్రి ఆడుదాం ఆంధ్రా క్రీడల నిర్వహణపై సమీక్షించారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68